/manamnews
www.manamnews.com

# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్
గురువారం
06-07-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 155
పేజీలు : 12

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA


ఆషాఢ మాసం, బుధవారం, తిథి : విదియ ఉ.10.02 వరకు, నక్షత్రం: శ్రవణ, ఉ :05.39 వరకు, వర్జ్యం: ఉ.06.31-07.57 వరకు, దుర్ముహూర్తం: ఉ.11.54-12.46 వరకు, రాహుకాలం: మ.12.20-01.58 వరకు



## ఎల్వీఎం3 రాకెట్‌తో చంద్రయాన్-3 అనుసంధానం

హెవీ రాకెట్‌తో పేలోడ్‌ను జత.. ఇస్రో వెల్లడి

2

# కేంద్ర కేబినెట్ భేటీకి కిషన్ రెడ్డి డుమ్మా



### బండిని తొలగించడంతో బిజెపిలో కుతకుతలు

### కేబినెట్ భేటీకీ దూరంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

### బాధ్యతలు అప్పగించడంపై నోరుమెదపని మంత్రి

### బిఆర్ఎస్‌కు దాసోహం అనేలా నిర్ణయం ఉందన్న విమర్శలు

### బండిని తప్పించి కిషన్ రెడ్డికి పగ్గాలు

**హైదరాబాద్, జూలై 5 (మనం న్యూస్):** తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా బండి సంజయ్‌ను దించేసిన అధినాయకత్వం కిషన్ రెడ్డికి పగ్గాలు అప్పగించడంతో రాష్ట్ర బిజెపిలో కుతకుతలు మొదలయ్యాయి. మంచిగా పనిచేస్తున్నారని కితాబును ఇస్తూనే ఎందుకు దించేశారో అర్థం కావడం లేదని బండి సంజయ్ ఆవేదన చెందారు. మరో నాలుగైదు నెలల్లో ఎన్నికలు జరగనున్నాయన్న టైంలో బీజేపీ అనూహ్యమైన నిర్ణయం తీసుకుంది. బండి సంజయ్‌ను తప్పింది కిషన్ రెడ్డికి పగ్గాలు అప్పగించింది. దీనిపై బీజేపీ నాయకులే బహిరంగ విమర్శలు చేస్తున్నారు. బండి సంజయ్ సహా కొందరు సీనియర్ నేతలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అధ్యక్ష బాధ్యతలపై కిషన్ రెడ్డి ఇంత వరకు స్పందించలేదు. ప్రస్తుతం కేంద్రమంత్రిగా ఉన్న ఆయన కేబినెట్ మీటింగ్‌కి కూడా హాజరుకాలేదు. ఆయన రాజీనామా చేశారని కొందరు, చేయబోతున్నారని మరికొందరు చెబుతున్నారు. తెలంగాణ బీజేపీ అధ్యక్షుడి మార్పు అందర్నీ షాక్‌కి గురిచేసింది. బండి సంజయ్‌ను ..మిగతా 2లో

## రాజీనామా వార్తలు సరికాదు

అనారోగ్యం వల్లే కేబినేట్‌కు దూరం

పార్టీ ఆదేశాలను శిరసావహిస్తా

ప్రధాని వరంగల్ సభ తరవాత పార్టీ పగ్గాలు చేపడతా

మీడియాతో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి

వివరాలు..10లో

## రేపు 4 రాష్ట్రాల్లో ప్రధాని పర్యటన..



### రూ.50,000 కోట్ల ప్రాజెక్టులకు శ్రీకారం

### వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన

### ప్రధానమంత్రి కార్యాలయం నుండి ప్రకటన విడుదల

**న్యూఢిల్లీ, జూలై 5 :** ప్రధాని నరేంద్ర మోడీ జూలై 7న ఛత్తీస్‌గఢ్, ఉత్తరప్రదేశ్, మరుసటి రోజు తెలంగాణ, రాజస్థాన్‌లో పర్యటించి దాదాపు రూ.50,000 కోట్ల విలువైన ప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు లేదా శంకుస్థాపనలు చేయనున్నారు. ఈ మేరకు ప్రధానమంత్రి కార్యాలయం బుధవారం ఈ సమాచారాన్ని వెల్లడించింది. ఉత్తరప్రదేశ్ మినహా మిగిలిన అన్ని రాష్ట్రాల్లో ఈ ఏడాది చివరిలోగా ఎన్నికలు జరగనున్నాయని తెలిసిందే. ప్రధాని మోడీ జూలై 7న ఛత్తీస్‌గఢ్‌లోని రాయపూర్ వెళ్లనున్నారు. జూలై 7న ఉదయం 10:45 గంటలకు రాయపూర్‌లో జరిగే బహిరంగ కార్యక్రమంలో ప్రధాని శంకుస్థాపన చేసి, వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేస్తారని ప్రధానమంత్రి కార్యాలయం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపింది. జబల్‌పూర్-జగ్దల్‌పూర్ జాతీయ రహదారిలోని 33 కిలోమీటర్ల రాయపూర్-కోడెబోడ్ సెక్షన్‌ను ..మిగతా 2లో



## అసలైన ఎన్‌సీపీ మాదే

ఎమ్మెల్యేల బలంతో ఈసీని ఆశ్రయించిన అజిత్ పవార్

ఇంకా పార్టీని పట్టుకుని వేలాడితే ఎలా

శరద్ పవార్‌పై అజిత్ పవార్ ఘాటు విమర్శలు

తిరుగుబాటుకు ముందే.. శరద్ పవర్‌ను తొలగించాం..!: అజిత్ వర్గం

వివరాలు.. 2లో



## గుర్తు ఎక్కడికీ పోదు..

ప్రజలు కూడా మనవెంటే

ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరినీ కలుపుకొని వెళ్తామని

అజిత్ పవార్ వర్గం ఎలాంటి విధివిధానాలను పాటించలేదు

యావత్ దేశం మహారాష్ట్ర పరిణామాల వైపే చూస్తోంది

పార్టీ ఎమ్మెల్యేలతో శరద్ పవార్ స్పష్టీకరణ

వివరాలు.. 2లో

## రైతు బాంధవుడు కేసీఆర్



### పామాయిల్ తోటలతో రైతులకు అధిక ఆదాయం

### ఐకమత్యానికి మారుపేరు అప్పలాయ చెరువు

### రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీష్‌రావు

**నంగునూరు, జూన్ 20, (మనం న్యూస్):** పామాయిల్ తోటలతో రైతులకు అధిక ఆదాయం వస్తుందని, రైతులు పామాయిల్ తోటల పెంపకానికి ముందుకు రావాలని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీష్‌రావు అన్నారు. మంగళవారం నంగునూరు మండల పరిధిలోని అప్పలాయ చెరువు గ్రామంలో రూ.20 లక్షలతో నిర్మించబోయే గ్రామపంచాయతీ భవనానికి, మహిళా భవనానికి, అప్పలాయ చెరువు నుండి మగ్దుంపూర్ వరకు రూ. 2.88 కోట్లతో నిర్మించబోయే బిటి రోడ్డు నిర్మాణానికి శంకుస్తాపన చేసి, గ్రామంలో నూతనంగా నిర్మించిన ముదిరాజ్ సంఘం, రెడ్డి సంఘం, ఓపెన్ జిమ్‌లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమవేశంలో మంత్రి మాట్లాడుతూ రైతుబాంధవుడు ..మిగతా 2లో

## నగరాల సుందరీకరణకు పెద్దపీట



### పురపాలికల్లో గణనీయమైన ప్రగతి

### పెద్ద ఎత్తు నిధుల ఖర్చుతో పాటు సుందరీకరణ

### పదేళ్లలో 462శాతం ఎక్కువ నిధులు వెచ్చింపు

### పురపాలక శాఖ ద్వారా రూ.1.21లక్షల కోట్లు ఖర్చు

### దశాబ్ది నివేదికలో మంత్రి కేటీఆర్ వెల్లడి

### హైదరాబాద్‌కు భారీ వర్ష సూచన.. అప్రమత్తంగా ఉండాలన్న మంత్రి కేటీఆర్

**హైదరాబాద్, జూలై 5 (మనం న్యూస్):** గత దశాబ్ద కాలంగా నగరాల అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు విడుదల చేయడంతో పాటు, నగరాల సుందరీకరణకు కూడా పెద్దపీట వేశామని రాష్ట్ర ఐటి, పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. నగరాల రూపురేఖలు మారయని అన్నారు. తొమ్మిదేళ్లో పురపాలక శాఖ ద్వారా రూ.1.21లక్షల కోట్లు ఖర్చు చేశాం. ఈ పదేళ్లలో 462శాతం ఎక్కువ ఖర్చు చేశాం. ఈ పదేళ్లలో చట్టబద్దంగా రావాల్సింది తప్ప కేంద్ర రూపాయి కూడా అదనంగా ఇవ్వలేదు. ఏ రంగం ..మిగతా 10లో



## బీజేపీకి ప్రజలే బుద్ధి చెబుతారు

నిరుద్యోగ సమస్యతో యువత ఇబ్బందులు ఎదుర్కొంటోంది

డాది ఎన్నికల్లో బీజేపీ గద్దె దిగడం ఖాయం

బీజేపీ వైఫల్యాలను ప్రజలు గమనిస్తూనే ఉన్నారు

మల్లికార్జున ఖర్గే

వివరాలు.. 2లో



## త్వరలోనే బిసి గర్జన సభ

### కర్నాటక సీఎం సిద్ధరామయ్యను ఆహ్వానిస్తాం

### మోడీ హయాంలో బిసిలకు మొండిచేయి

### బిజివిపి పని ఖతమైంది: వి.హనుమంతరావు

### ఆయా పార్టీల నుంచి భారీగా చేరికలు ఉంటాయని వెల్లడి

### డికె ఆరుణ, విజయశాంతిలు కూడా చేరే ఛాన్స్?

**హైదరాబాద్, జూలై 5 (మనం న్యూస్):** కాంగ్రెస్ హయాంలో ఇందిరాగాంధీ పేదలకు ఇచ్చిన భూములను బీఆర్ఎస్ ప్రభుత్వం లాక్కుంటోందని కాంగ్రెస్ సీనియర్ నేత ..మిగతా 2లో

## మల్లన్న ఆలయానికి మహర్దశ



రూ.12 కోట్ల వ్యయంతో క్యూ లైన్ కాంప్లెక్స్ నిర్మాణం పనులు

వివరాలు.. 10

## కరీంనగర్-వరంగల్ రహదారికి మోక్షం..



బండి సంజయ్ కృషితో ప్రారంభం కానున్న ఎన్‌హెచ్-563 పనులు

రూ.2,146 కోట్ల వ్యయంతో నాలుగు వరుసల రహదారి పనులకు శ్రీకారం

ఈ నెల 8న ప్రధాని చేతుల మీదుగా శంకుస్థాపన

తగ్గనున్న ప్రమాదాలు... తక్కువ వ్యవధిలో ప్రయాణం

10



## కోమటిరెడ్డికి జాతీయ పదవి

### బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యుడిగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

### కోమటిరెడ్డి నియామకం తక్షణమే అమల్లోకి

**హైదరాబాద్, జూలై 5 (మనం న్యూస్):** జాతీయ కార్యవర్గ సభ్యుడిగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని బిజెపి నియమించింది. జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా ఆదేశాల మేరకు బుధవార పార్టీ జాతీయ కార్యదర్శ అరుణ్ సింగ్ ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్ర బిజెపిలో అధిష్టానం పలు మార్పులకు శ్రీకారం చుట్టింది. ఈ క్రమంలో మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి కీలక పదవిని వరించింది. కొంతకాలంగా రాష్ట్ర నాయకత్వంపై తీవ్ర అసంతృప్తితో ..మిగతా 2లో

### మంచిమాట

ధనం ఉన్నవారితో కాదు గుణం ఉన్నవారితో స్నేహం చేయ్ బాధపడే రోజు ఎప్పుడు రాదు రానివ్వరు

శుభోదయం

## అసలైన ఎన్‌సీపీ మాదే

ముంబయి, జూలై 5 : మహారాష్ట్రలోని నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీలో చెలరేగిన కల్లోలం బుధవారం నాడు పతాక స్థాయికి చేరుకుంది. పార్టీ ఎమ్మెల్యేలతో ఎన్‌సీపీ చీఫ్ శరద్ పవార్, చీలక వర్గం నేత అజిత్ పవార్ వేర్వేరుగా సమావేశం ఏర్పాటు చేసి బలప్రదర్శనకు దిగారు. ఎమ్మెల్యేలతో సమావేశమైన వెంటనే క్షణం కూడా ఆలస్యం చేయకుండా తనకున్న ఎమ్మెల్యేల బలంతో అజిత్ పవార్ ఎన్నికల కమిషన్‌ను ఆశ్రయించారు. నిజమైన నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ, ఆ పార్టీ గుర్తు తమదేనని ఈసీకి దాఖలు చేసిన పిటిషన్‌లో అజిత్ పవార్ క్లెయిమ్ చేశారు. మొత్తం 53 మంది ఎమ్మెల్యేలలో 35 మంది ఎమ్మెల్యేల బలం తనకుందని ఈసీ దృష్టికి తెచ్చారు. నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ ఎన్‌సిపి అధ్యక్షుడిగా శరద్ పవార్‌ని తొలగిస్తున్నట్లు అజిత్ పవార్ బుధవారం ప్రకటించారు. ఎన్‌సిపి అధ్యక్షుడిగా తాను కొనసాగనున్నట్లు ఎలక్షన్ కమిషన్‌కు తెలిపారు. గత ఆదివారం తన బాబాయి,. ఎన్‌సిపి అధ్యక్షుడు శరద్ పవార్‌పై తిరుగుబాటు బావుటా ఎగురవేసిన అజితపవార్, ఎనిమిది మంది ఎమ్మెల్యేలతో కలిసి బిజెపితో చేతులు కలిపిన సంగతి తెలిసిందే. ఆ వెంటనే మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. మిగిలిన ఎన్‌సిపి ఎమ్మెల్యేల మద్దతు కోరుతూ బుధవారం అజిత్ పవార్ బాంద్రాలో సమావేశాన్ని కూడా ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి మొత్తం 29 మంది ఎమ్మెల్యేలు హాజరైనట్లు సమాచారం. శరద్ పవార్ సమావేశానికి కేవలం 17 మంది ఎమ్మెల్యేలు మాత్రమే హాజరయ్యారు. ఎన్‌సిపిలో మొత్తం 53 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ పేరు, గుర్తు తమవేనని కలెయిమ్ చేస్తూ అజిత్ పవార్ వేసిన పిటిషన్ భారత ఎన్నికల సంఘానికి అందినట్టు ఈసీ వర్గాలు తెలిపాయి. 9 మంది ఎమ్మెల్యేలపై అనర్హత ప్రక్రియను ప్రారంభించినట్టు జయంత్ పాటిల్ నుంచి కేవియట్ కూడా అందిందని ఆ వర్గాలు పేర్కొన్నాయి. దీనికి ముందు, పార్టీ ఎమ్మెల్యేలతో జరిగిన సమావేశంలో శరద్ పవార్‌పై అజిత్ పవార్ ఘాటు విమర్శలకు దిగారు. మీరు నన్ను అందరిముందు విలన్‌గా చూపించారని శరద్ పవార్‌పై విమర్శలు గుప్పించారు. ఇప్పటికీ మీరంటే నాకు గౌరవం ఉంది. మీరే చెప్పండి...ఐఏఎస్ అధికారులు 60 ఏళ్లకు పదవీ విరమణ చేస్తున్నారు. రాజకీయాల్లో కూడా బీజేపీ నేతలు 75 ఏళ్లకు రిటైర్ అవుతున్నారు. ఎల్.కె.అద్వాణి, మురళీ మనోహర్ జోషిలను ఉదాహరణగా తీసుకోండి. కొత్త జనరేషన్ ఎదిగేందుకు అవకాశం ఇవ్వండి. మీ ఆశీస్సులు మాకు ఇవ్వండి. మీ వయస్సు 83. ఇప్పటికైనా ఆగరా? మీరు మాకు ఆశీస్సులు ఇస్తే, మీరు చిరకాలం ఆయురారోగ్యాలతో ఉంటాలని మేము భగవంతుని ప్రార్థిస్తామని అజిత్ అన్నారు.

## గుర్తు ఎక్కడికీ పోదు..

ముంబయి, జూలై 5 : నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ గుర్తు తమతోనే ఉందని, ఎక్కడికీ పోలేదని ఆ పార్టీ చీఫ్ శరద్ పవార్ అన్నారు. తమను అధికారంలోకి తీసుకువచ్చిన ప్రజలు, పార్టీ కార్యకర్తలు తమవెంటే ఉన్నారని తెలిపారు. ముంబైలోని వైబీ చవాన్ సెంటర్‌లో బుధవారం ఏర్పాటు చేసిన ఎమ్మెల్యేల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పార్టీని చీల్చేందుకు నిర్ణయించుకున్న ఎమ్మెల్యేలను తాము పరిగణనలోకి తీసుకోమని చెప్పారు. అజిత్ పవార్ వర్గం ఎలాంటి విధివిధానాలను పాటించలేదని పవార్ స్పష్టం చేశారు. అజిత్ పవార్‌కు ఏదైనా సమస్య ఉంటే నన్ను సంప్రదించాల్సింది. ఆయన మనస్సులో ఏదైనా ఉంటే ఆ ఆలోచన నాతో పంచుకుని ఉండొచ్చని పవార్ అన్నారు. బీజేపీపై తీవ్ర స్థాయిలో పవార్ మండి పడ్డారు. ఎన్‌సీపీ అవినీతి పార్టీ అని మాట్లాడిన బీజేపీ ఇప్పుడు ఎన్‌సీపీని ఎందుకు ప్రభుత్వంలో చేర్చుకుందని ఆయన సూటిగా ప్రశ్నించారు. ఉద్ధవ్ థాకరే విషయంలో జరిగినదే ఇప్పుడు కూడా పునరావృతమైందని బీజేపీని తప్పుపట్టారు. తమకు ఎలాంటి అధికార దాహం లేదని, ప్రజల కోసం తాము పనిచేస్తూనే ఉంటామన్నారు. ఇవాళ యావత్ దేశం మహారాష్ట్ర పరిణామాల వైపే చూస్తోందని, ఇవాళ తాము ఏర్పాటు చేసిన ఎన్‌సీపీ సమావేశం చారిత్రాత్మకమని చెప్పారు. తమ మార్గంలో ఎన్ని అవరోధాలు ఎదురైనా నదురూబెదురూ లేకుండా ముందుకు వెళ్తామన్నారు. తన రాజకీయ జీవితంలో ఎన్నో ఎన్నికలను చూశానన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరినీ కలుపుకొని వెళ్తామని చెప్పారు. సిక్‌లోని పార్టీ కార్యాలయాన్ని వాళ్లు (అజిత్ వర్గం) స్వాధీనం చేసుకోవాలని ప్రయత్నించారని పవార్ విమర్శించారు.

## బీజేపీకి ప్రజలే బుద్ధి చెబుతారు

న్యూఢిల్లీ, జూలై 5 : దేశంలో నిత్యావసర ధరలు పెరిగిపోవడంపై కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఆందోళన వ్యక్తం చేశారు. ధరలు మిన్నంటడానికి మోదీ సర్కారే కారణమని బుధవారం ట్విటర్ వేదికగా ఆరోపించారు. అంతేకాకుండా నిరుద్యోగ సమస్యతో యువత ఇబ్బందులు ఎదుర్కొంటోందని అన్నారు. దేశంలో ద్రవ్యోల్బణం పెరగడానికి కేంద్ర ప్రభుత్వమే కారణమంటూ మండిపడ్డారు. ఈ వైఫల్యాల కారణంగా వచ్చే ఏడాది ఎన్నికల్లో బీజేపీ గద్దె దిగడం ఖాయమన్నారు. బీజేపీకి వ్యతిరేకంగా ఓటేసి ప్రజలే సరైన సమాధానం చెబుతారన్నారు. మోదీ సర్కార్ సామాన్యుల పట్ల నిర్లక్ష్యం వహిస్తోందని.. అందువల్లే కూరగాయల ధరలు మిన్నంటాయన్నారు. ''దేశవ్యాప్తంగా నిరుద్యోగ రేటు 8.45 శాతం పెరిగింది. గ్రామాల్లో 8.73 శాతానికి చేరుకుంది. ఉపాధి హామీ పథకం డిమాండ్ గరిష్ఠ స్థాయికి చేరుకున్నా.. పనులు కల్పించడం మాత్రం ప్రభుత్వం విఫలమైంది. దీంతో గ్రామీణ కూలీ రేటు కూడా తగ్గింది. ప్రధాని మోదీ ప్రకటనలతో ప్రభుత్వ వైఫల్యాలను దాచిపెట్టేందుకు ప్రయత్నిస్తున్నారు. వారి వైఫల్యాలను ప్రజలు గమనిస్తూనే ఉన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీకి తగిన బుద్ధి చెబుతారు'' అని విమర్శించారు.

## ఎల్వీఎం3 రాకెట్‌తో చంద్రయాన్-3 అనుసంధానం..

శ్రీహరికోట, జూలై 5 : చంద్రయాన్-3 స్పేస్‌క్రాఫ్ట్‌ను ఈనెల 13వ తేదీన ఇస్రో ప్రయోగించనున్న విషయం తెలిసిందే. ఆ ప్రయోగం కోసం పనులు వేగవంతం అయ్యాయి. చంద్రయాన్ పేలోడ్ ఉన్న క్యాప్సూల్‌ను.. జీఎస్ఎల్వీ రాకెట్‌తో ఇవాళ అనుసంధానం చేశారు. దీనికి సంబంధించిన వీడియోను ఇవాళ ఇస్రో తన ట్విట్టర్ ఖాతాలో పోస్టు చేసింది. శ్రీహరికోటలోని సతీష్ ధావన్ సెంటర్ నుంచి ఆ రాకెట్ను ప్రయోగించనున్నారు. సతీశ్ ధావన్ సెంటర్ వద్ద ఎల్వీఎం-3తో చంద్రయాన్ క్యాప్సూల్‌ను జత చేసినట్లు ఇస్రో తెలిపింది. దీంతో దాదాపు చంద్రయాన్-3 కీలక పనులన్నీ ముగిశాయి. హెవీ రాకెట్‌తో పేలోడ్‌ను జత చేయడమే కీలకమైన పని. చంద్రయాన్-3 స్పేస్‌క్రాఫ్ట్ సుమారు 3900 కేజీల బరువు ఉంటుంది. తొలుత యూఆర్ రావు శాటిలైట్ సెంటర్లో పేలోడ్ను క్యాప్సూల్ చేశారు. ఆ తర్వాత దాన్ని ప్రత్యేక వాహనంలో సతీశ్ ధావన్ సెంటర్‌కు తరలించారు. అక్కడ రాకెట్‌లో పేలోడ్‌ను అనుసంధానం చేశారు. అన్నీ అనుకూలిస్తే 13వ తేదీన.. లేదంటే 19వ తేదీలోగా చంద్రయాన్3ని ప్రయోగించనున్నట్లు ఇటీవల ఇస్రో చైర్మెన్ సోమనాథ్ పేర్కొన్న విషయం తెలిసిందే. రాకెట్ పైభాగంలో ఉన్న పేలోడ్‌లో ల్యాండర్, రోవర్ ఉంటాయి. దాంట్లో ఉన్న ప్రొపల్సన్ మాడ్యూల్ వల్ల చంద్రుడికి సుమారు 100 కిలోమీటర్ల దూరం వరకు స్పేస్‌క్రాఫ్ట్ వెళ్తుంది. నిర్దేశిత ప్రదేశంలో ల్యాండర్ సురక్షితంగా దిగుతుందని, ఆ తర్వాత రోవర్ అక్కడ రసాయనక విశ్లేషణ చేపడుతుందని ఇస్రో అధికారులు తెలిపారు.

# త్వరలోనే బిసి గర్జన సభ

(మొదటిపేజీ తరువాయి)

వి.హనుమంతరావు మండిపడ్డారు. ధరణి పోర్టల్ ద్వారా రైతులకు ప్రభుత్వం అన్యాయం చేస్తోందని.. త్వరలో బీసీ గర్జన సభ నిర్వహిస్తామని తెలిపారు. కాంగ్రెస్ బీసీ గర్జన సభకు కర్ణాటక సీఎం సిద్ధరామయ్యను ఆహ్వానిస్తామన్నారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ బీసీ జనగణన చేపడతామని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ హామీ ఇచ్చారని తెలిపారు. నరేంద్ర మోదీ బీసీలకు ఇప్పటి వరకు ఏం చేయలేదన్నారు. కేసీఆర్ వీఆర్వో వ్యవస్థను రద్దు చేసి తాహశీల్దార్‌కు పని లేకుండా చేశారని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో బీసీలకు ప్రాధాన్యత ఇస్తామని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారని చెప్పారు. ప్రతి పార్లమెంట్‌లో బీసీలకు మూడు సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీ సందేశాన్ని ప్రతి జిల్లాకు తీసుకువెళ్తామన్నారు. తెలంగాణలో బీజేపీ పని ఖతమైందన్నారు. తెలంగాణలో ప్రజలు కాంగ్రెస్ పార్టీ వైపు చూస్తున్నారని తెలిపారు. తెలంగాణలో రైతుల చనిపోతే ఆర్థిక సహాయం చేయని కేసీఆర్.. బీహార్, పంజాబ్ రైతులకు మాత్రం తెలంగాణ డబ్బులు ఇచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీల్లో చైతన్యం వచ్చిందని.. బీసీలకు టిక్కెట్లు కావాలని ఎవరు అడిగినా మంచిదే.. స్వాగతిస్తామని వి.హనుమంతరావు పేర్కొన్నారు. ఇదిలా వుంటే తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అనూహ్యంగా పుంజుకుంటోందన్నారు. మరోవైపు టీపీసీసీ చీఫ్‌గా రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పగ్గాలు అందుకున్న తర్వాత పార్టీకి గ్రాఫ్ నెమ్మదిగా పెరుగుతూ వస్తోంది. తాజాగా వచ్చే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు విస్తృతంగా పెరుగుతున్నాయి. ఇటీవల ఖమ్మంలో నిర్వహించిన జన గర్జన సభ విజయవంతంగా ముగిసింది. రాహుల్ గాంధీ ఈ సభలో పాల్గొనడంతో భారీ ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు తరలివచ్చాయి. ఈ సందర్భంగా మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి రాహుల్ గాంధీ సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. త్వరలో కాంగ్రెస్ పార్టీలో మరిన్ని చేరికలు ఉంటాయని సమాచారం అందుతోంది. గత ఏడాది కాంగ్రెస్ పార్టీ నుంచి బీజేపీకి జంప్ అయిన మునుగోడు మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి మళ్లీ హస్తం పార్టీలోకి రానున్నారు. మంగళవారం ఈ మేరకు పొంగులేటి శ్రీనివాసరెడ్డితో కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి రహస్యంగా మంతనాలు జరిపారు. బీజేపీలో తనకు సరైన స్థానం లభించడం లేదని ఆయన అసంతృప్తితో ఉన్నారని.. దీంతో పార్టీ మారేందుకు నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. వీరితో పాటు జూపల్లి కృష్ణారావు కూడా ఉన్నారు. ఆయన కూడా త్వరలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోనున్నారు. రాజగోపాల్ రెడ్డి నివాసంలోనే ఈ సమావేశం జరిగినట్లు ఆయన సన్నిహిత వర్గాలు తెలిపాయి. ఈనెల 16 తర్వాత మహబూబ్‌నగర్‌లో జరిగే భారీ బహిరంగ సభలో ప్రియాంక గాంధీ సమక్షంలో జూపల్లి కృష్ణారావు చేరికకు ముహూర్తం ఫిక్స్ అయ్యింది. అటు కోమటిరెడ్డి, జూపల్లి బాటలోనే మాజీ మంత్రి డీకే అరుణ కూడా ఉన్నారని రాజకీయ వర్గాల్లో



చర్చ నడుస్తోంది. ఆమె పైకి తాను పార్టీ మారడం లేదని ఖండిస్తున్నా అంతర్గతంగా చర్చలు నడుస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. డీకే అరుణ గతంలో కాంగ్రెస్ పార్టీలో కీలక నేతగా వ్యవహరించారు. మంత్రి పదవి కూడా ఆమెకు లభించింది. అయితే తెలంగాణ విభజన తర్వాత అంతర్గత సమస్యల కారణంగా ఆమె బీజేపీలోకి వెళ్లారు. కానీ బీజేపీపై ప్రజల్లో విశ్వాసం లేకపోవడం, ఇటీవల రాహుల్ గాంధీ పర్యటన తర్వాత కాంగ్రెస్ గ్రాఫ్ పెరగడంతో డీకే అరుణ మనసు మార్చుకున్నారని తెలుస్తోంది. మరోవైపు బీజేపీ సీనియర్ నేత విజయశాంతి కూడా ప్రస్తుతం అసంతృప్తితో ఉన్నారు. బీజేపీ నూతన అధ్యక్షుడిగా కిషన్‌రెడ్డి నియామకం తర్వాత జరిగిన పరిణామాల నేపథ్యంలో విజయశాంతి అసంతృప్తిగా ఉన్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ నడుస్తోంది. కాగా కాంగ్రెస్‌లో చేరికలు అధికారికంగా ఖరారైన తర్వాతే తాము పూర్తి వివరాలు వెల్లడిస్తామని పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి మీడియాకు వెల్లడించారు. పార్టీలో ఎవరు చేరినా అందరూ కలిసికట్టుగా పని చేయాలని అధికారంలోకి వచ్చిన తర్వాత అందరికీ సముచిత స్థానం కల్పిస్తామని రేవంత్ అన్నారు.

# కేంద్ర కేబినెట్ భేటీకి కిషన్ రెడ్డి డుమ్మా

(మొదటిపేజీ తరువాయి)

తప్పిస్తారంటూ ఎప్పటి నుంచో వార్తలు వస్తున్నాయి. ఇవన్నీ పుకార్లు అంటూ కేంద్ర అగ్రనాయకుల నుంచి రాష్ట్ర నాయకుల వరకు అంతా ఖండించారు. బండి సంజయ్ ఆధ్వర్యంలోనే ఎన్నికలను పేస్ చేయబోతున్నట్టు పదే పదే చెబుతూ వచ్చారు. బీఆర్ఎస్‌ను దీటుగా ఎదుర్కొని పార్టీని పరుగులు పెట్టించిన వ్యక్తిని కాకుండా కిషన్ రెడ్డిని నియమించడం సరికాదని చాలా మంది బీజేపీ నేతలు అభిప్రాయపడుతున్నారు. బీఆర్ఎస్, బీజేపీకి సన్నిహిత సంబంధాలు ఉన్నాయనే ప్రత్యర్థుల విమర్శలకు బలమిచ్చారని అంటున్నారు. ఆయన తో బీజేపీ అధికారంలోకి రావడం సాధ్యం కాదని చాలమంది అభిప్రాయపడుతున్నారు. కిషన్ రెడ్డి వ్యతిరేక వర్గం అభిప్రాయం అలా ఉంటే... ఆయన సన్నిహితులు మరో వాదన వినిపిస్తున్నారు. కేంద్రమంత్రి పదవి వదులుకొని మళ్లీ రాష్ట్ర అధ్యక్షుడిగా చేయడం కిషన్ రెడ్డికి కూడా ఇష్టం లేదని అంటున్నారు. ఆయన దృష్టి జాతీయ రాజకీయాలపై ఉందని..జాతీయ అధ్యక్షుడు అవ్వాలని కోరిక ఉన్నట్టు తెలుస్తోంది. అందుకే పార్టీ తనకు రాష్ట్ర పగ్గాలు అప్పగించినప్పటికీ ఆయన స్పందించలేదు. ఇప్పటి వరకు అధినాయకత్వం నిర్ణయంపై స్పందించని కిషన్ రెడ్డి బుధవారం జరిగిన కేంద్రమంత్రివర్గం భేటీకి కూడా వెళ్లలేదు. ఢిల్లీలోనే ఉన్నప్పటికీ ఆయన మీడియా ముందుకు రావడం లేదు. ఈ నిర్ణయాలు ప్రకటించకముందే మంగళవారం మధ్యాహ్నం ఆయన మీడియాతో మాట్లాడరు. మార్పు చేర్పులపై కూడా ఏం సమాధానం చెప్పలేదు. అధ్యక్ష పదవిని తీసేశారని బండి సంజయ్, అధ్యక్ష పదవి తనకు వద్దని కిషన్ రెడ్డి ఇద్దరూ అసంతృప్తిగానే ఉన్నారు. వీళ్లిద్దరి నుంచి ఎలాంటి స్పందన రాకపోవడంతో మిగతా నాయకులు కూడా సైలెంట్ మోడ్‌లోకి వెళ్లిపోయారు. ఇప్పుడు తెలంగాణ బీజేపీ మొత్తం సైలెంట్ మోడ్‌లో ఉంది. ఈటల రాజేందర్, రఘునందన్‌రావు మాత్రమే యాక్టివ్‌గా ఉన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నివాసంలో బుధవారం కేంద్రకేబినెట్ సమావేశమైంది. ఈ భేటీకి కిషన్ రెడ్డి గైర్హాజరయ్యారు. దీంతో ఆయన రాజీనామా చేశారని కొందరు రాజీనామా చేయబోతున్నారని మరికొందరు చెబుతున్నారు. ఆయన మాత్రం దీనిపై స్పందించడం లేదు. కిషన్ రెడ్డి మోదీ ప్రభుత్వంలో కేంద్ర సాంస్కృతిక శాఖ మంత్రిగా ఉన్నారు. 2020లో రాష్ట్ర అధ్యక్షుడిగా బండి సంజయ్ నియమితులయ్యారు. ఆయన కరీంనగర్ ఎంపీగా ఉన్నారు. తనకు అప్పగించిన బాధ్యతలను సక్సెస్‌ఫుల్‌గా చేపట్టారు బండి సంజయ్. పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేశారు. తన పదవీకాలంలో పాదయాత్ర, వివిధ నిరసనలు, ఆందోళనల్లో పాల్గొని తనదైన ముద్ర వేశారు. కొందరు నాయకులను కలుపుకొని వెళ్లడంతో విఫలమయ్యారని అభిప్రాయాలు వ్యక్తమవుతు న్నాయి. అందుకే ఎన్నికల ముందు ఆయన్ని తప్పించారని టాక్. మొత్తానికి అధిష్ఠానం తీసుకున్న ఈ నిర్ణయం ఏ వైపునకు దారి తీస్తుందో అన్న టెన్షన్ మాత్రం పార్టీలోని ద్వితీయశ్రేణి నాయకుల్లో కనిపిస్తోంది.

# రేపు 4 రాష్ట్రాల్లో ప్రధాని పర్యటన..

(మొదటిపేజీ తరువాయి)

నాలుగు లేనింగ్లు, 53 కిలోమీటర్ల బిలాస్పూర్-పాత్రపాలి నాలుగు లేనింగ్లతో సహా దాదాపు రూ.6,400 కోట్ల విలువైన ఐదు జాతీయ రహదారుల ప్రాజెక్టులకు ప్రధాని మోదీ శంకుస్థాపన చేయనున్నారు. ఎన్హెచ్-130 సెక్షన్లో ఎన్సీఆర్ని నాలుగు లేనింగ్లు, ఛత్తీస్గఢ్ విభాగానికి మూడు జాతీయ రహదారి ప్రాజెక్టులు, ఆరు లేన్ల గ్రీన్ఫీల్ రాయ్పూర్-విశాఖపట్నం కారిడార్ ఉన్నాయి. 103 కి.మీ పొడవైన రాయ్పూర్-ఖారియార్ రోడ్డు రైలు మార్గా న్ని, కెయోటి-అంతఘర్ను కలుపుతూ 17 కి.మీ కొత్త రైలు మార్గాన్ని, రూ.750 కోట్లతో పూర్తి చేసిన ప్రాజెక్టును ఆయన జాతికి అంకితం చేయనున్నారు. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ కోర్బాలో ఏడాదికి 60,000 మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో బాట్లింగ్ ప్లాంట్ను రూ.130 కోట్లకు పైగా ఖర్చు చేసి నిర్మించారు. ఆయుష్మాన్ భారత్ కింద లబ్ధి దారులకు 75 లక్షల కార్డుల పంపిణీని కూడా ప్రధాని ప్రారంభిస్తారని పీఎంవో తెలిపింది.

జులై 7న మధ్యాహ్నం 2:30 గంటలకు మోదీ ఉత్తరప్రదేశ్లోని గోరఖ్పూర్ చేరుకుంటారని, గీతా ప్రెస్ శతాబ్ది ఉత్సవాల ముగింపు కార్యక్రమంలో పాల్గొంటారని పేర్కొంది. గోరఖ్పూర్ నుంచి రెండు వందేభారత్ రైళ్లను కూడా ఆయన జెండా ఊపి ప్రారంభించనున్నారు. గీత పత్రికా కార్యక్రమంలో చిత్రమయ శివ పురాణ గ్రంథాన్ని విడుదల చేస్తారని, అక్కడి లీలా చిత్ర ఆలయాన్ని కూడా సందర్శిస్తారని ప్రకటనలో పేర్కొన్నారు. గోరఖ్పూర్ రైల్వే స్టేషన్ నుండి గోరఖ్పూర్-లక్నో, జోధ్పూర్-అహ్మదాబాద్ మార్గాల్లో రెండు వందే భారత్ రైళ్లను కూడా మోదీ జెండా ఊపి ప్రారంభించనున్నారు. గోరఖ్పూర్లో గోరఖ్పూర్ రైల్వే స్టేషన్ రీడెవలప్మెంట్ ప్రాజెక్టుకు ప్రధాని మోడీ శంకుస్థాపన చేయనున్నారు. ప్రపంచ స్థాయి ప్రయాణీకులకు సౌకర్యాలు కల్పించేందుకు సుమారు రూ.498 కోట్లతో స్టేషన్ను పునరాభివృద్ధి చేయనున్నట్లు ప్రకటనలో తెలిపారు.

ప్రధాని సాయంత్రం 5 గంటలకు వారణాసికి చేరుకుంటారు, అక్కడ ఒక బహిరంగ కార్యక్రమంలో పాల్గొని, శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు, అనేక అభివృద్ధి కార్యక్రమాలను జాతికి అంకితం చేస్తారు.12,100 కోట్ల విలువైన అభివృద్ధి కార్యక్రమాలకు మోడీ ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేస్తారని పీఎంవో తెలిపింది. రూ.6,760 కోట్ల వ్యయంతో నిర్మించిన డెడికేటెడ్ ఫ్రైట్ కారిడార్లోని పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ జంక్షన్-సోన్ నగర్ రైలు మార్గాన్ని ఆయన అంకితమివ్వనున్నారు.

రూ.990 కోట్ల వ్యయంతో విద్యుదీకరణ లేదా డబ్లింగ్ పూర్తయిన మూడు రైల్వే లైన్లను, ఎన్హెచ్-56లోని వారణాసి-జౌన్పూర్ సెక్షన్ను నాలుగు లేన్ల విస్తరణను మరింత ఖర్చుతో పూర్తి చేసిన మూడు రైలు మార్గాలను కూడా ప్రధాని మోదీ జాతికి అంకితం చేయనున్నారు. ఇందులో వారణాసి-లక్నో మధ్య ప్రయాణాన్ని సులభతరం చేసేందుకు రూ.2,750 కోట్లు కేటాయించారు.

వారణాసిలో 18 పీడబ్ల్యూడీ రోడ్ల నిర్మాణం, పునరుద్ధరణ, బీహెచ్యూ క్యాంపస్లో నిర్మించిన ఇంటర్నేషనల్ గరల్స్ హాస్టల్ భవనం, సెంట్రల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పెట్రోకెమికల్స్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ (సీపెట్), కర్సారా గ్రామంలో వృత్తి శిక్షణ కేంద్రం, సింధౌరా పోలీస్ స్టేషన్లోని నివాస భవనం, పింద్రా వద్ద అగ్నిమాపక కేంద్రం, ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూల్, టార్సాడలో ఆర్థిక నేరాల పరిశోధన సంస్థ భవనాన్ని వారణాసిలో ఆయన ప్రారంభించనున్నారు.

### జులై 8న వరంగల్‌కు ప్రధాని

జులై 8న ఉదయం 10:45 గంటల ప్రాంతంలో తెలంగాణలోని వరంగల్కు చేరుకుని వివిధ ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసే బహిరంగ కార్యక్రమంలో ప్రధాని పాల్గొంటారు. తెలంగాణలో దాదాపు రూ.6,100 కోట్ల విలువైన పలు ముఖ్యమైన మౌలిక సదుపాయాల అభివృద్ధి ప్రాజెక్టులకు ఆయన శంకుస్థాపన చేస్తారని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. 5,550 కోట్ల విలువైన జాతీయ రహదారి ప్రాజెక్టులు, ఎన్హెచ్-563లోని 68 కిలోమీటర్ల కరీంనగర్-వరంగల్ సెక్షన్ను ఇప్పటికే ఉన్న రెండు లేన్ల నుండి నాలుగు లేన్లుగా అప్గ్రేడ్ చేసే పనులు ఇందులో ఉన్నాయి. కాజీపేటలో రైల్వే తయారీ యూనిట్కు కూడా ప్రధాని శంకుస్థాపన చేస్తారు.ప్రకటన ప్రకారం, మోడీ అదే రోజు సాయంత్రం 4:15 గంటలకు రాజస్థాన్లోని బికనీర్ చేరుకుంటారు. 24,300 కోట్ల రూపాయలకు పైగా విలువైన అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన, జాతికి అంకితం చేస్తారు.



## రైతు బాంధవుడు కేసీఆర్

(మొదటిపేజీ తరువాయి)

ముఖ్యమంత్రి కేసీఆర్, రైతుల అభివృద్ధి కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి రైతుబంధు, రైతుబీమా వంటి పథకాలను ప్రవేశపెట్టి ప్రమాదవశాత్తు ఎవరైనా చనిపోతే వారి కుటుంబానికి రూ. 5 లక్షల ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరుగుతుందన్నారు. అలాగే రైతుబంధు ద్వారా రైతులకు పంటలు వేసుకునేందుకు రూ. 10 వేల పెట్టుబడి సాయం అందించడం జరుగుతుందన్నారు. పంటలు త్వరగా చేతికి అందాలంటే వెదజల్లే పద్ధతిన నాటు వేయాలని, లేదా తక్కువ కాల పరిమితితో ఉన్న పంటలు వేసినట్లయితే త్వరగా పంటలు చేతికందుతాయన్నారు. ఐక్యతకు మారుపేరు అప్పలాయ చెరువు అన్నారు. గ్రామంలో సిసి రోడ్డు ఏర్పాటు కోసం రూ. 10 లక్షలు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. అలాగే కేసీఆర్ కిట్ వంటి మరో పథకాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టి గర్భవతులైన స్త్రీలకు న్యూట్రీషన్ కిట్‌లను కూడా అందించడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో రూ. 6.50 లక్షల మందికి న్యూట్రీషన్ కిట్‌లు ప్రభుత్వం అందించబోతుందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా నీళ్లను పంట పొలాలకు అందించడం జరిగిందన్నారు. కాళేశ్వరం నీళ్లను మొట్టమొదటగా అప్పలాయ చెరువు గ్రామానికి తీసుకురావడం జరిగిందన్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఒక గుంట పొలం కూడా ఎండకుండా కాళేశ్వరం నీళ్లను రైతులకు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చెరువులకు విత్తనాలకు, రైతులకు ఇబ్బంది కలిగించే విధంగా ఉండేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రైతులు పండించిన పంట మొత్తాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, జెడ్పిటిసి తడిసిన ఉమ, మాజీ ఎంపిపి జాప శ్రీకాంత్‌రెడ్డి, రాష్ట్ర ఆయిల్‌పామ్ రైతు వెల్ఫేర్ సొసైటీ ఉపాధ్యక్షులు ఎడ్ల సోమిరెడ్డి, పిఎసిఎస్ ఛైర్మన్‌లు మహిపాల్‌రెడ్డి, కోల రమేష్ గౌడ్, సీనియర్ నాయకులు దువ్వల మల్లయ్య, సంగు పురేందర్, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు బద్దిపడగ కృష్ణారెడ్డి, సర్పంచ్ గట్టు మల్లవ్వ, నాయకులు గట్టు శ్రీనివాస్, సాయిరెడ్డి, కనకయ్య, సతీష్, సత్తయ్యతోపాటు ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

## కోమటిరెడ్డికి జాతీయ పదవి

(మొదటిపేజీ తరువాయి)

ఉన్న రాజగోపాల్ రెడ్డిని పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యుడిగా నియమించింది. కోమటిరెడ్డి నియామకం తక్షణమే అమల్లోకి వస్తోందని తాజా ఉత్తర్వుల్లో వెల్లడించారు. కాగా కర్ణాటక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడంతో ఒక్కసారిగా తెలంగాణలో కూడా పొలిటికల్ హీట్ పెరిగింది. ఈ క్రమంలో ఇప్పటి వరకు కాంగ్రెస్ వీడిన నేతలు ఒక్కొక్కరుగా మళ్లీ హస్తం పార్టీలోకి చేరుతున్నారు. రాజగోపాల్రెడ్డి కూడా మళ్లీ కాంగ్రెస్ పార్టీలోకి వెళ్తారనే ప్రచారం జోరుగా సాగుతుంది. ఆయన పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనక పోవడంతో అనుమానాలు వ్యక్తం అయ్యాయి. ఇటీవల కాలంలో రాష్ట్ర రాజకీయాల్లో మార్పుల నేపథ్యంలో బిజెపి అధిష్టానం అప్రమత్తం అయ్యింది. ఈ క్రమంలోనే పార్టీ నుంచి రాజగోపాల్రెడ్డి వెళ్లిపోకుండా ఇలా జాతీయ కార్యవర్గ సభ్యుడిగా నియమించింది.

# ఇక గిరిజనులు దర్జాగా సాగు చేసుకోవచ్చు

- వారికి రైతుబంధు కూడా జమ చేస్తున్నాం
- పోడు పట్టాల పంపిణీలో మంత్రి వేముల



నిజామాబాద్, జూలై 5 (మనం న్యూస్): తెలంగాణ ప్రభుత్వం అందించిన పట్టాలతో పోడు భూముల్లో ఇకపై గిరిజనులు దర్జాగా పంటలు సాగు చేసుకోవచ్చని రోడ్లు, భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. ఎవరికీ భయపడాల్సిన, అణిగిమనిగి ఉండాల్సిన అవసరం లేకుండా భూముల హద్దులతో కూడిన సమగ్ర నక్షాతో ప్రభుత్వం పక్కాగా పట్టా పాస్ బుక్కులు అందిస్తున్నదని తెలిపారు. బాల్కొండ నియోజకవర్గంలోని కమ్మర్‌పల్లి మండలం దొమ్మర్ చౌడ్ తండాలో (డీ.సీ తండా) లబ్దిదారులకు మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి బుధవారం పోడు భూముల పట్టా పాస్ పుస్తకాలు పంపిణీ చేశారు. అమీర్ నగర్ తండా, సర్పంచ్ తండా, డీ.సీ తండా, కోనాపూర్ కేసి తండా, ఊప్లనాయక్ తండా, సోమిడి తండా, బిల్యానాయక్ తండా, గుడిమల్కాపూర్ తండాలకు చెందిన 190 మంది లబ్దిదారులకు 590 ఎకరాల పోడు భూమికి సంబంధించిన పట్టా పుస్తకాలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. పోడు భూముల్లో పంట సాగు చేసుకునేందుకు గిరిజనులు ఎన్నో ఇబ్బందులు పడాల్సి వచ్చేదన్నారు. వారి బాధలను దూరం చేయాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి కేసీఆర్ అందిస్తున్న పట్టాలతో లక్షలాది గిరిజన కుటుంబాలకు పోడు భూములపై యాజమాన్య హక్కులు ఏర్పడ్డాయని హర్షం వెలిబుచ్చారు. తరతరాలకు జీవనోపాధిని అందించే ఈ భూములను అమ్ముకోవద్దని మంత్రి హితవు పలికారు. పోడు భూముల లబ్దిదారులకు ప్రభుత్వం ఈ సీజన్ నుంచే రైతు బంధు, రైతు బీమా పథకాలను వర్తింపచేస్తుందన్నారు. ఇందులో భాగంగా పట్టాల పంపిణీ కంటే ముందే లబ్దిదారుల ఖాతాలలో రైతుబంధు డబ్బులు జమ చేశామని గుర్తు చేశారు. దేశంలోనే మరెక్కడా లేనివిధంగా లక్షలాది ఎకరాల పోడు భూములకు హక్కులు పొందినందున ఇకపై అడవుల జోలికి వెళ్లకుండా వాటి సంరక్షణకు అడవి బిడ్డలుగా చిత్తశుద్ధితో కృషి చేయాలని సూచించారు. ఇంకా అర్హులు ఎవరికైనా పోడు పట్టాలు రానట్లయితే త్వరలోనే వారికి మంజూరు చేయిస్తానని మంత్రి హామీ ఇచ్చారు. గిరిజనుల సంక్షేమానికి, తండాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా సుపరిపాలన సాగిస్తున్న తమ ప్రభుత్వానికి మద్దతుగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రవి, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి నాగురావు, ఎంపీపీ గౌతమి, జెడ్పీటీసీ రాధ, మార్క్ ఫెడ్ మాజీ చైర్మన్ బాపురెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ గుణవీర్ రెడ్డి పాల్గొన్నారు.

## యువతను నమ్మించి నట్టేట ముంచారు

- నిరుద్యోగులకు నిరుద్యోగభృతి ఏదీ..?
- జాతీయ వర్క్‌షాపు పోస్టర్ ఆవిష్కరణ
- ఏఐవైయఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు జనగాం రాజుకుమార్




హుస్నాబాద్, జూలై 05, మనం న్యూస్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యువతను నమ్మించి నట్టెట ముంచారంటూ ఏఐవైయఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు జనగాం రాజుకుమార్ విమర్శించారు. హుస్నాబాద్ పట్టణ కేంద్రంలోని అనభేరి, సింగిరెడ్డి అమరుల భవన్‌లో అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైయఫ్) జాతీయ వర్క్‌షాపు వాల్ పోస్టర్‌ను బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాజుకుమార్ మాట్లాడుతూ నిరుద్యోగులకు సీఎం కేసీఆర్ ఎన్నికల ముందు నిరుద్యోగభృతి ఇస్తానాని మాయమాటలు చెప్పి మోసం చేసారంటూ ఆయన మండిపడ్డారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరు దున్నపోతు మీద వర్షం పడ్డట్టు ఉందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేసారు. పాలకులు ఇకనైనా యువతను మోసం చేయకుండా ఉండాలంటే మా యువత బ్రతు కుదేరువు ఎక్కడా అంటూ ప్రశ్నించాలని ఆయన డిమాండ్ చేసారు. డిగ్రీలు, పి.జీ.లు చేసినా ప్రభుత్వాలు ఉద్యోగాలకు నోటిఫికే షన్లు వేయకపోవడంతో ఉద్యోగవాకాశాలు లేక యువత అల్లా డుతుందని ఆవేదన వ్యక్తం చేసారు. ఇప్పటికైనా పాలకులు మారా లంటే మనం ప్రశ్నించాల్సిందే అన్నారు. ఈ నెల 8, 9, 10 తేదీలలో హైదరాబాద్‌లో జాతీయ స్థాయి వర్క్‌షాపు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ వర్క్‌షాపుకు ఏఐవైయఫ్ నాయకులందరూ తరలిరావా లని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐవైయఫ్ జిల్లా నాయకురా లు రాయకుంట మంజుల, బోయిని సంపత్, తొందూరి రంజిత్, మణిదీప్, అజయ్, సాయిచరణ్, తదితరులున్నారు.

## మున్నూరుకాపుల అభివృద్ధికి ప్రభుత్వం నిధులు కేటాయించాలి

- సీఎం కేసీఆర్‌కు పోస్టుడబ్బాలో లేఖ
- మున్నూరుకాపు నియోజకవర్గ కన్వీనర్ గాజుల వెంకటేశ్వర్లు



కోహెడ, జూలై 05, మనం న్యూస్: మున్నూరుకాపుల అభివృద్ధికి ప్రభుత్వం నిధులు కేటాయించాలని మున్నూరు కాపు నియోజకవర్గ కన్వీనర్ గాజుల వెంకటేశ్వర్లు డిమాండ్ చేసారు. మండల కేంద్రంలో సీఎం కేసీఆర్‌కు పోస్టుడబ్బాలో లేఖను పంపారు. ఆనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ మున్నూరుకాపు కులంలో నిరుపేదలు ఎందరో ఉన్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. అధికశాతం కూలీ, వ్యవసాయం చేసుకొని జీవిస్తున్నారని ఆయన తెలిపారు. మా సామాజికవర్గం అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేయాలని ఆయన డిమాండ్ చేసారు. ఎన్నో రోజులుగా మేము ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలన్నా కూడా ఇంత వరకు ప్రభుత్వం ఏర్పాటు చేయకపోవడం బాధకరమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాల్లో ప్రతి జిల్లా కేంద్రంలో మున్నూరుకాపు విద్యార్థులకు హాస్టల్ భవనాల నిర్మాణం కోసం ఒక ఎకరం స్థలాన్ని కేటాయించి నిధులు మంజూరీ చేయాలన్నారు. జనాభా ప్రాతిపదికన మహిళలకు అన్ని రంగాల్లో రాజకీయంగా సముచిత స్థానం కల్పించాలని ఆయన కోరారు. మున్నూరుకాపులకు ప్రభుత్వం కోకాపేటలో కేటాయించిన ఐదు ఎకరాల భూమి ఐదు కోట్ల నిధులు సరిపోవడంలేదన్నారు. జనాభా నిష్పత్తి ప్రకారం దానికి రెట్టింపు నిధులను మంజూరీ చేయాలని ఆయన డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో మున్నూరుకాపు సంక్షేమ సంఘం జిల్లా కో-ఆర్డినేటర్ సత్తివేని శ్రీనివాస్‌పటేల్, దామరకొండ సంతోష్ పటేల్, బండమీది రాజమౌళి, బండారి కొమురయ్య, మేకల రాజయ్య, తదితరులున్నారు.

## భారీ యంత్రాలు వినియోగం, బొగ్గు రవాణా డైరెక్టర్లు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష



రామగిరి,జూలై 05 మనం న్యూస్ : సింగరేణి సంస్థ డైరెక్టర్లు ఆపరేషన్స్ ఎన్ వి కే.శ్రీనివాస్,ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్ జి.వెంకటేశ్వర రెడ్డి ల బుధవారం భారీ యంత్రాల వినియోగం,బొగ్గు రవాణా సిహెచ్‌పీల పనితీరుపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని ఏరియాల జీఎంలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆర్జీ-3 జీఎం ఎన్.సుధాకరరావు ఆర్జీ-3 ఏరియాలో భారీ యంత్రాల వినియో గం,ఓసి-1,సిహెచ్‌పి పనితీరుపై వివరాలను తెలియపరచారు. డైరెక్టర్లు మాట్లాడుతూ భారీ యంత్రాలను పూర్తిస్థాయిలో వినియోగం చి,నిర్దేశించిన బొగ్గు,ఓబి లక్ష్యాలను అధిగమించాలని, సిహెచ్‌పీల నుండి బొగ్గు రవాణా కూడా త్వరగా చేయాలని,వర్షాకాలంలో జాగ్రత్త చర్యలను తీసుకోవా లని, అందుకు కావలసిన ప్రణాళికలను రూపొందించుకోవాలని పలు సలహాలు,సూచనలు ఇచ్చారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఏరియా ఇంజనీర్ పి.ఎలీషా,ప్రాజెక్ట్ అధికారులు ఎన్.రాధాకృష్ణ,కె. రాజేందర్, ప్రాజెక్ట్ ఇంజనీర్లు ఆర్.శ్రీనివాస్,ఎం.నాగరాజు,సిహెచ్‌పి డీజీఎం కాశీ విశ్వేశ్వరరావు,ఐఈడి డీజీఎం కె.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# అబద్ధపు పునాదులపై గెలిచిన ఎమ్మెల్యే చేసిందేమీ లేదు

- అభివృద్ధి అంతా బిఆర్ఎస్ హయాంలోనే
- బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి కృషి చేసే ఏకైక పార్టీ బిఆర్ఎస్
- ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరిన మహిళలు

దుబ్బాక టౌన్, జూలై 5, మనం న్యూస్: అబద్ధపు పునాదులపై దుబ్బాక ఎమ్మెల్యేగా గెలిచి నియోజకవర్గానికి చేసిందేమీ లేదని, మాయ మాటలు తప్ప ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి కూడా నెరవే ర్చలేదని ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం రోజున దుబ్బా క పట్టణంలోని ఎంపి క్యాంప్ కార్యాలయంలో 16, 19 వార్డులకు చెం దిన మహిళలు 50 మంది ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో బిఆర్ ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపి నాయకులు అబద్ధాలు చెప్పడంలో దిట్ట అని, ప్రజలకు చేసిందేమీ లేద న్నారు. కేంద్రంలోని బీజేపి ప్రభుత్వాన్ని కూలదోసేందుకు భారతదేశ ప్రజలు ఎదురు చూస్తున్నారన్నారు. పేద ప్రజల సంక్షేమం కోసం కృషి చేసే ఏకైక పార్టీ బిఆర్ఎస్ పార్టీ అన్నారు. ఉప ఎన్నికల్లో అబద్ధపు హామీలిచ్చి గెలిచిన ఎమ్మెల్యే నియోజకవర్గ అభివృద్ధికి చేసిందేమీ లేదన్నారు. గత తెరాస హయాంలోనే దుబ్బాక నియోజకవర్గం అభివృద్ధి చెందిందన్నారు. దుబ్బాక నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుకు వెళ్లాలంటే వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. నేడు నియోజకవర్గంలోని మహిళలు పెద్ద ఎత్తున బిఆర్ ఎస్ పార్టీలో చేరుతున్నారని, వారిని సాదరంగా పార్టీలోకి ఆహ్వానిస్తున్నామన్నారు. బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం కృషి చేసే ఏకైక పార్టీ ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలోని బిఆర్ఎస్ పార్టీ అన్నారు. రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో ఎగిరేది గులాబీ జెండాయే అని, ఆ దిశగా కార్యకర్తలందరూ కృషి చేయాలన్నారు. అనంతరం దుబ్బాక మండలం ప్రభుత్వ పాఠశాలలో అత్యధిక ఉత్తీర్ణత సాధించి ట్రిపుల్ ఐటి బాసరలో ఈసటు పొందిన 13 మంది విద్యార్థులకు శాలువా కప్పి సన్మానించారు.

**ఉచిత లైసెన్స్‌ను సద్వినియోగం చేసుకోవాలి**





దుబ్బాక నియోజకవర్గ వ్యాప్తంగా లైసెన్స్ లేని యువత కోసం ఉచితంగా అందిస్తున్న లైసెన్స్ మంజూరీకి యువత దరఖాస్తు చేసుకోవాలని ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం ఎంపి కార్యాలయంలో జరుగుతున్న లైసెన్స్ దరఖాస్తుల స్వీకరణలో ఆయన పాల్గొని స్వయంగా పలు దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గన్నె వనిత భూంరెడ్డి, ఎంపిపి కొత్త పుష్పలత కిషన్‌రెడ్డి, జెడ్పిటిసి కడతల రవిందర్‌రెడ్డి, బిఆర్ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గుండెల్లి యెల్లారెడ్డి, కౌన్సిలర్లు, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తుక్కాపూర్ గ్రామ ప్రజలకు అండగా ఉంటా

- అనుమతులు ఇచ్చేది మీరే... కూల్చేది మీరేనా
- కూల్చిన కట్టడాలు తిరిగి నిర్మించకుంటే ఎంపి ఇంటి ముందు చెత్త పోయండి
- నిర్మాణలకు అనుమతులిచ్చిన అధికారులను సస్పెండ్ చేయాలి
- కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీనివాస్‌రెడ్డి





తొగుట, జూలై 05, మనం న్యూస్: తుక్కాపూర్ గ్రామంలో డంపింగ్ యార్డు, స్మశాన వాటికల నిర్మాణానికి ప్రభుత్వ అధికారులు అనుమతులు ఇచ్చి నేడు గ్రామ ప్రజలకు సమాచారం లేకుండా కూల్చివేయడం ఎంతవరకు సమంజసమని తుక్కాపూర్ గ్రామ ప్రజలు ధైర్యంగా ఉండాలని, వారికి అండగా తాను నిలబడుతానని కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్‌రెడ్డి భరోసా ఇచ్చారు. సోమవారం రాత్రి గ్రామంలోని డంపింగ్ యార్డు, స్మశానవాటికలను ఇరిగేషన్ అధికారులు కూల్చివేయగా మంగళవారం రోజు గ్రామస్తులు పెద్ద ఎత్తున నిరసన చేయగా బుధవారం కూడా గ్రామస్తులు ప్రాజెక్టు నిర్మాణ పనులు అడ్డుకొని వంటావార్పు కొనసాగించారు. గ్రామంలో జరిగిన సంఘటన పట్ల స్పందించిన చెరుకు శ్రీనివాస్‌రెడ్డి గ్రామస్తులు చేపట్టిన నిరసన ప్రదేశానికి వచ్చి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గతంలో తుక్కాపూర్ గ్రామంలో ప్రాజెక్టు కోసం భూములు కోల్పోయి డంపింగ్ యార్డు, స్మశాన వాటిక నిర్మాణానికి స్థలం దొరకక ఇబ్బందిగా ఉండగా సబ్‌స్టేషన్ పక్కన గల స్థలంలో కట్టాలని ప్రభుత్వ అధికారులు సర్పంచ్ చిక్కుడు చంద్రంపై ఒత్తిడి తెచ్చి అనుమతులు మంజూరు చేసి నిర్మింపజేయడమే కాకుండా దానికి బిల్లులు సైతం మంజూరు చేశారన్నారు. ఆ స్థలం మరో సబ్‌స్టేషన్ కోసం తీసుకున్నదైతే అనుమతులు ఎందుకిచ్చారని, బిల్లు ఎందుకు మంజూరు చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో పరిశుభ్రత పాటించాలని, చెత్త ఏరివేయడానికి ట్రాక్టర్లు ఇచ్చి నేడు డంపింగ్ యార్డు కూల్చివేస్తే చెత్త ఎక్కడ పోస్తారని ప్రశ్నించారు. 24 గంటల్లోగా గ్రామంలో డంపింగ్‌యార్డు నిర్మించాలని, లేనిపక్షంలో గ్రామంలోని చెత్త ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి గ్రామమైన పోతారంలోని ఆయన ఇంటి ముందు పోయాలని గ్రామస్తులకు సూచించారు. మూడు టిఎంసీలు గల రంగనాయక సాగర్‌ను కోట్లు ఖర్చు చేసి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేశారని, మరి 50 టిఎంసిల మల్లన్న సాగర్ ప్రాజెక్టు ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలన్న ఆలోచన మంత్రి హరీష్‌రావుకు ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు. దుబ్బాకపై మంత్రి హరీష్‌రావు వివక్ష చూపుతున్నార్నారు. తుక్కాపూర్ గ్రామస్తులకు రావాల్సిన ప్లాట్లు, డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు, పరిహారాలు వెంటనే ఇప్పించాలని డిమాండ్ చేశారు. గ్రామానికి పునరావాస ప్యాకేజీ ఇచ్చే వరకు పోరాడుతానని హామీ ఇచ్చారు. అనంతరం గత రాత్రి కురిసిన వర్షానికి గ్రామంలోని ఎస్సీ కాలనీలో ఇండ్లలోకి నీరు రావంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనగా వారి ఇండ్లను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గాంధారి లత నరేందర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్కం స్వామి, తుక్కాపూర్ గ్రామ సర్పంచ్ చిక్కుడు చంద్రం ముదిరాజ్, ఫిషర్మెన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేపాక తిరుపతి, తుక్కాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ చెరుకు విజయ్‌రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు లింగాల కృష్ణ మండల పార్టీ ఉపాధ్యక్షులు ఉప్పలయ్య, ఉప సర్పంచ్ లింగాల లత స్వామి, మాస్టి యాదయ్య , గ్రామస్తులు పాల్గొన్నారు.

# కంది పంటతో మంచి గిట్టుబాటు ధర

- కేవీకే ఆధ్వర్యంలో ఉచితంగా పంపిణీ

రామగిరి,జూలై 05 మనం న్యూస్ : రామగిరి ఖిల్లా కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే) ద్వారా ఉచితంగా కంది విత్తనాలను బుధవారం రత్నాపూర్ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు రైతులకు పంపిణీ చేశారు. కేవీకే సైంటిస్టులు డాక్టర్,పిల్లి కిరణ్(సాయిల్ టెస్ట్),సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు రైతులకు పంపిణీ చేశారు. కేవీకే సైంటిస్టులు డాక్టర్ పిల్లి కిరణ్(సాయిల్ టెస్ట్), సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు మాట్లాడుతూ కంది పంట ఆవశ్యకతపై రైతులకు అవగాహన కల్పించారు. టిబిఆర్ జీ-59 తాండూర్ సీడ్స్ వంగడాలు ఉచితంగా 50 ఎకరాలకు అందించమని వారు తెలిపారు. జూలై 15-30 వ తేదీలోగా కంది పంట వేయాలని వారు సూచించారు. 170 రోజులలో పంట చేతికి వస్తుందని,ఉచితంగా సీడ్స్‌తో పాటు కలుపు మందు ఇవ్వడం జరిగింది. క్వింటాల్ కంది ధర రూ.8200 వరకు ఉందన్నారు. ఎకరానికి 8 క్వింటాల వరకు పంట వస్తుందని తెలిపారు. పత్తి పంటలో అంతర్గత పంటగా కంది పంట వేయవచ్చునన్నారు. ఒక్క ఎకరంలో నాలుగు కిలోల కందులు వేయవచ్చునన్నారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి వస్తుందన్నారు. నీరు కూడా తక్కువ అవసరమని అన్నారు. సమావేశంలో గ్రంథాలయ డైరెక్టర్ గోడిసె గట్టయ్య, రైతులు సందేవేన కుమార్, బర్ల శ్రీకాంత్, కొప్పుల రవీందర్‌రావు, పబ్బా మొగిలి, కొండున గేష్, ముడు సు నర్సయ్య, కొండు అంజన్న, అబ్బా తిరుపతి, ఖండే కిష్టయ్య, మారుకొండ వెంకన్న, కనవేన సది, కనవేన ముత్యాలు, ఒర్రె సురేష్, బత్తిని ప్రశాత్, పిట్ల రాజశేఖర్, పర్సవేన సమ్మయ్య,కొడారి కుమా ర్, మండలి శ్రీనివాస్ పాల్గొన్నారు.




## సమ్మెకు వెళ్లకండి.. సమస్యలు సామరస్యంగా పరిష్కరించుకుందాం

- అద్దెవాహన యజమానులతో ఆర్జీ-3 జీఎం,ఏపిఏ,జీఎం

రామగిరి,జూలై 05 మనం న్యూస్ : సింగరేణిలో అద్దె వాహనాలను నడుపుతున్న యజమానుల సంఘం రేపటి నుండి సమ్మెకు వెళ్లేందుకు నోటీసునిచ్చింది. నిన్న కార్పొరేట్ స్థాయిలో యాజమాన్యం వెహికల్స్ ఓనర్స్‌తో చర్చించింది. డిమాండ్లు పరిష్కరించేందుకు మూడు నెలల సమయం సింగరేణి కోరింది. ఈ విషయాన్ని పురస్కరించుకొని ఆర్జీ-3 జీఎం ఎన్.సుధాకరరావు,ఏపిఏ జీఎం కె.వెంకటేశ్వర్లు అద్దె వాహన యజమానులతో సంబంధిత అధికారుల సమక్షంలో బుధవారం జీఎం కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. సియం పియఫ్ రికవరి కోర్ట్ ఆర్డర్లు ఉన్నందున సియంపియఫ్ రికవరి తప్పని సరిగ్గా చేయవలసి ఉంటుందని,మిగిలిన డిమండ్ల పరిష్కారానికి కార్పొరేట్ అధికారులు అడిగినట్లు మూడు నెలల గడువు ఇస్తే మీకు అనుకూలమైన నిర్ణయాలు వచ్చే అవకాశం ఉందని,సమ్మెకు పోతే చాలా నష్టం జరుగుతుంది.కాబట్టి సామరస్యంగ సమస్యలు పరిష్కరించుకోండి. సమ్మెలో పాల్గొనకండి అని జీఎంలు వాహన యజమానులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజినీర్ పి.ఎలీషా,ఎస్‌వోటు జీఎం డి.బైద్య,ఫైనాన్స్ ఏజీఎం పి.శ్రీనివాసులు,ప్రాజెక్టు అధికారులు ఎన్.రాధ కృష్ణ,కె.రాజేందర్,డీవై పీఎం ఎం,రవీందర్‌రెడ్డి,సీనియర్ సెక్యూరిటీ అధికారి ఈ.లక్ష్మీనారా యణ,పర్చేజ్ అధికారి ఈ.నాగేశ్వర్‌రావు,డివైపీ ఎం కే.మారుతి,సీనియర్ పిఓపి.రాజేశంలతో పాటు ఆర్జీ-3 ఏపిఏ ఏరియా భూ నిర్మాసితులు అద్దె వాహనాల యజామానుల అసోసియన్ అధ్యక్షులు పి.చంద్రయ్య,వైస్ ప్రెసిడెంట్ అవినాష్,సభ్యులు వి.రాజు,పి.ప్రసాద్, పి.శ్రీనివాస్, నా గరాజు, ప్రవీణ్‌యాదవ్,ఎం.బాబు ఇతర అధికారులు,అద్దె వాహనాల ఓనర్స్ పాల్గొన్నారు.



## విశ్వకర్మలకు ఉచిత విద్యుత్‌ను అందజేయాలి

- కలెక్టర్‌కు వినతిపత్రం అందజేత



హుస్నాబాద్,జూలై 05, మనం న్యూస్: రాష్ట్రంలోని విశ్వకర్మలందరికీ (వడ్రంగీ, కమ్మరి, కంచరి, శిల్పి, కంసాలి,) తో పాటు వెల్డింగ్ వర్క్స్, ఇంజనీరింగ్ వర్క్స్ చేస్తున్న వారందరికీ ఉచితంగా విద్యుత్‌ను అందజేయాలంటూ సిద్దిపేట జిల్లా కలెక్టర్‌కు బుధవారం జిల్లా కన్వీనర్ కొత్తపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అఖిల భారతీయ విశ్వకర్మ పరిషత్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు రాచమల్ల పున్నమాచారులు ఆధ్వర్యంలో ప్రారంభించిన ఉలి - భాడిషా ఉద్యమంలో భాగంగానే వినతి పత్రాన్ని అందజేయడం జరిగిందన్నారు. గత కొంత కాలంగా వృత్తుల పరిరక్షణ కోసం నిరంతరం ఆయన పోరాడుతున్నారని ఆయన తెలిపారు. రైతులు ఉచిత కరెంట్ ఇచ్చినట్లుగానే విశ్వకర్మలకు కూడా ఉచిత కరెంటును ఇవ్వాలని ఆయన డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ మండల అధ్యక్షుడు ఏగ్గోజు సుదర్శనచారి, హుస్నాబాద్ ఉపాధ్యక్షుడు ఉప్పుల శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు చెన్నోజు నాగభూషణచారి, సలహాదారు అలువోజు కుమారస్వామి, తదితరులున్నారు.

## నేడు రైతులకు స్ప్రింక్లర్లు అందజేత

- హాజరవ్వనున్న ఎమ్మెల్యే సతీశ్‌కుమార్
- బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆవుల మహేందర్



కోహెడ,జూలై 05, మనం న్యూస్: మండల కేంద్రంలోని ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌లో 144 మంది రైతులకు హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీశ్‌కుమార్ స్ప్రింక్లర్లు అందజేయనున్న ట్లు కోహెడ బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆవుల మహేందర్ ఒక ప్రక టనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లా డుతూ సాగులో కొత్త పద్ధతు లు తీసుకువచ్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. నేడు ఎమ్మెల్యే కార్యక్ర మాన్ని విజయ వంతం చేసేందుకు ఎంపీపీ, జడ్పీటీసీ, ఫ్యాక్స్ చైర్మన్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ప్రజాప్రతి నిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## రామగిరి ఖిల్లా వద్ద ఎంట్రీ, ఎగ్జిట్ కొరకు ఆర్‌డిఓకి వినతి

- సర్పంచ్ బుర్ర పద్మ శంకర్‌గౌడ్

రామగిరి,జూలై 05 మనం న్యూస్ : బుధవారం బేగంపేట గ్రామంలో నేషనల్ హైవే నిర్మాణ భూసేకరణలో భాగంగా భూమి కోల్పోతున్న రైతులతో మంథని ఆర్‌డివో వీరబ్రహ్మాచారి సమావేశం నిర్వహించడం జరిగింది. రైతులు భూమిలో ఏమేమి కోల్పోతున్నారో చదివి వినిపించారు.ఇంకా ఏమైనా మిగిలి ఉన్న తమకు దరఖాస్తు పెట్టుకోవాలని సూచించారు. ఇదే సందర్భంగా సర్పంచ్ బుర్ర పద్మ శంకర్ గౌడ్,బిఆర్ఎస్ నాయకులు గాజుల ప్రసాద్ మ మాట్లాడుతూ భూములు కోల్పోతున్న రైతులకు న్యాయం చేయాలని,వారికి భూ రిజిస్ట్రేషన్ వాల్యుతో కాకుండా ప్రస్తుతం భూమి అమ్మకం,కొనుగోలులో మార్కెట్ ధర ఎంత ఉందో అంతే చెల్లించాలని,అలాగే గ్రామంలోని పుణ్యక్షేత్రమైన రామగిరి ఖిల్లాను దర్శించుకునేందుకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలనుండి భక్తులు వాస్తారు కాబట్టి నేషనల్ హైవే నిర్మాణంలో బేగంపేట రామగిరి ఖిల్లా దగ్గరలో ఎంట్రీ మరియు ఏక్సిట్ ఏర్పాటు చేయాలని ఆర్‌డివో వీరబ్రహ్మాచారి కి వినతిపత్రం అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎఓ రవీందర్,డిటి తిరుపతి,కార్యదర్శి అల్లి రామ్మోహన్,విఆర్ఎలు కట్ట కుమార్,కట్ట కిట్టయ్య,కట్ట సంజీవ్,కారోబార్ రామచందర్ పాల్గొన్నారు.

# పారదర్శకంగా అర్హులకు పోడు పట్టాల పంపిణీ

- పోడు పట్టాలతో పాటు గిరిజనులకు రైతు బంధు, గిరివికాసం పథకాల వర్తింపు
- 60 ఏండ్ల గిరిజనుల ఆకాంక్ష తండాలను ప్రత్యేక గ్రామ పంచాయతీలు చేశాం
- అటవీ సంరక్షణకు మనమంతా కట్టుబడి ఉండాలి
- జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా





భూపాలపల్లి, జూలై 5, మనం న్యూస్ : అర్హులైన గిరిజనులు అందరికీ పారదర్శకంగా పోడుపట్టాల పంపిణీ చేస్తున్నామని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. బుధవారం స్థానిక ఇల్లందు క్లబ్ లో భూపాలపల్లి నియోజకవర్గ పరిధిలో గిరిజనులకు పోడు పట్టాల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ భవిష్ మిశ్రా, భూపాపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడుతూ 2006 సంవత్సరంలో అటవీ సంరక్షణ చట్టం తీసుకువచ్చిన తర్వాత భూపాపల్లి జిల్లా పరిధిలో గతంలో 1100 మందికి ఆర్ఒఎఫ్ఆర్ పట్టాలు పంపిణీ చేస్తే, నేడు భూపాపల్లి జిల్లా వ్యాప్తంగా దాదాపు 3200 మంది గిరిజనులకు పోడు పట్టాలు అందిస్తున్నామని, గతం కంటే దాదాపు 3 రెట్లు అధిక సంఖ్యలో అర్హులైన గిరిజనులకు పారదర్శకంగా పట్టాలు పంపిణీ చేశామని కలెక్టర్ తెలిపారు. దేశంలో మరే రాష్ట్రంలో ఆర్ఒఎఫ్ఆర్ పట్టాలకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించడం లేదని, మన తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు ఉన్న గిరిజనులకు సైతం రైతు బంధు పథకాన్ని అమలు చేస్తున్నారని, పోడు పట్టాలు అందుకున్న ప్రతి ఒక్కరికి రైతుబంధు పథకం అమలవుతుందని కలెక్టర్ పేర్కొ న్నారు. గిరిజనులకు ప్రభుత్వం పోడు భూముల పట్టాతో పాటు గిరి వికాసం పథకం కింద వ్యవసాయ భూములలో ఉచితంగా బోర్లు వేయించడం జరుగుతుందని, ప్రభుత్వం గిరిజనులకు పోడు పట్టాల పంపిణీతో పాటు గిరిజన వికాసం కింద సాగునీటి సౌకర్యం కల్పి స్తుందని పెట్టుబడి సహాయం కింద రైతుబంధు పథకం అమలు చేస్తుందని, అన్ని రకాలుగా గిరిజనులను ప్రభుత్వ సహాయం అం దిస్తుందని కలెక్టర్ తెలిపారు.

### గిరిజనుల సమగ్ర వికాసానికి సీఎం కేసీఆర్ పటిష్ట చర్యలు ..

గిరిజనుల సమగ్ర వికాసానికి సీఎం కేసీఆర్ పట్టిష్ట చర్యలు చేపట్టారని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. మావే తండా మావే రాజ్ నినాదంతో తండాలు పంచాయతీలు కావాలని 60 ఏళ్ళ గిరిజనుల ఆకాంక్షను సీఎం కేసీఆర్ నెరవేర్చారని, తండాలు ప్రత్యేక గ్రామపంచాయతీలు కావడంవల్ల అభివద్ధి జరుగుతుందని, ప్రజా ప్రతినిధులుగా అధిక సంఖ్యలో గిరిజనులకు అవకాశం లభించిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గిరిజనుల జనాభా పెరిగినందున వారి రిజర్వేషన్లను 6 నుంచి 10 శాతానికి పెంచిందని, కేంద్ర ప్రభుత్వం అనేక సమస్యల సష్టించినప్పటికీ గిరిజనుల రిజర్వేషన్లు 10 శాతం పెరగడంలో సీఎం కేసీఆర్ కీలకపాత్ర పోషిం చారని ఎమ్మెల్యే తెలిపారు. గిరిజనులకు ఉన్న పోడు భూముల సమస్యను పరిష్కరిస్తూ సీఎం కేసీఆర్ చర్యలు తీసుకున్నారని, అర్హులైన ప్రతి ఒక్కరికి పోడు భూముల పట్టాల పంపిణీ జరుగుతుందని ఆయన తెలిపారు. జిల్లాలో మరి కొంతమంది గిరిజనులకు పోడు భూముల పట్టాలు పంపిణీ చేయాల్సి ఉందని, త్వరలో ప్రభుత్వంతో చర్చించే మరోసారి సర్వే నిర్వహించే మిగిలిన వారికి సైతం పట్టాలు అందించేందుకు కషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ప్రభుత్వం పోడు భూముల పట్టాల పంపిణీ తోపాటు అడవుల సంరక్షణ బాధ్యతను సైతం మనపై ఉంచిందని, పర్యావరణ సంరక్షణకు అడవులు కీలక పాత్ర పోషిస్తాయని, భవిష్యత్తులో ఇంచు అటవీ భూమి సైతం ఆక్రమణకు గురికాకుండా మన మందరం సంరక్షించాలని, ఆ బాధ్యత మనందరిపై ఉందని ఎమ్మెల్యే తెలిపారు. భూపాపల్లి నియోజకవర్గం పరిధిలో భూపాలపల్లి చిట్యాల, రేగొండ, గన్ పూర్ మండలాల్లో 47 ఆవాసాలకు చెందిన 817 గిరిజనులకు 1693.83 ఎకరాల పోడుభూమికి పట్టాలు పంపిణీ చేస్తున్నామని, భూపాలపల్లిలో రెవెన్యూ భూమిలో వ్యవసాయం చేసుకునే వారికి సైతం పట్టాలు అందించేందుకు ప్రతిపాదనలు తయారుచేసి సీసీఎల్ఏకు పంపమని, త్వరలో వారికి సైతం భూమి పంపిణీ చేస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.పోడు భూముల అందుకున్న గిరిజనులకు ప్రభుత్వం రైతు బంధు అమలు చేస్తుందని, గిరి వికాసం పథకం కింద ఉచితంగా బోర్లు వేసి సాగు నీటి సౌకర్యం కల్పిస్తుందని, సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు గిరిజనుల పోలాల వద్దకు 3 ఫేజ్ కరెంట్ వచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ వెంకట రాణి సిద్దు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బి రమేష్, సిఈఓ జెడ్పి విజయలక్ష్మి, జడ్పిటిసిలు, ఎంపీపీలు, సర్పంచులు, పోడు భూముల పట్టాల లబ్ధిదారులు, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు అండగా బిఆర్ఎస్

- చెక్కులు ఇచ్చి అండగా నిలిచిన ఎమ్మెల్యే చల్లా



వరంగల్, జూలై 5, మనం ప్రతినిధి : తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు అండగా నిలుస్తుందని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. వరంగల్ జిల్లా గీసుగొండ, సంగెం, ఖిలా వరంగల్ మండలాలు చెందిన 5 గురు లబ్ధిదారులకు 1,80,500 లక్షల రూపాయల చెక్కులను హనుమకొండలోని వారి నివాసంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షలకు అను గుణంగా పనిచేస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజల మద్దతు ఎప్పటికీ ఉంటుందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు అండగా ఉంటుందన్నారు. ప్రజల ఆరోగ్య సంరక్షణకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో దోహదం చేస్తుందన్నారు. నియోజకవర్గంలోని ప్రజల అభ్యున్నతికి తమవంతు తోడ్పాటు అందిస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చూస్తామన్నారు. ప్రజల కోసం పనిచేసేవారికి ఎప్పటికీ గుర్తింపు ఉంటుందన్నారు. పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తకు బిఆర్ఎస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.

**లబ్ధిదారుల వివరాలు :**

సంగెం మండలం (1) : 51 ,500, గీసుగొండ మండలం (2) : 95,000, ఖిలా వరంగల్ (2) : 34,000. ఈ కార్యక్రమంలో మండలాల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబాన్ని ఓదార్చిన సర్పంచ్

- ఐదు వేలు ఆర్థిక సహాయం



లింగాల ఘనపురం, జులై 05, మనం న్యూస్ : గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ నేలపోగుల గ్రామానికి చెందిన ఎర్ర మల్లయ్య మరణించగా ఆ కుటుంబానికి సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షుడు నేలపోగుల గ్రామ సర్పంచ్ దూసరి గణపతి బుధవారం పరామశించి ఓదార్చి కుటుంబానికి ఐదు వేలు ఆర్థిక సహాయం చేశారు. అనంతరం మాట్లాడుతూ కుటుంబానికి అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు యాదగిరి, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభాకర్, గుగ్గిల్ల హరికష్ణ, సుదర్శన్, సంపత్ తదితరులు పాల్గొనడం జరిగింది

## గ్రామ పంచాయితీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే అరూరి



వరంగల్ రూరల్, జులై 05, మనం న్యూస్ : పర్వతగిరి మండలం అనంతరం గ్రామంలో 20 లక్షల రూపాయలతో నిర్మించనున్న నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ శంకుస్థాపన చేశారు. అనంతరం 15 లక్షల రూపాయలతో నిర్మించిన సిసి రోడ్డు, డ్రైన్ ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతి ని ధులు నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్‌లోకి

- ముఖ్య నాయకుల సమక్షంలో పలువురు చేరికలు



చెన్నారావుపేట, జూలై 05, మనం న్యూస్ : చెన్నారావుపేట మండలం ఎల్లాయిగూడెం గ్రామపంచాయతీ పరిధిలో చెన్నారావుపేట మండల బిఆర్ఎస్ ముఖ్య నాయకుల సమక్షంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీ లో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం జెడ్పి ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న ఆధ్వ ర్యంలోపార్టీలో చేరారు. పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం చేస్తున్న పలు అభివద్ధి పనుల వల్లనే కాంగ్రెస్ ని వదిలి బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారన్నారని. బిఆర్ఎస్‌లో చేరిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. పార్టీలో చేరిన వారు ఎల్ల గౌడ్, భాషబోయిన ఎంకన్న, కాగితోజు కుమారస్వామి, మంచోదు వెంకన్న, కాగితాల రమేష్, కాగి తోజు కష్ణమూర్తి, గంధం రఘుపతి, తాటి బిక్షపతి, భాషబో యిన అనిల్, సంచారు రామచంద్ర, భాషబోయిన శరబంధం, బమ్మెర దూడలు, జక్క సాయిలు, కాశ్రీ మురళి, బానోతు ధర్మ నాయక్, బేతం యాకయ్య, గంధం రామస్వామి, కాగితోజు వినయ్, డోనకం సందీప్, మధునపోయిన వీరస్వామి పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి జక్కా అశోక్, మాజీ జెడ్పిటిసి జున్నుతుల రామ్ రెడ్డి, బుర్రి తిరుపతి, మండల రైతు సమన్వయ కమిటీ అధ్యక్షులు సర్పంచ్ జయ, ఉప సర్పంచ్ కందిక విజయ్, గ్రామ పార్టీ అధ్యక్షులు ఎదురబోయిన సాంబయ్య, మనోజ్ భాష, బోయిన రామలింగం, కందగట్ల రాజారావు, కర్రే రాజకుమార్, దూడయ్య, మంద రవికుమార్ పాల్గొన్నారు

## వాజేడు పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన ఎఎస్‌పి



వాజేడు, జులై 5, మనం న్యూస్ : ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలో గల పోలీస్ స్టేషన్ ను బుధవారం ఏటూర్ నాగారం అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ సిరిశెట్టి సంకీర్త్ తనిఖీ నిర్వహించారు. క్రైమ్ రికార్డ్స్, సిబ్బంది పనితీరును, వర్టికల్ సిస్టమ్‌ను పరిశీలించారు. అదేవిధంగా నూత నంగా నిర్మిత మైన పోలీస్ స్టేషన్ భవనం పరిసర ప్రాం తాల పరిశీలించి తీసుకోవలసిన జాగ్రత్తలు పోలీస్ స్టేషన్ భద్రత గురించి వివరించారు. గ్రామ పోలీస్ అమలు తీరు గురించి ఎస్ఐ అశోక్‌ను అడిగి తెలుసుకున్నారు. జరగబోయే ఎన్నికలలో ముందస్తు చర్యల గురించి క్లుప్తంగా వివరించినట్లు స్థానిక ఎస్ఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటాపురం సిఐ శివ ప్రసాద్, వాజేడు ఎస్సై అశోక్, వాజేడు సెకండ్ ఎస్సై ఇమ్మానియల్, ఏఎస్ఐ లతీఫ్ పాషా, పోలీస్ స్టేషన్ సిబ్బంది, సిఆర్పిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఏడుగురికి జరిమానా

మట్టెవాడ, జులై 5, మనం న్యూస్ : వరంగల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో లైసెన్స్ లేకుండా వాహనం నడిపి పట్టుబడ్డ 07 మంది వాహనదారులకు వరంగల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ గుర్రపు వీరస్వామి 11,400/- రూపాయలు జరిమాన విధించినారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో 10 మందికి 14,900/- రూపాయలు జరిమాన విధించారని వరంగల్ ట్రాఫిక్ పోలీస్ ఇన్స్పెక్టర్ జి బాబులాల్ తెలిపారు.

## లింగ ఆధారిత హింసపై అవగాహన కార్యక్రమం




రాయపర్తి/కమలాపూర్, జులై 5, మనం న్యూస్ : ప్రజల ఆరోగ్యం, మహిళభివద్ధి కోసం పనిచేయాలని డా ప్రదీప్ రాయపర్తి మెడికల్ ఆఫీసర్ అన్నారు. బుధవారం సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో రాయపర్తి ప్రాధమిక ఆరోగ్య కేంద్రం, కమలాపూర్ మండలాలలో ఆరోగ్య కార్యకర్తలకు లింగ అధారిత హింస పై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్స్ డా ప్రదీప్, రాయపర్తి డా నాగరాజ్, కమలాపుముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. ఆరోగ్య సేవలు అందిచడం తోపాటు, గ్రామస్థాయిలో సమస్యలు కూడా తెలుసుకోవాలి అని, ముఖ్యంగా కుటుంబాలలో మొదటిసారి ఆడపిల్ల పుట్టినప్పుడు, రెండవసారి కడుపులో ఉన్నది ఆడపిల్ల, మగపిల్లాడా అని సందేహంతో పరీక్షలు చేయించి గుట్టు చప్పుడు కాకుండా అబార్షన్ చేయించడం చేస్తున్నారు గ్రామలలోనే గర్భస్థ పిండ లింగ నియంత్రణ చట్టం గురించి తెలియజేయాలని అన్నారు. చట్టం అమలు, శిక్షలు తెలియజేయాలని, తప్పనిసరిగా పిసిపిఎన్‌డిటి యాక్ట్ గురించి అందరికి తెలియాలి అని అన్నారు. అలాగే కుటుంబ సమస్యలలో ఉన్న మహిళకు సహకరించే వ్యక్తుల గురించి, సంస్థల గురించి వారికి తెలియజేయాలని అన్నారు. డా స్వాతి మాట్లాడుతూ మహిళా సంక్షేమమం కోసం అందరు పనిచేయాలని, వారికి అండగా ఉండాలని అన్నారు. సర్వోదయ యూత్ ఆర్గనైజషన్ ప్రాజెక్ట్ మేనేజర్ కవిరాజ్ మాట్లాడుతూ సంస్థ మహిళ కోసం ప్రత్యేక కార్యక్రమాలతో వారి సమస్య పరిష్కారం కోసం, వారి హక్కులను సాధించుకునే చేయూత ను ఇస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో డా అనూహ్యా, డా మాధవి, డా జ్యోతి, ఆరోగ్య కార్యకర్తలు, సర్వోదయ ఫీల్డ్ ఆఫీసర్ రవీందర్, సిసి శ్రీలత పాల్గొన్నారు

## ఆటోపై గోడకూలి లక్ష 50 వేల నష్టం

- పరిహారం అందించాలని బాధితుల మొర



స్టేషన్ ఘన్పూర్, జులై 5, మనం న్యూస్ : స్టేషన్ ఘన్పూర్ డివిజన్ కేంద్రంలోని తిరుమల్ నాద దేవస్థాన ప్రహరి గోడ కూలి ఆటోపై పడడంతో దాదాపు లక్ష యాభై వేల రూపాయలు నష్టం జరిగిందని బాధితుడు నీలా పరశురాములు అన్నారు. స్టేషన్ ఘన్పూర్ డివిజన్ కేంద్రంలోని అతి పురాతనమైన తిరుమలనాథ దేవస్థానం ప్రహరీ గోడ కురుస్తున్న వర్షాలకు బుధవారం తెల్లవారుజామున గోడ పక్కనే ఉన్న ఆటో, అరటి పండ్ల నాలుగో గీరల సైకిల్ పై పడడంతో భారీగా నష్టం జరిగినదని బాధితులు తెలిపారు. బుధవారం ఉదయం భారీగా వర్షం రావడంతో గత రెండు రోజుల నుండి కురుస్తున్న వానకు ప్రహరి గోడ ఒక్కసారిగా కూలిపోవడంతో పక్కనే ఉన్న ట్రాలీ ఆటో, అరటి పండ్లు అమ్ముకునే నాలుగు చక్రాల వాహనం దాని కింద పడిపోవడంతో పూర్తిగా ధ్వంసం అయ్యాయి వీటితో పాటు విద్యుత్ స్థంభాలు నాలుగు కూలిపోవడంతో



ఒక్కసారిగా అక్కడి ప్రజలు బెంబేలెత్తారు ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగకపోవడంతో ఊపిరిపించుకున్నారు జిల్లా కలెక్టర్ బాధిత కుటుంబాలను పరామర్శించి వారికి ఆర్థిక సాయం అందించాలని కోరుతున్నారు. దేవస్థానం ఈఓ నిర్లక్ష్యమే ఇందుకు కారణం అంటూ ప్రజలు విమర్శలు చేస్తున్నారు భారీగా వర్షాలు వస్తే ప్రహరీ గోడలు కూలుతాయని ముందుగా తెలిసిన పని కూడా ఎటువంటి చర్యలు చేపట్టకపోవడంతో ఇలాంటి ప్రమాదాలు జరిగాయని ఈఓ తగిన చర్యలు తీసుకుని ఉంటే ఇలాంటి ప్రమాదాలు జరగపోయి ఉండేవని అక్కడి ప్రజలు వాపోతున్నారు ఎందుకంటే దేవస్థానం నుండి వచ్చే నీరు ప్రహరీ కూడా పక్కనే కారు తొండడంతో దానికి ఎక్కువ మోతాదులో నీరు చేరి ఈ ప్రమాదానికి గురయ్యారని వారన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రమాదాలు జరగకుండా ప్రాహరీ గోడను నిర్మించాలని వారు తెలిపారు.

## ఇది ఆదివాసీల చరిత్రాత్మకమైన విజయం

- 75 ఏళ్లుగా భూములు ఉద్యోగాలు కోల్పోయిన ఆదివాసీలకు న్యాయం చేయాలి: నర్సింహామూర్తి



వెంకటాపురం నుగూరు, జులై 5, మనం న్యూస్ : 75 ఏళ్ల సుధీర్ఘ న్యాయ పోరాటం తర్వాత రాష్ట్ర హైకోర్టు అడవి బిడ్డలకు అనుకూలమైన తీర్పు ఇవ్వడం పట్ల ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు, సర్పంచ్ కొర్స నర్సింహామూర్తి హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన బుధవారం ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. 75 ఏళ్లుగా మంగపేట మండల ఆదివాసీలు భూమి హక్కులు, ఉద్యోగాలు లేక తీవ్రంగా నష్టపోయినట్టు ఆయన తెలిపేరు. 76 ఏళ్ల స్వతంత్ర భారత దేశ పాలకుల వైఫల్యం కారణంగా షెడ్యూల్డ్ ప్రాంతాల్లు వలస గిరిజనేతరుల చేత అన్యాక్రాంతం అయిపోతున్నట్లు వ్యాఖ్యనించారు. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఉజ్జల్ భూయాన్ చరిత్రత్మాక మైన తీర్పు ఇచ్చినట్లు పేర్కొన్నారు. 23 షెడ్యూల్డ్ గ్రామాల్లో గిరిజనేతరుల చేత అన్యాక్రాంతం అయిన ప్రభుత్వ భూమిని 1/59 ,1/70 చట్టాల ప్రకారం ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు ఏజెన్సీ లోకి అక్రమంగా వస్తున్న గిరిజనేతరులను నిరోధించాలని అన్నారు. గవర్నర్ షెడ్యూల్డ్ ప్రాంతాల పైన దష్టి సారించాలని కోరడం జరిగింది. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో షెడ్యూల్డ్ ప్రాంతాలుగా గుర్తించబడని అనేక గ్రామాలు ఉన్నాయన్నారు. ప్రస్తుత తీర్పును ఆధారంగా చేసుకొని నాన్ షెడ్యూల్డ్ ప్రాంతాలను షెడ్యూల్డ్ గ్రామాలుగా గుర్తించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 75 ఏళ్లుగా మంగపేట మండలంలో ఆదివాసీల చేత పార్టీ జెండాలు మోపిస్తున్న రాజకీయ పార్టీల పక్షాన ఏనాడు నిలిసింది లేదన్నారు. మంగపేట ఆదివాసీల పక్షాన అండగా నిలిసింది ఆదివాసీ సంఘాలే అని అన్నారు.

## నలుగురి పారిశుద్ధ్య కార్మికులను ఏజెన్సీలకు సరెండర్

- వైద్యులు సమయపాలన పాటించేలా చర్యలు
- ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రతిసేవా ఉచితం
- లంచం ఇవ్వడం, తీసుకోవడం నేరమే
- డబ్బులు అడిగితే వెంటనే ఫిర్యాదు చేయాలి
- డి.సి.హెచ్.ఎస్ డాక్టర్ కె.శ్రీధర్

పెద్దపల్లి, జులై 05 (మనం ప్రతినిధి): జిల్లా ఆసుపత్రిలో పనిచేసే నలుగురు పారిశుద్ధ్య కార్మికులను వారి ఏజెన్సీలకు సరెండర్ చేశామని డి.సి.హెచ్.ఎస్ డాక్టర్ కె.శ్రీధర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా ఆసుపత్రి ఎంసిహెచ్‌లలో డిసిహెచ్ఎస్ డాక్టర్ కే.శ్రీధర్ బృందంతో మాతా శిశు సంరక్షణ కేంద్రాన్ని పరిశీలించిన అనంతరం రోగుల వద్ద డబ్బులు వసూలు చేసే నలుగురు పారిశుద్ధ్య కార్మికులను గుర్తించామని, వారిని ఏజెన్సీలకు సరెండర్ చేస్తూ, వారికి బదులు మరో నలుగురిని ఇవ్వాల్సిందిగా కోరడం జరిగిందని తెలిపారు. ఆసుపత్రిలో ప్రతి వార్డులో ప్రభుత్వం అందించే సేవలు వంద శాతం ఉచితమని తెలిపారు. లంచం ఇవ్వడం, తీసుకోవడం నేరమని, ఎవరైనా డబ్బులు అడుగుతే తక్షణమే తమకు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఎవరికీ డబ్బులు ఇవ్వాల్సిన అవసరం లేదని నోటీసు బోర్డులు ఏర్పాటు చేశామని తెలిపారు. ఆసుపత్రిలో వైద్యులు సకాలంలో అందుబాటులో ఉండేలా బయోమెట్రిక్ విధానం అమలు చేస్తున్నామని ఓ.పి సమయంలో వైద్యులు బయటకు వెళ్లకుండా చర్యలు తీసుకోనున్నట్లు డాక్టర్ శ్రీధర్ ఆప్రకటనలో తెలిపారు.

# పట్టణంలో ఎక్కడి చెత్త అక్కడే







- తాండూరు మునిసిపాలిటీ పారిశుధ్య నిర్వహణలో చేతులెత్తేసిన అధికారులు
- మురికికాల్వల్లో తీయని పూడిక తీత పనులు

తాండూరు, జూలై 05, (మనం న్యూస్) : తాండూరు మునిసిపల్ పరిధిలో చెత్త సేకరణకు అధికారులు తగిన చర్యలు చేపట్టడం లేదనే ప్రజల నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మునిసిపల్‌లో 35 ,వార్డు 27 వ వార్డులు పాత కూరగాయల మార్కెట్‌లో .ఈ వార్డులల్లో ఎక్కడా చూసిన చెత్తచెదారమే రోడ్డు మధ్యలో ఇళ్ల మధ్యలో దర్శనమిస్తున్నది. పలువురు పేర్కొంటున్నారు. ఇళ్లమధ్యలోనే చెత్తాచెదారం ఉండడం కారణంగా ప్రజలు అనేక రోగాల బారిన పడే ప్రమాదం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆయా వార్డులల్లో పలు వీధులన్నీ దుర్గంధభరితంగా మారుతున్నాయి. పట్టణంలో ఇంటింటా చెత్త సేకరణ నిర్వహించడం లేదు. దీంతో ఎక్కడ వేసిన చెత్త అక్కడే దర్శనమిస్తుందని పలువురు పేర్కొంటున్నారు. మరొకవైపు ట్రాక్టర్లు సరిగ్గా పనిచేయడంలేదంటూ పలు వార్డులలో సక్రమంగా రావడం లేదు. దీంతో ఎటూ తేల్చుకోలేని ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రతినెలా ట్రాక్టర్లకు డీజిల్ కోసం లక్షల రూపాయలు కేటాయించినట్లు ఎజెండా కాపీలో తప్పుడు లెక్కలు చూపిస్తున్నారని పలువురి నుంచి విమర్శలు వస్తున్నాయి. పట్టణంలో ఎక్కడ పడితే అక్కడే చెత్తాచెదారం దర్శనం ఇవ్వడంతో పారిశుధ్య నిర్వహణ కొనసాగడం లేదా.. అంటూ ప్రజలు గుసగుసలాడుతున్నారు. ఇందుకు కారణం అధికారుల వైఫల్యమేనని స్పష్టంగా కనబడుతుందని మరికొంతమంది అంటు న్నారు. మున్సిపల్ ఉన్నతాధికారులు స్పందించి, పట్టణంలో ఆయా వార్డుల్లో ఉన్నటువంటి చెత్తాచెదారం, మురికికాల్వలో పూడికతీత పనులు నిర్వహించి, పట్టణ ప్రజలు అనారోగ్యం బారిన పడకుండా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తిచేస్తున్నారు.

## తాండూర్‌లో అభివృద్ధి పనుల పేరుతో యథేచ్ఛగా ఇసుక దోపిడీ

- పెద్దల అండదండలతో కోట్లకు పడగెడుతున్న ఇసుక మాఫియా
- చేతులేత్తిసిన అయా శాఖల అధికారులు



తాండూర్, జూలై 05, (మనం న్యూస్): తాండూర్‌లో పలు అభివద్ది పనుల పేరుతో పెద్ద ఎత్తున ఇసుక దోపిడి జరుగుతుంది. కాగ్నా నది పరివాహాక ప్రాంతాలైనా పాత తాండూర్, యాలాల్, ఖాంజాపూర్, కోకట్, బొంకూర్ తదితర ప్రాంతాల నుంచి అక్రమార్కులు ఇసుకను యాదేచ్ఛగా తరలిస్తున్నారు. ప్రభుత్వంచే కొనసాగుతున్న పలు అభివద్ది పనులు, ప్రైవేట్ భవనాల నిర్మాణాల పనులు పట్టణంలో జోరుగా కొనసాగుతున్నాయి. ఎన్నికల సీజన్ కావడంతో అధికారులు నాయకులతో ఇసుక వ్యాపారులు కుమ్మకై పలు అభివద్ది పనుల పేరుతో ఇసుకను పక్కదారి పట్టిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఒక్క అనుమతి పేరుతో 7,8 ట్రాక్టర్ల ఇసుకను కొందరూ బడా నాయకుల సహకారంతో ఉదయం వేళల్లో యాదేచ్ఛగా పట్టణంలో రవాణా చేస్తూ పోలీసులకు పట్టుబడిన విషయం విధితమే. ఒక్క ట్రాక్టర్ ఇసుక ధర పట్టణంలో రూ.3వేలు, బయటి ప్రాంతానికి అయితే రూ.4వేల పైన ఇసుకను విక్రయించి సొమ్ములు దండుకుంటున్నట్లు సమాచారం. ఇసుక అక్రమ రవాణాపై రూపాలు దండిగా రావడంతో ఇసుకరాయుల్లు దేనికైనా సిద్ధం అయ్యారు. ఇసుక మాఫియాకు అండదండాలు అందిస్తున్న బడా నాయకులకు, అధికారులకు మామ్ముళ్లు ఇచ్చి కోట్లకు పడగెడుతున్నట్లు పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎన్నికలు రావడంతో ఇసుక మాఫియా మళ్లీ తమ కార్యా కలపాలు జోరు పెంచింది. రాజకీ యా నాయకుల మద్దతుతో అధికారులను మచ్చిక చేసుకుని తమ చీకటి రాజ్యాన్ని జోరుగా ప్రారంభించినట్లు ప్రజలు వాపోతున్నారు. పోలీసు లు అడపాదడపా అక్కడక్కడా ఫిర్యాదుల మేరకు అనుమతులు లేకుండా నడుపు తున్నా ఇసుక ట్రాక్టర్లను పట్టుకుని కేసులు బనాయిస్తున్నా ఇసుక వ్యాపారం మాత్రం జోరుగా కొనసాగుతునే ఉంది. గతంలో ఇసుక అక్రమ రవాణాను నిరో,దించేందుకు గట్టి నిఘా కోసం ప్రభుత్వం రెవెన్యూ, మైన్స్, పోలీస్ వంటి శాఖలకు ఏర్పాటు చేసినా ఇప్పుడు అవి నీటిలో పోసిన పన్నీరులాగా మిగిలిపోయిందని ప్రజలు వాపోతున్నారు. వీటికి సంబంధించిన శాఖ అధికారులకు ఫిర్యాదులు చేసిన పట్టించు కోవడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. చర్యలు చేపట్టాల్సినా ఆయా శాఖల అధికారులు చేతు లేత్తిసినట్లు ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పం దించి అక్రమ ఇసుక రవాణాను అడ్డుకోవాలని ప్రజలు సూచిస్తున్నారు.

## 50 లక్షల నిధులతో సీసీ రోడ్ సైడ్ డ్రైన్స్ పనులు

- గ్రామ కమిటీ అధ్యక్షుడు సోమశేఖర్ రెడ్డి
- మండల బీసీ సెల్ అధ్యక్షుడు దస్తయ్య గౌడ్



బషీరాబాద్ జూలై 5 మనం న్యూస్ : బషీరాబాద్ మండల్ జీవన్గి గ్రామంలో తాండూర్ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి సహకారంతో 50 లక్షల నిధులతో సిసి రోడ్స్ సైడ్ డ్రైన్స్ పనులు ప్రారంభించిన జీవన్గి గ్రామ కమిటీ అధ్యక్షుడు సోమశేఖర్ రెడ్డి బషీరాబాద్ మండల్ బీసీ సెల్ అధ్యక్షుడు దస్తయ్య గౌడ్ పనులు ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంలో వారు మాట్లాడుతూ పల్లె పల్లె పైలెట్ కార్యక్రమంలో ప్రతి గ్రామానికి 50 లక్షల నిధులు అభివృద్ధి కొరకై మాటిచ్చారు కాబట్టి ఆ నిధులతో మా గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవడం జరుగుతుందని మరియు ఇంకా అభివృద్ధి కొరకై ఎమ్మెల్యే ద్వారా నిధులు తీసుకువచ్చి ఇంకా మిగిలి ఉన్న పనులు ఉంటే నిధులు తీసుకువచ్చే అభివృద్ధి చేస్తా మని పేర్కొన్నారు మా గ్రామానికి 50 లక్షల నిధులు విడుదల చేసినందుకు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డికి మా గ్రామం నుంచి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మునియప్ప, పోషప్ప, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ బీసీ అధ్యక్షుడిని తీసేయడం బీసీల పట్ల చిన్న చూపే

- బీసీ నాయకునికే పార్టీ పగ్గాలు అప్పగించాలి
- ఒకే సామాజికవర్గానికి ఇన్ని పదవులా?
- జాతీయ బీసీ సంఘం కార్యవర్గ సభ్యులు రాజ్ కుమార్ కందుకూరి



తాండూరు, జూలై 05 (మనం న్యూస్): తెలంగాణ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ని తొలగించి బిజెపి రాష్ట్ర అధ్యక్షునిగా కిషన్ రెడ్డి నియమించడంపై జాతీయ బిసి సంఘం కార్యవర్గ సభ్యులు తాండూర్ నియోజవర్గ బీసీ సంఘం కన్వీనర్ రాజ్ కుమార్ కందుకూరి తీవ్రంగా విమర్శించారు బిజెపి జాతీయ నాయకత్వాన్ని తప్పు పట్టారు బీసీ నాయకుడు అయినటువంటి బండి సంజయ్ నీ బలవంతంగా రాజీనామా చేయించి అగ్ర కులాలకు చెందిన కిషన్ రెడ్డికి తెలంగాణ బిజెపి పార్టీ పగ్గాలు అప్పగించడం పై రాజ్ కుమార్ అభ్యంతరం వ్యక్తం చేశారు గత కొంత కాలంగా బిజెపి బలోపేతం కోసం కృషిచేసిన ఒక బీసీ సామాజిక వర్గానికి చెందిన నాయకుని తొలగించడం బీసీలను విస్మరించడమే అని బీసీలపై చిత్తశుద్ధి ఉంటే బండి సంజయ్ నాయకత్వాన్ని కొనసాగించాలని లేనిచో బడుగు వర్గాలకు చెందిన నాయకులు ఈటెల రాజేందర్ ధర్మపురి అరవింద్ స్వయ బాబురావు నియమించాలని వెంటనే కిషన్ రెడ్డినీ తొలగించాలని బహుజన బిడ్డ బండి సంజయ్ ప్రజాదారణ పెరుగుతుందని కొంతమంది బిసి సామాజిక వర్గ నాయకుని ఎదుగుదల చూడలేక పని కట్టుకొని బీసీ నాయకుని పై నిందలువైసారు అన్నారు.

## ఈటలను కలిసి శుభాకాంక్షలు తెలిపిన బీజేపీ నాయకులు



వీణవంక, జూలై 05, (మనం న్యూస్): హుజురాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు ఈటల రాజేందర్ బిజేపి పార్టీ రాష్ట్ర ఎన్నికల సంఘం చైర్మన్ గా నియామకమైన సందర్భంగా బుధవారం ఈటల నివాసంలో మండల బిజేపి నాయకులు ఈటలను మర్యాదపూర్వంగా కలిసి పుష్ప గుచ్చాలు అందించి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ అసెంబ్లీ కన్వీనర్ మాడగౌతమ్‌రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి మారం తిరుపతిరెడ్డి, లక్ష్మక్కపల్లి బూత్ కమిటీ అధ్యక్షుడు మద్దుల ప్రశాంత్‌పటేల్, అంజి,శశిధర్, కుమార్, అరుణ్,శ్రీనివాస్, ఉడుత కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజల ఆరోగ్యానికి ఆసరాగా సీఎంఆర్‌ఎఫ్ తోడ్పాటు

- వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్



వికారాబాద్ జూలై 5 మనం న్యూస్: వికారాబాద్ జిల్లా భారత రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షులు వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వికారాబాద్ నియోజకవర్గ పరిధిలోని వివిధ మండలాలకు చెందిన లబ్ధిదారులకు మంజూరైన రూపాయలు 15,58,900.రూపాయలు పదిహేను లక్షల యాభై ఎనిమిది వేల తొమ్మిది వందలు విలువ గల 30 చీఫ్ మినిస్టర్ రిలీఫ్ ఫండ్ సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణి చేశారు. పేద ప్రజల ఆరోగ్యానికి సీఎంఆర్‌ఎఫ్ ఆసరగా నిలుస్తూ కార్పొరేట్ వైద్యం అందిస్తూ ఎంతో తోడ్పాటు నందిస్తుందన్నారు.అనారోగ్యానికి గురైనటువంటి పేద ప్రజలకు సీఎంఆర్‌ఎఫ్‌తో కార్పొరేట్ స్థాయిలో మెరుగైన వైద్యం అందుతుందని, అనారోగ్యానికి గురైన పేద ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతి నిధులు, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తాండూరు మున్సిపల్ నూతన కమిషనర్‌గా షఫీవుల్లా

- మున్సిపల్ కార్యాలయంలో బాధ్యతల స్వీకరణ



తాండూరు, జూలై 5 మనం న్యూస్ :వికారాబాద్ జిల్లా తాండూరు మున్సిపల్ నూతన కమిషనర్ గా షఫీవుల్లా బాధ్యతలు స్వీకరించారు. బుధవారం రోజున మున్సిపల్ కార్యాలయంలో చార్జ్ తీసుకున్నారు. గతంలో ఇక్కడ మున్సిపల్ కమిషనర్ గా పనిచేసిన శంకర్ సింగ్ పై అవినీతి ఆరోపణలు, ప్రజా సమస్యలపై అశ్రద్ధ, ప్రజా ప్రతినిధులకు ఎదురు తిరగడం వంటి ఆరోపణలు నేపథ్యంలో ఆయనపై బదిలీ పెట్టి వేసింది. దీంతో ఆయన స్థానంలో మెప్మా పీడీ గా పని చేస్తున్న షాఫీవుల్లాను తాండూరు మున్సిపల్ కమిషనర్ గా నియ మించింది. ఈ మేరకు ఆయన తాండూరు కమిషనర్ గా బాధ్యతలు చేపట్టారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాండూరు పట్టణంలో పారిశుద్ధ్యం, ప్రజా సమస్యల పరిష్కారంకు చర్యలు తీసు కుంటామని అన్నారు. మున్సిపల్ నూతన కమిషనర్‌గా వచ్చిన కమీషనర్ షఫీవుల్లాకు మేనేజర్ నరేందర్ రెడ్డి, డీఈ రంగనాథ్, ఏఈ ఖాజా, ఉద్యోగులు స్వాగతం పలికారు.

## ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికి ఆపద్బాంధవుడిగా ఎంపీ రంజిత్ రెడ్డి

- బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రాజు నాయక్



వికారాబాద్/ధారూర్, జూలై 5, మనం న్యూస్: రైలు ప్రమాదంలో మరణించిన గొర్రెల కాపరికి రైతు కిష్టయ్యకు 50 వేల రూపాయల ఆర్థిక సాయం ప్రకటించిన చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డి దోర్నాల గ్రామానికి చెందిన రైతు కిష్టయ్య గొర్రెల జీవనాధారంగా బతుకుతున్నాడు రైలు ప్రమాదంలో 50 గొర్రెలు మృతి చెందాయి, రైతు గోసతో మనసు చల్లించి చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు ఎంపీ రంజిత్ రెడ్డి తన దృష్టికి రాగానే అత్యవసరంగా 50,000. రూపాయలను ఆర్థిక సాయం బుధవారం ఆర్థిక సహాయం పండించారు, ఈ ప్రమాద విషయమై మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాజు నాయక్ మాజీ అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి,దోర్నాల సర్పంచ్ సుజాత వెంకటరామిరెడ్డి దీని విషయమై ఎంపీకి వివరించారు, వెంటనే స్పందించి ఆర్థిక సాయం రైతు కిష్టయ్యకు అందించారు.

## ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన సీఐ



వికారాబాద్/ ధారూర్, జూలై 5, మనం న్యూస్: ధారూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన రామ కృష్ణ బుధవారం నాడు వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు.

## ఉచిత బస్సు పాస్‌ల పంపిణీ



కోటపల్లి, జులై 5, (మనం న్యూస్): కోటపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల, కస్తూరిబా గాంధీ పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు చందనగిరి సభ్యుల ఆధ్వర్యంలో ఉచిత బస్ పాస్ లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జ్ఞానేశ్వర్, మాజీ ఉప సర్పంచ్ సంగయ్య స్వామి, నాయకులు జబ్బార్, పతంగిపండు, శివకుమార్, ఎస్ట్న సత్యనారాయణ రాజు, అలాగే పాఠశాల ఉపాధ్యాయులు విశ్వం పంతులు, కస్తూర్బా గాంధీ పాఠశాల ఎస్ఓ పల్లవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కాసాని జ్ఞానేశ్వర్‌ను కలిసిన ఎం.శ్రీనివాస్



బషీరాబాద్, జులై 5, మనం న్యూస్: హైదరాబాద్ ఎన్టీఆర్ భవన్లో తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ తో 40 నిమిషాల పాటు సుదీర్ఘంగా చర్చించిన తాండూర్ నియోజకవర్గ సీనియర్ నాయకులు చేవెళ్ల పార్లమెంట్ కార్యదర్శి శ్రీనివాస్ అన్నారు మరియు జ్ఞానేశ్వర్ తో మాటాడుతూ తాండూర్‌లో తెలుగుదేశం పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్ల డానికి మీ సలహాలు సూచనలు పార్టీ డెవలప్ కోసం సహకారం ఉండాలని అన్నారు. శ్రీనివాస్ తాండూర్ రాజకీ యాలు ఎలా ఉన్నాయి అని కాసాని జ్ఞానేశ్వర్ అన్నారు శ్రీని వాస్‌కు కొన్ని హామీలు ఇచ్చారు తెలంగాణ తెలుగుదేశం పార్టీలో నిన్ను మంచి స్థాయిలో ఉంచుతా చాల యాక్టివ్ పర్సన్ అని అన్నారు, మరియు శ్రీనివాస్ జ్ఞానేశ్వర్ తో మాట్లాడుతూ తొందర్లోనే పార్టీ ఆఫీస్ వందలాది యువకులు పార్టీలో చేరబోతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజు శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

## మీనారెడ్డికి ఆత్మీయ ఘనసన్మానం



కొమురంభీం ఆసిఫాబాద్, జులై 05, (మనం న్యూస్): నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన గిరిజన క్రీడల అధికారి బండ మీనా రెడ్డిని ఉపాధ్యాయ సంఘాల నాయకులు బుధవారం ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. జిల్లా కేంద్రంలోని గిరిజన బాలికల క్రీడా పాఠశాలలో ఆత్మీయ సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.గిరిజన సంక్షేమ శాఖ కొమురంభీంఆసిఫాబాద్ జిల్లా క్రీడ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన బండ మీనారెడ్డిని ఉపాధ్యాయ సంఘాల నాయకులు, జిల్లాలోని వివిధ ఆశ్రమ పాఠశాల ప్రధానో పాధ్యాయులు, వసతి గృహ సంక్షేమ అధికారులు శాలువా ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో గిరిజన సంక్షేమ శాఖ ప్రధాన ఉపాధ్యాయులు మరియు గిరిజన సంక్షేమ ఉపా ధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులుప్రసాద్, ప్రధాన కార్యదర్శులు ఉద్ధవ్, రాష్ట్ర నాయకులు అశోక్ కుమార్, మరియు రాష్ట్ర పీజీహెచ్‌ఎం అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చందన్, ప్రతినిధులు ప్రకాష్, స్వర్ణలత, మరియు మీర్ సింగ్ కృష్ణారావు, శ్రీనివాస్, జయంతి షేకు, చుక్కరావు, గోపాల్ రెడ్డి, కైలాసపతి, ప్రేమ్ దాస్, తదితరులు పాల్గొన్నారు.

# రైస్ మిల్లుపై సివిల్ సప్లై అధికారుల దాడులు..!

- రెండు గంటల పాటు తనిఖీలు
- రైస్ శాంపిల్స్ సేకరణ..!
- ఇటీవల పీడీఎస్ స్టాక్‌కు
- షిఫ్టింగ్‌పై రికార్డులు, ఇతర వివరాల సేకరణ
- జేసీకి రిపోర్ట్ ఇచ్చేందుకు సిద్ధమైన అధికార యంత్రాంగం



మిర్యాలగూడ జులై 05 (మనం న్యూస్) :నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండలం గూడూరు వద్దగల రైస్ మిల్లులో ఏఎస్ వో యశ్వంత్ , తహసీల్దార్ అనీల్, డీటీ రామకష్ణారెడ్డి సహా అధికారుల బందం ఈ నెల 4వ తేదీన ఆకస్మిక తనిఖీలు చేపట్టింది.కాగా హుజూర్ నగర్, మిర్యాలగూడ, ఇతర ప్రాంతాల నుంచి ఇక్కడి రైస్ మిల్లుకు పెద్ద ఎత్తున రేషన్ బియ్యం తరలించి డంప్ చేశారన్న విషయమై వారం రోజుల క్రితం లోకల్ సివిల్ సప్లై ఆఫీసర్లు ఈ మిల్లులో తనిఖీలు చేశారు. పీడీఎస్ బియ్యం స్టాక్ ఉన్నట్లు గుర్తించిన అధికారులు వాటిని పీడీఎస్ బియ్యమే నని నిర్ధారించేందుకు శాంపిల్స్ తీసుకున్నప్పటికీ వాటిని టెస్ట్ లకు పంపలేదు. అవి బయట నుంచి వచ్చిన పీడీఎస్ బియ్యమా లేక సీఎంఆర్ కోటా కింద భర్తీ చేసేందుకు మిల్లింగ్ చేసిన బియ్యమా అనేది తేల్చే వరకు తాము గుర్తించిన బియ్యం స్టాక్‌ను ఎక్కడికి తరలించవద్దని లోకల్ సివిల్ సప్లై అధికారులు ఆదేశాలు జారీ చేసినప్పటికీ సదరు మిల్లు యాజమాన్యం ఇదే మిల్లులో మరో చోటికి బియ్యం షిఫ్ట్ చేయటం గమనార్హం.అవి బయట నుంచి సేకరించిన పీడీఎస్ బియ్యం కాకుండా మిల్లు బియ్యమే అయితే అధికారులు చెప్పిన స్టాకును ఎందుకు తరలించారు అన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. మిల్లులో అధికారులు చెప్పిన ప్రాంతం నుంచి బియ్యం షిఫ్ట్ చేయడంపై ఉన్నతాధికారులకు సమాచారం అందటంతో అధికా రుల బందం సుమారు రెండు గంటల పాటు మిల్లులోనే ఉండి తనిఖీలు చేసి అసలు ఈ మిల్లుకు ప్రభుత్వం ఇచ్చిన ధాన్యం ఎంత..? సీఎంఆర్ కోటా భర్తీ వివరాలను, అందుకు సంబంధించిన రికార్డులను పరిశీలిం చారు. స్టాక్ ఎక్కడుందో చెప్పాలని ఏదైనా తేడా వస్తే అనుకూలంగా వ్యవహరించే పరిస్థితి ఉండదని అధికారులు మిల్లర్ కు తేల్చి చెప్పడంతో మిల్లులోనే దాచిన పీడీఎస్ బియ్యం స్టాకు డంప్ ను మిల్లరే స్వయంగా చూపించగా శాంపిల్స్ ను తీసుకున్నట్లు సమాచారం.రెండు రోజుల వ్యవధిలో అన్ని టెస్ట్ లు చేసి జేసీకి నివేదిక అందించనున్నట్లు తనిఖీ అధికారులు వెల్లడించారు.

## పేద విద్యార్థులు విద్యకు దూరం




సూర్యాపేట టౌన్ జూలై 05 మనం న్యూస్: ప్రైవేటు కళాశాలలో అధిక ఫీజులు చెల్లించలేని పేదబడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు విద్యకు దూరం అవుతున్నారని పిడిఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు పోలెబోయిన కిరణ్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర డీగ్రీ యిడెడ్ కళాశాలను ప్రభుత్వ కాలేజీగా మార్చాలని కోరుతూ నిరసన కార్యక్రమాన్ని కళాశాల ముందు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... 1971 లో ప్రారంభమైన ఎస్వీ డీగ్రీ కళాశాల 50 ఏళ్లకుపైగా అవుతు ఒదని, ఇప్పటి ప్రైవేటు విద్యా సంస్థలు నడపడం, సెల్ఫ్ ఫైనాన్స్ విధానాన్ని పెట్టడం మూలంగా పేద విద్యార్థులు ఫీజులు కట్టలేక చదువుకు దూరం అవుతున్నారని అన్నారు. ఈ కాలేజీలో విద్యన భ్యసించడానికి దూర ప్రాంతాల నుండి విద్యార్థులు ఇక్కడికి వస్తున్నారని సంబంధిత అధికారులు ఇప్పటికైన చొరువ తీసుకుని ప్రభుత్వ కళాశాలగా ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఆ సంఘం నాయకులు బట్టిపల్లి పరమేష్, వేణు, ప్రశాంత్, సిద్ధు, మహేష్, వీరు, రంజిత్, బాలు తదితరులు పాల్గోన్నారు.

## నేడు సంక్రమిత వ్యాధుల దినోత్సం

సూర్యాపేట టౌన్ జూలై 05 మనం న్యూస్: ప్రభుత్వ పశువైద్యశాలలో సంక్రమిత వ్యాధుల దినోత్సవాన్ని నేడు (గురువారం) నిర్వహిస్తున్నట్లు అసిస్టెంట్ డైరెక్టర్ ప్రాంతీయ పశు వైద్యశాల డా. పి జానయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా పశువులు, పక్షుల నుండి మానవాళికి వ్యాప్తి చెందే వ్యాధులను జూనొటిక్ వ్యాధులంటారని, తెలుగులో సంక్ర మిత వ్యాధు లు అంటారని, దీనిపై కుక్కలు, పక్షుల, ఇతర సాధు జంతువుల యజమానులకు అవగాహన కార్యక్రమాన్ని ఉదయం 09 గం. నుండి మద్యాహ్నం 01 వరకు నిర్వహిస్తున్నట్లు పేర్కోన్నారు.

## ఆర్థిక సాయం అందజేత



తిరుమలగిరి జూలై 05 మనం న్యూస్: పట్టణ వాస్తవ్యులు ఎంకోజు యాకాచారి క్యాన్సర్‌తో బాధపడుతూ మృతిచెందారు. మృతుని కుటుంబానికి విశ్వకర్మ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు మారోజు సోమచారి బుధవారం రూ. 7వేలను ఆర్థిక సాయంగా అందజేశారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి పిల్లల చదువులకు తమ వంతు సాయం చేస్తామని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాళ్లబండి సదానందం చారి, లింగా చారి, వెంకన్నచారి, ఉపేంద్ర చారి, రమేష్‌చారి, చంద్రశేఖర్, మురళీ, వెంకటేష్, రాముచారిలు తదితరులు పాల్గోన్నారు.

## ఈటలను కలిసిన బిజెపి నాయకులు



తిరుమలగిరి జూలై 05 మనం న్యూస్: బాజాపా ఎన్నికల నిర్వహణ చైర్మన్‌గా నియమితుడైన హుజూరబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేంద్రను ఆ పార్టీ నాయకులు బుధవారం హైదారాబాద్‌లో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈటెలను కలిసిన వారిలో ఆ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ కడియం రామచంద్రయ్య, బాజాపా జిల్లా అధ్యక్షుడు భాగ్యరెడ్డి, యశ్వంత్, కళ్యాణ్‌చంద్ర, శ్రీనివాస్‌రెడ్డి, మహీంధర్ తదితరులు పాల్గోన్నారు.

# అవకాశం ఇవ్వండి అభివృద్ధికి కృషి చేస్తా

- ఎమ్మెల్యే గొంగిడి సునీత

గుండాల, జూలై 5(మనం న్యూస్) : ఆలేరు నియోజకవర్గ ప్రజలు ఆశీర్వదించి మరోసారి అవకాశం ఇస్తే మరింత అభివద్ధికి కషి చేస్తానని ప్రభుత్వ విప్పు ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్రెడ్డి అన్నారు బుధవారం రోజున మండలంలోని వంగాల గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనం ప్రారంభం గుర్జుబావి పాచిర్ల గ్రామాలలో గ్రామ పంచాయతీ భవనాలకు శంకుస్థాపన అంబాల గ్రామంలో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ హాల్ను ప్రారంభించారు అనంతరం మాట్లాడుతూ ప్రజలు ఆశీర్వదించి రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిపించారని ముఖ్యమంత్రి కేసీఆర్ అండదండలతో గ్రామాలలో సిసి రోడ్లు డంపింగ్ యార్డులు త్రాగునీరు స్మశానవాటికలు నర్సరీలు పల్లె ప్రకతి వనాలతో గ్రామాలు పచ్చగా ఉన్నాయని మరోసారి ప్రజలు ఆశీర్వదించి అవకాశం ఇస్తే మరింత అభివద్ధి పరుస్తానని తెలిపారు తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి కేసీఆర్ దూర దష్టి ద్వారా సంపన్న రాష్ట్రంగా ఏర్పడిందని గోదావరి జలాలతో రైతులకు సాగునీరు అందిస్తూ వరి సాగులో రైతులు దేశానికే అన్నం పెట్టే స్థాయికి ఎదిగారని అన్నారు ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రాంతం వెనుకబడి ఉండేదని ప్రత్యేక రాష్ట్రంలో 24 గంటల కరెంటు త్రాగునీరు సబ్బండ వర్గాల ప్రజలకు అనేక సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరేలా చేశారని అన్నారు కల్లబొల్లి మాటలతో ప్రతిపక్షాలు ప్రజల దగ్గరకు వచ్చి ఓటు అడిగే హక్కు లేదని వారిని ప్రజలు నమ్మితే రాష్ట్రాన్ని అధోగతి పాలు చేస్తారని ఆరోపించారు రాష్ట్రంలో ప్రజలు సంతోషంగా ఉండాలంటే టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తేవాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ తాండ్ర అమరావతి శోభన్ జడ్పిటిసి గోల్కొండ లక్ష్మీ రాములు జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యుడు ఎండి ఖలీల్ వైస్ ఎంపీపీ మహేందర్ ఎంపీటీసీ కోరని నరేష్ సర్పంచులు పాల అబ్బులు పందుల రేఖ బాసిరెడ్డి మార్కెట్ వైస్ చైర్మన్ మూగల శ్రీనివాస్ మాజీ జెడ్పిటిసి మందడి రామకష్ణారెడ్డి మాజీ ఎంపీపీ సంఘ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం ఇస్తే బరిలో ఉంటా



హాలియా, జూలై 5(మనం న్యూస్): తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించి రాష్ట్ర సాధనకై ఉద్యమించిన తనకు రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా ముఖ్యమంత్రి కేసీఆర్ అవకాశం కల్పిస్తే బరిలో దిగేందుకు సిద్ధంగా ఉన్నామని చింతల వెంకటేశ్వర్లు యాదవ్ అన్నారు. బుధవారం హాలియాలోని విశ్రాంత ఉద్యోగుల భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నాగార్జున సాగర్ నియోజకవర్గంలో వివిధ మండలాలలో ఉపాధ్యాయుడిగా పనిచేసే సమయంలో తెలంగాణ ఏర్పాటుకు చేపట్టిన ఉద్యమంలో తమ వంతు పాత్ర చేపట్టినట్లు చింతల వెంకటేశ్వర్లు యాదవ్ చెప్పారు. చదువుకున్న రోజుల్లో కూడా తెలంగాణ ఏర్పాటుకు సాధనలో చేపట్టిన పలు ఉద్యమాల్లో పాల్గొన్నట్లు తెలిపారు. అనంతరం ఉపాధ్యాయ వత్తి చేపట్టిన తర్వాత 2002 నుంచి తెలంగాణ రాష్ట్రం కోసం చేసిన అనేక ఉద్యమాలలో కీలకంగా పనిచేసినట్లు చెప్పారు. ఇప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ 2002లో సాగు నీటి కోసం చేపట్టిన పాదయాత్రలో హాలియా నుంచి సాగర్ వరకు కెసిఆర్ పాదయాత్రలో పాల్గొన్నట్లు గుర్తు చేశారు. 2010 నుంచి జరిగిన సకలజనుల సమ్మెలో సాగర్ నియోజకవర్గం రాజకీయ జేఏసీ చైర్మన్గా పనిచేసి తెలంగాణ సాధనలో తన వంతు పాత్ర పోషించినట్లు చెప్పారు.2021 లో జరిగిన ఉప ఎన్నికల్లో కూడా పార్టీ అధిష్టానం నుంచి తనకు పిలుపు వచ్చినప్పటికీ అప్పుడున్న పరిస్థితుల్లో తాను ముందుకు రాలేకపోయినట్లు తెలిపారు. ప్రస్తుతం ఉపాధ్యాయ వత్తిలో కొనసాగుతున్నప్పటికీ అధిష్టానం ఆదేశిస్తే ఉపాధ్యాయ వత్తికి రాజీనామా చేసి పార్టీ అభ్యర్థిగా రానున్న ఎన్నికల్లో బరిలోకి దిగేందుకు తాను సిద్ధంగా ఉన్నట్లు ఆయన చెప్పారు. ఈ ప్రాంత వాసిగా అన్ని మండలాలపై రాజకీయంగా మంచి పట్టు సాధించి నట్లు అందు వలన రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తన అభ్యర్థిత్వాన్ని కూడా అధిష్టానం దష్టిలో పెట్టుకొని అవకాశం కల్పించాలని ఈ సందర్భంగా కోరారు. అలుగుల చిన్న వెంకటరెడ్డి ఆర్వనబోయిన వెంకన్న గోవిందు చిలకల కాశి పంగ గోవిందు కష్ణారెడ్డి కామసాని శేఖర్ రెడ్డి పంగ శీను గుండె బోయిన నరేష్ కనకరాజు బ్రహ్మం బోలెపల్లి నరేష్ నాగరాజు కోటేష్ హరీష్ పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవు

- కల్తీ విత్తనాలు అమ్ముతున్న 7 దుకాణాలు సీజ్

గరిడేపల్లి, జూలై 5,మనం న్యూస్: మండల పరిధిలోని గడ్డిపల్లి గ్రామంలో విత్తనాల తయారీ కేంద్రాలపై బుధవారం వ్యవసాయ శాఖ, పోలీసు శాఖ అధికారులు సంయుక్తంగా కలిసి దాడులు నిర్వహించారు. ఈ దాడులలో కల్తీవిత్తనాలు, నాణ్యత లేని విత్తనాలు అమ్ముతున్న 7 దుఖాణాలను గుర్తించి సంబంధిత యాజమానులపై కేసు నమోదు చేసి అట్టి దుఖాణాలను సీజ్ చేశారు. ఈ సందర్భంగా హుజూర్‌నగర్ సీఐ రామలింగారెడ్డి, వ్యవసాయ శాఖ ఏడీ రామారావునాయక్‌లు మాట్లాడుతూ.... నకిలీవిత్తనాలు అమ్మేవారిపై కఠిన చర్యలు తీసుకుం టామని అమసరమైతే పీడీ యాక్ట్ అమలు చేస్తామని హెచ్చరించారు. విత్తనాల తయారీ కేంద్రాలకు తప్పనిసరిగా అనుమతులు ఉండాలని, ప్రభుత్వం సర్టిఫైడ్ చేసిన విత్తనాలనే అమ్మాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ సంధ్యారాణి, మండల వ్యవసాయ అధికారి ప్రీతంకుమార్, ఎస్ఐ వెంకట్‌రెడ్డి, ఏఈవోలు పాల్గొన్నారు.



## ప్రైవేట్ స్కూళ్ల ఫీజులను నియంత్రించాలి..!

- డీఈవో భిక్షపతికి వినతి




మిర్యాలగూడ, జులై 5 (మనం న్యూస్) : ప్రభుత్వ స్కూళ్ల లో వసతుల కల్పనతో పాటు ప్రైవేట్ స్కూళ్ల ఫీజులను నియంత్రించాలని కోరుతూ బుధవారం టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో డీఈవో భిక్షపతికి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మచ్చ సైదులు మాట్లాడారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ స్కూళ్లకు పాఠ్యపుస్తకాలు,నోట్ బుక్స్ యూనిఫామ్స్ తక్షణమే సరఫరా చేయాలని కోరారు. అడ్డగోలుగా ఫీజులు వసూలు చేసే ప్రైవేట్ స్కూళ్ల పర్మిషన్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి సతీష్ సందీప్, ఆర్ రమేష్ నాయక్, నూకపంగు కాశయ్య, శోభన్, అనుముల సైదులు,చిలకల వెంకన్న తదితరులు ఉన్నారు.

## మెడికల్ దుకాణం ప్రారంభం



తిరుమలగిరి జూలై 05 మనం న్యూస్: మండల పరిధిలోని తాటిపాముల గ్రామంలో రమేష్ ఏర్పాటు చేసిన నూతన మెడికల్ దుకాణాన్ని బుధవారం స్థానిక సర్పంచ్ ఎర్ర శోభ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి కొర్ర ప్రవీణ్, అంజయ్య, శ్రీనివాస్, దయాయాదవ్, లింగయ్య, ఉపేందర్, తదితరులు పాల్గోన్నారు.

## అప్పిరెడ్డి చేసిన కృషి మరువలేనిది



సూర్యాపేట టౌన్ జూలై 05 మనం న్యూస్: సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు చల్లా అప్పిరెడ్డి అకాల మరణం కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటని, ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. బుధవారం అనారోగ్యంతో బాదపడు తు మృతి చెందిన అప్పిరెడ్డి మృతి చెందటంతో ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి పార్టీ పతాకం, పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... వీర తెలంగాణ విప్లవ పోరాటంలో ఆయన పాత్ర ఎంతో కీలకమైందన్నారు. అదే విధంగా యుటి ఎఫ్ నాయకుడిగా పనిచేసి ఆ సంఘం విస్తరణకోసం ఆయన చేసిన కృషి మరువలేదన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు మల్లు నాగార్జునరెడ్డి, వెంకటేశ్వర్లు, గోవింద్, వెంకట్రామ్ రెడ్డి తదితరులు పాల్గోన్నారు.

## పార్థివదేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే నోముల భగత్



అనుముల, జూలై 5(మనం న్యూస్): అనుముల మండలం, మదారి గూడెం గ్రామానికి చెందిన (కుందారపు వెంకటేశ్వర్లు ఎమ్మెల్యే ఆఫీస్ సిస్టమ్ ఆపరేటర్) మాతృమూర్తి కుందారపు పార్వత మ్మ గారు అనారోగ్యం కారణంగా మరణించడం వలన వారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబాన్ని నాగార్జున సాగర్ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్ పరామర్శిం చారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర నాయకులు సాదం సంపత్ కుమార్ మండల పార్టీ అధ్యక్షుడు కూరాకుల వెంకటేశ్వర్లు, మండల ప్రధాన కార్యదర్శి యనమల సత్యం, స్థానిక సర్పంచ్ కుందారపు సైదులు, మార్కెట్ డైరెక్టర్లు పోశం శ్రీనివాస్ గౌడ్, పాదిల్ల శ్రీను,పేరూరు సర్పంచ్ నాగరాజు, దేవస్థానం చైర్మన్ రాయనబోయినా రామలింగయ్య,గ్రామ శాఖ అధ్యక్షుడు బొమ్ము సైదులు,రావుల పాటి వెంకయ్య,రామావత్ మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## ఒంటెద్దు శ్రీనివాస్ రెడ్డి మృతి బాధాకరం



పెద్దఅడిశర్లపల్లి జులై 05(మనం న్యూస్) : పిఏపల్లి మండలం కోదండపురం గ్రామానికి చెందిన వంటెద్దు శ్రీనివాస్ రెడ్డి మతి బాధాకరం అని దేవరకొండ శాసన సభ్యులు,బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.బుధవారం పిఏపల్లి మండలం కోదండపురం గ్రామంలో శ్రీనివాస్ రెడ్డి మృతదేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులను ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ వారిలో మనో ధైర్యాన్ని నింపారు. శ్రీనివాస్ రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఆయన వెంట ఎంపీపీ వంగల ప్రతాప్ రెడ్డి, పిఏ,సీఎస్ చైర్మన్ వెల్లుగురి వల్లపు రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ముచ్చర్ల ఏడు కొండలు, శీలం శేఖర్ రెడ్డి,ఎర్ర యాదగిరి,బురం గురవయ్య, రమావత్ జగన్, బొడ్డుపల్లి కష్ణ,అంజి రెడ్డి,శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## సాయిబాబా పూజలో కాంగ్రెస్ నాయకులు జైవీర్‌రెడ్డి



హాలియా, జూలై 5(మనం న్యూస్): పట్టణంలోని సాయిబాబా దేవాలయం కమిటీ ప్రత్యేక ఆహ్వానం మేరకు బుధవారం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కుందూరు జైవీర్ రెడ్డి పూజలో పాల్గొన్నారు. ఆలయ పూజారి ప్రత్యేక పూజలు చేయడం జరిగినది, తదనంతరం కమిటీ చైర్మన్ తేలుప్రోలు శేఖర్, కమిటీ సభ్యులు కుందూరు జైవీర్ రెడ్డిని శాలువాతో సత్కరించడం జరిగినది.

## తెలంగాణాలో బీజేపీ గెలుపే లక్ష్యం

- జులై 8న వరంగల్‌లో మోదీ సభ..
- బీజేపీ మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామక్రిష్ణారెడ్డి



పెద్దపల్లి, జులై 05, (మనం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ గెలుపే అంతిమ లక్ష్యంగా పార్టీ కార్యకర్తలందరూ సైనికులవలే పనిచేయాలని బీజేపీ మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామక్రిష్ణారెడ్డి అన్నారు. ఆయన నివాసంలో బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాజీపేటలో రైల్వేకోచ్ ఫ్యాక్టరీ శంకుస్థాపనకు ఈనెల 8న ప్రధాని నరేంద్రమోదీ సభకు అధిక సంఖ్యలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నాలన్నారు. సామాజిక సమీకరణల్లో భాగంగా బీజేపీ నూతన అధ్యక్షుడిగా కిషన్‌రెడ్డి, రాష్ట్ర ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్‌గా ఈటెల రాజేందర్ నియామకం జరిగిందన్నారు. వీరి ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలందరూ పని చేయాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పార్టీ చేతిలో తెలంగాణ ప్రజానికం చిక్కుకొని విలవిల్లాడుతున్నారని విమర్శించారు. దేశంలో కాంగ్రెస్‌పార్టీ నిర్వకం వలన రోజుకో కుంపటి రగులుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈరెండు పార్టీలతో ప్రజలకు ఉపయోగమేమి లేదని ఏమి లేదని వివరించారు. భారత దేశ ప్రధాని నరేంద్రమోదీ పరి పాలన తీరును ప్రపంచదేశాలు హర్షిస్తున్నాయని ఆనందం వ్యక్తం చేశారు. రాబోయే ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలోని 13అసెంబ్లీ స్థానాలను కైవసం చేసుకునే విధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణాలో గెలుపే అంతిమ లక్ష్యంగా ఎన్నికలకు సిద్ధమవుతున్నట్లు పేర్కొన్నారు. పూర్వ అధ్యక్షుడితో కలిసి పార్టీ అభివృద్ధి కోసం పనిచేస్తామని వెల్లడించారు. ఈసమావేశంలో మాజీ ఎమ్మెల్యే కాశిపేట లింగయ్య, మాజీ జిల్లా అధ్యక్షులు మీస అర్జున్‌రావు, నాయకులు కౌశిక్ హరి,కర్రె సంజీవరెడ్డి, కాసర్ల జనార్ధన్ రెడ్డి, ఠాకూర్ రాం సింగ్, పిన్నింటి రాజు, వెల్లంపల్లి శ్రీనివాసరావు, పల్లె సదానందం, పర్శ సమ్మయ్య, ఆది కేశవరావు, ఎండి ఫహీం, శ్రీనివాస్‌గౌడ్, ముస్త్యాల సంతోష్, గడ్డ వెంకటేష్, జంగ శ్రీనివాస్‌రెడ్డి, మోటం నర్సింగం,పెండ్యాల కుమార్,చాతరాజు, నరేష్, కాసంగొట్టు విజయ్, తదితరులు పాల్గొన్నారు.

## రేణికుంట ప్రమాద ఘటనలో ఇద్దరి అరెస్టు

- అక్రమ ఇసుకరవాణాదారులపై పీడీ యాక్టు అమలు
- కరీంనగర్ రూరల్ ఏసీపీ కరుణాకర్‌రావు



తిమ్మాపూర్, జులై 5 (మనం న్యూస్): డ్రైవర్ నిర్లక్ష్యం, ఫిట్ నెస్ లేని వాహనాన్ని అతివేగంగా నడిపి ముగ్గురు యువకుల మృతి కారణమైన ట్రాక్టర్ డ్రైవర్ కర్ర ఆంజ నేయులు (23), యజమాని గుంటుక మహేష్ (28)లను బుధవారం అరెస్ట్ చేసినట్లు కరీంనగర్ రూరల్ ఎసిపి కరుణాకర్‌రావు తెలిపారు. ప్రమాద ఘటన కేసు విచారణ, దర్యాప్తులో భాగంగా బుధవారం కరీంనగర్ రూరల్ ఏసిపి కరుణాకర్ రావు ఘటన స్థలాన్ని పరిశీలించిన అనంతరం తిమ్మాపూర్ సిఐ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిందితులు రవాణా శాఖ నిబంధనలకు విరుద్ధంగా ట్రాక్టర్ నడిపించడమే కాకుండా ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్నారని తెలిపారు. రాంగ్ రూట్‌లో అతి వేగంగా ట్రాక్టర్ నడిపిన కారణంగానే చిగురుమామిడి మండలం రామంచ గ్రామానికి చెందిన ఆంజనే యులు, సంపత్, అరవింద్ అనే ముగ్గురు యువకులు మృత్యు వాతపడ్డారని ఎసిపి వెల్లడించారు.

### నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు

లైసెన్స్, ఫిట్ నెస్ లేకుండా వాహనాలు నడపడం, అతివేగంతో, ట్రాఫిక్ నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడిపినట్లయితే వాహనాల డ్రైవర్లతో పాటు యజమానులపైనా కఠిన చర్యలు తీసుకోనున్నట్లు ఎసిపి కరుణాకర్‌రావు హెచ్చరించారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన వారిపై కేసులు నమోదు చేసి వాహనాలు సీజ్ చేయనున్నట్లు తెలిపారు. అలాగే ఇసుక అక్రమ రవాణాకు పాల్పడే వారిపై పిడియాక్టుకు అమలు చేయనున్నట్లు తెలిపారు. ఇసుక అక్రమ రవాణాకు పాల్పడుతూ మూడుసార్లు పట్టుబడిన వారిపై సస్పెక్ట్ షీట్లు తెరుస్తామని, ఆరునెలల వ్యవధిలో మూడు సార్లు పట్టుబడితే పిడియాక్టును అమలు చేస్తామని చెప్పారు. పిడియాక్టు అమలైట్లయితే ఇసుక అక్రమ రవాణాదారులు ఒకసంవత్సరం పాటు జైళ్ళో ఉండాల్సి వస్తుందని పేర్కొన్నారు.

### అక్రమ రవాణాను అడ్డుకునేందుకు ముందుకు రావాలి

జిల్లాల సరిహద్దుల్లోని ప్రాంతాల పరీవాహక ప్రాంతాల నుండి గానీ, అక్రమంగా నిల్వఉంచిన డంప్‌లద్వారా గానీ ఇసుక అక్రమ రవాణాకు పాల్పడే వారిని అడ్డుకునేందుకు ప్రజలు ముందుకు రావాలని ఎసిపి కరుణాకర్‌రావు పిలుపునిచ్చారు. భవిష్యత్ లో ఎదురయ్యే దుర్భర పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఇసుకరవాణాను అడ్డుకోవాలన్నారు. ఇసుక అక్రమ రవాణాను అడ్డుకునే వారికి ప్రోత్సాహకాలను అందజేస్తామని ప్రకటించారు. ఈ సమావేశంలో తిమ్మాపూర్ సిఐ ఇంద్రసేనారెడ్డి, ఎల్ఎండి ఎస్ఐ ప్రమోద్ రెడ్డితో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభం



ఇల్లంతకుంట, జులై 5 (మనం న్యూస్): రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం పెద్దలింగాపూర్‌లో 2లక్షల 54వేల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్ ఫారాన్ని సెస్ డైరెక్టర్ మల్లుగారి రవీందర్ రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈకార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ మాతిరెడ్డి మంజుల కిషన్ రెడ్డి, రైతులు, విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## పల్లవిలో ప్రభుత్వ నిబంధనలకు

# విరుద్ధంగా విక్రయిస్తున్న పాఠ్యపుస్తకాలు








- పట్టుకున్న ఏబీవీపీ నేతలు
- పట్టించుకోని అధికారులు
- మద్దతుగా నిలుస్తున్న సీఆర్‌పీలు, విద్యాధికారులు
- విద్యార్థుల జీవితాలతో చలగాటం
- అదనపు కలెక్టర్‌కు ఫిర్యాదు

పెద్దపల్లి, జులై 05, (మనం ప్రతినిధి): సీఆర్‌పీలు, విద్యాధికారుల అండదండలతో పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని పల్లవి మోడల్ పాఠశాలలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అధిక ధరలకు పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు విక్రయిస్తున్నా అధికారులు చూసిచూడనట్లు వ్యవహరించడం ఏమిటని ఏబీవీపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధిక ధరలకు పాఠ్యపుస్తకాలు, యూనిఫాంల పేరుతో తల్లిదండ్రులు, విద్యా ర్థులను తీవ్ర ఇబ్బందులకు గరిచేస్తున్నారని స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ అజయ్ ఆవేధన వ్యక్తం చేశారు. ఈసందర్బంగా అజయ్ మాట్లాడుతూ ధనార్జనే ధ్యేయంగా పాఠశాల యాజమాన్యం స్థాయికి మించి బ్యాగుల బరువులు, ఎంఆర్‌పీ కంటే అధనంగా పాఠ్య పుస్తకాలు, యూనిఫాంలు విక్రయిస్తున్నారని మండల విద్యాధికారి ధృష్టికి తీసు కెళ్లినా సరైన స్పందన లేదని, పాఠశాల గదిని సీజ్ చేయడానికి వచ్చిన సీఆర్పీలు పాఠశాలకు మద్దతుగా నిలిచారని అభ్యంతరం వ్యక్తం చేశారు. అనుమతి ఉన్నచోట కాకుండా మరోచోట తరగతుల నిర్వహి స్తున్నారని తెలిపారు. సీబీఎస్ పేరుతో అధిక ఫీజులు వసూలు చేస్తూ లక్షలాధి రూపాయలు సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపించారు. పాఠశాలల భవనాలకు ఫైర్ సేఫ్టీ, వెంటిలేటర్ సరిగా లేక విద్యార్థుల జీవితాలతో చెలగాట మాడుతున్నా పాఠశాల గుర్తింపు తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో మరింత ఆందోళన కార్య క్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ప్రభుత్వ నిబంధనలకు విరు ద్ధంగా విక్రయిస్తున్న పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలను ఏబీవీపీ నేతలు బుధవారం పట్టుకున్నారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ వి.లక్ష్మీనారాయణకు ఫిర్యాదు చేశారు. ఈకార్యక్రమంలో నాయకులు జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వేల్పుల నాగచంద్ర, కీసరి మనీష, జిల్లా హాస్టల్స్ కన్వీనర్ రాసూరి ప్రవీణ్, నాయకులు సందనవేన ఓమేష్, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

## సాగునీరు అందించడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం విఫలం

- ప్రాజెక్టుల పేరుతో ఆర్బాటాలు... సాగునీరు అందక రైతన్న కష్టాలు
- హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి



చిగురుమామిడి, జులై 05, (మనం న్యూస్): బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రాజెక్టుల పేరుతో ఆర్బాటాలు చేయడం తప్ప, రైతన్నకు సాగునీరు అందించడంలో విఫలమైందని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి అన్నారు. పల్లె పల్లెకు ప్రవీణ్ అన్న గడప గడప కు కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా ప్రవీణ్ రెడ్డి బుధవారం చిగురుమామిడి మండలం గాగిరెడ్డి పల్లెలో పర్యటించారు. ప్రవీణ్ రెడ్డికి గ్రామస్తులు, మహిళలు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. తొలుత ప్రవీణ్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఇంటింటా తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన తరవాత నెరవేర్చ బోయే హామీలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాజెక్టుల పేరు చెప్పి గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వం రైతన్నకు సాగునీరు అందించడం లేదన్నారు. మాయ మాటలు చెప్పి, మోస పూరిత వాగ్దానాలు చేసి తెలంగాణ రాష్ట్రం లో అధికారం లోకి వచ్చిన బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ ప్రజానికాన్ని మోసం చేసిందని అన్నారు. ఇంటికో ఉద్యోగం ఇస్తామని చెప్పి కనీసం ఊరికో ఉద్యోగం కూడా ఇవ్వ లేక పోయిందని అన్నారు. పేదలకు డబుల్ బెడ్ రూం ఇస్తామని చెప్పి ఊరికి ఒక ఇల్లు కూడా కట్టివ్వ లేదని అన్నారు. తాను ఎమ్మెల్యేగా ఉన్నపుడు కాంగ్రెస్ పార్టీ హయాంలో అర్హులైన పేదలందరికీ ఎలాంటి పైరవీలు లేకుండా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశామన్నారు. అలాగే అర్హులైన పేదలందరికీ కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలు అందించిందన్నారు. ప్రస్తుతం తెలంగాణలో అధికారం లో ఉన్న బీఆర్ఎస్ పార్టీ కనీసం అర్హులైన వారికి రేషన్ కార్డులు, పించన్లు అందించడం లో విఫలం అయిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, బీడీ వర్కర్లు, ఒంటరి మహిళలు, కల్లుగీత కార్మికులు, చేనేత కార్మికులు ఎయిడ్స్ బాధితులు, డయాలసిస్ పేషంట్లకు రూ.4 వేల పింఛను ఇవ్వడం జరుగుతుందన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్ రెడ్డితో పాటుగా జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చిట్టి మల్ల రవీందర్, అధికార ప్రతినిదులు ఐరెడ్డి సత్య నారాయణ రెడ్డి, దాసరి ప్రవీణ్ కుమార్ నేత, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంది తిరుపతి రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు నరాల రాజయ్య, జిల్లా యూత్ కాంగ్రెస్ సెక్రటరీ బోయిని నరేష్, కిసాన్ సెల్ అధ్యక్షులు కాంతాల మహిపాల్ రెడ్డి, మైనార్టీ సెల్ అధ్యక్షులు శాబొద్దిన్, మహిళా నాయకురాలు ఓరుగంటి భారతి దేవి, సోషల్ మీడియా కన్వీనర్ బోయిని వేణు, సీనియర్ నాయకులు మాజీ వైస్ ఎంపిపి బుర్ర శివ లీల, మాజీ ఎంపిటిసి ప్రభాకర్ రెడ్డి, పూల లచ్చిరెడ్డి,టాకూర్ నరేందర్ సింగ్, కల్వల చంద్రా రెడ్డి, బొమ్మగాని పరశు రాములు, మాజీ సర్పంచ్ మొండయ్య ,అందె మేకల పరశు రాములు, గుజ్జుల తిరుమల్ రెడ్డి, ఎల్లయ్య, మాధవ్ రెడ్డి, లక్ష్మి, రేకొండ, బొమ్మ గానీ వెంకటేష్ , బుర్ర పరశు రాములు, అందే ప్రభాకర్, మంద లక్ష్మన్ , గ్రామ శాఖ అధ్యక్షులు గాదె పాక సునీల్, చిగురుమామిడి గ్రామ శాఖ అధ్యక్షులు కవ్వంపల్లి సంజీవ్ కుమార్, కొండాపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు వడియాల సుధాకర్ రెడ్డి, ఇందుర్తి గ్రామ శాఖ అధ్యక్షులు చింత పూల నరేందర్, సుందర గిరి గ్రామ శాఖ అధ్యక్షులు లక్ష్మణ్, బండ సంపత్, కాటం రత్నాకర్ రెడ్డి, సంపత్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు రెడ్డి యాదగిరి, గట్టు ప్రశాంత్, మిట్టపల్లి ఆదర్శ్, వడియాల్ సంతోష్ రెడ్డి, అందే సురేష్, కాత తిరుపతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## గుడుంబా రహితమా..? అదెక్కడా..?

- జిల్లాలో గుట్టుగా గుడుంబా దందా
- దండేపల్లి మండలం లింగాపూర్ కేంద్రంగా గుడుంబా విక్రయాలు

మంచిర్యాల, జులై 5 (మనం న్యూస్): మంచిర్యాల జిల్లాలోని గ్రామాల్లో పూర్తిస్థాయిలో గుడుంబా నిర్మూలన చేశామని అధికారులు గొప్పలు చెప్పుకోవడం ఉత్తదేనని తేలిపోయింది. నల్ల బెల్లం విక్రయాలను పూర్తిస్థాయిలో కట్టడి చేసిన అధికారులు, గుడుంబా తయారీ, విక్రయాలను అరికట్టడంలో విఫలమయ్యారనే విమర్శలు వినిపిస్తున్నాయి. జిల్లాలోని దండేపల్లి మండలం లింగాపూర్ కేంద్రంగా జోరుగా గుడుంబా విక్రయాలను జరుగుతున్నట్లు సమాచారం. గతంలో గుడుంబా కాచి విక్రయించే వారిలోని పేదలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం వారికి ఉపాధి కల్పించేందుకు రెండు లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసింది. కొందరికి గొర్రెలను, మరికొందరికి ఇతర వ్యాపారాలు చేసుకొవడానికి సహాయం అందించారు. అయితే అర్థిక సహాయం అందించడంలో అధికారులు చేతివాటం ప్రదర్శించారని, అవసరం లేకున్నా కొందరికి గొర్రెలను అంటగట్టారనే విమర్శలు ఉన్నాయి. ఈ నేపధ్యంలో చేతిలో పని లేక, కొత్త పని అచ్చిరాక మళ్ళీ గుడుంబా తయారీని ఎంచుకున్నట్లు తెలిసింది.

### హోల్ సేల్‌గా కొని రిటైల్ గా అమ్మకాలు

లింగాపూర్ గ్రామంలోని పలువురు గుడుంబా వ్యాపారులు పెద్ద ఎత్తున గుడుంబా కాచి హోల్ సేల్ ధరలకు విక్రయిస్తుండగా మండలంలోని ధర్మారావుపేట, ద్వారక, దమ్మన్నపేట, మాదాపురం, కాసిపేట, కొండాపూర్‌లో గుడుంబా విక్రయిస్తున్నట్లు తెలుస్తోంది. సీసాకు 120 రూపాయలు, నీళ్లు కలిపితే 100 రూపాయల చొప్పున విక్రయిస్తున్నట్లు సమాచారం. అదే విధంగా లింగాపూర్‌లో హోల్ సేల్ గా 80 రూపాయలకు ఒక సీసాను విక్రయిస్తున్నారట? అదే ఏరియాకు చెందిన ఇద్దరు వ్యక్తులు గోదావరి దాటిపోయి జగిత్యాల జిల్లా ధర్మపురి మండలంలోని లక్ష్మీకాంతపూర్‌లో గుడంబాను విక్రయిస్తున్నట్లు తెలుస్తోంది.



### కలిసిసొస్తున్న ఖాకీల సహాయం

దండేపల్లి మండలం లింగాపూర్‌లో గుడుంబా తయారీదారులకు పలువురు ఖాకీలు సహాయం చేస్తున్నట్లు వినికిడి. నెల నెలా మామూలు తీసుకొని సహకరిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. లక్షెట్టిపేట ఆబ్కారి శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించకపోవడం కొంతమంది కిందిస్థాయి సిబ్బంది గుడుంబా తనిఖీలకు వెళ్లే ముందు విక్రయదారులకు సమాచారాన్ని చేరవేయడంతో వారు జాగ్రత్తప డుతున్నారన్న ఆరోపణలున్నాయి. ఇలా అందరి సహకారంతో గుడుంబా వ్యాపారం విక్రయదారులకు మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లుతోంది. ఒకరైతే లింగాపూర్ గ్రామంలోని కుంట సమీపంలో, అలాగే అడవి ప్రాంతాల్లో కుండలను పాతిపెట్టి అడ్డాగా తయారు చేసినట్లు సమాచారం. గుడుంబా తయారుచేసి రాత్రి వేళలో జిల్లాలోని పల్లెలకు గుట్టు చప్పుడు కాకుండా ఎంచుకున్న ప్రాంతాలకు తరలి స్తున్నారు. ఇప్పటికైనా ఎక్సైజ్ ఉన్నతాధికారులు స్పందించి గుట్టుగా నడుస్తున్న గుడంబాను అరికట్టడం తో పాటు వారికి సహకరిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## రానున్నది బీఆర్ఎస్ ప్రభుత్వమే

- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రామకృష్ణారావు



మానకొండూరు, జులై 5, (మనం న్యూస్): రాబోయే ఎన్నికల్లో ప్రజాబలంతో ఘన విజయం సాధించి బిఆర్ఎస్ పార్టీ మూడవ సారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనుందని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, సుడా చైర్మన్ జివి.రామకృష్ణారావు ఆశాభావం వ్యక్తం చేశారు. మానకొండూర్ మండలం ముంజంపల్లిలో గ్రామ సర్పంచ్ రామంచ గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ పార్టీ గ్రామ ముఖ్య కార్యకర్తల సమన్వయ సమావేశంలో రామకృష్ణారావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కెసిఆర్ నేతృత్వంలో రాష్ట్రంలో అమలవుతోన్న సంక్షేమ, అభివృద్ధి పథకాల పట్ల ప్రజలు సానుకూలంగా ఉన్నారని, ఈ నేపథ్యంలో ప్రజల మద్ధతుతో బిఆర్ఎస్ వందకు పైగా సీట్లను సాధించనుందన్నారు. ముంజం పల్లి గ్రామంలోని ప్రతి ఇంటికి బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ ఫలాలు అందాయని తెలిపారు. బిఆర్ఎస్ ప్రభు త్వంతోనే సంక్షేమ, అభివృద్ధి పథకాలు పుష్కలంగా అమలవు తాయని ప్రజలు విశ్వసిస్తున్నారన్నారు. రాష్ట్రంలో ప్రత్యామ్నా యంగా ప్రకటించుకున్న బిజెపి ప్రస్తుతం కుమ్ములాటలతో రగిలి పోతోందని రామకృష్ణారావు ఎద్దేవా చేశారు. ప్రతి ఒక్క బిఆర్ఎస్ కార్యకర్త రాష్ట్రంలో అమలవుతోన్న సంక్షేమ, అభివృద్ధి ఫలాలను ప్రజలకు తెలియపరుస్తూ, పార్టీని మరింత ముందుకు తీసుకుపోవాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జెడ్పిటిసి సభ్యులు తాళ్లపల్లి శేఖర్ గౌడ్, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఎరుకల శ్రీనివాస్ గౌడ్, మండల యూత్ అధ్యక్షులు ఆడప శ్రీనివాస్, బీఆర్ఎస్వి నియోజకవర్గ ఇంచార్జ్ గుర్రం కిరణ్ గౌడ్, మైనారిటీ సెల్ అధ్యక్షులు గౌస్, బిఆర్ఎస్ మండల సోషల్ మీడియా కన్వీనర్ దయ్యాల అనిల్ గౌడ్, గ్రామ గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం అధ్యక్షులు ఎల్పుగొండ లింగయ్య, పార్టీ నాయకులు శాతరాజు యాదగిరి, నారాయణ రెడ్డి, కాసం బ్రహ్మారెడ్డి, బ్యాలెంకి మల్లేశం, అనంత రెడ్డి, కొత్తకొండ లక్ష్మణ్, ఎల్పుగొండ మొగిలి, కుక్క శ్రీనివాస్, గాజర్ల మల్లారెడ్డి, రామలక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ సోషల్ ఒలంపియాడ్‌లో పారమిత విద్యార్థుల ప్రతిభ



కరీంనగర్, జులై 5, (మనం న్యూస్): ఇటీవల ఎస్ఒఎఫ్ ఒలంపియాడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ ఒలంపియాడ్స్ పరీక్షలో స్థానిక నగరంలోని పారమిత ఉన్నత పాఠశాలలో 4 వ తరగతి చదువుతున్న విధ్యార్థులు అంతరా జ్తీయ స్థాయిలో 5వ స్థానాన్ని, జోనల్ స్థాయిలో 3 వ స్థానాన్ని కైవసం చేసుకున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్ తెలిపారు. ఈ అంతర్జాతీయ ఒలంపియాడ్స్‌లో దేశవ్యాప్తంగా 70వేల పాఠశాలలు పాల్గొనగా అందులో పారమిత పాఠశాల నుండి 4 వతరగతి చదువుతున్న మంచికట్ల వైష్ణవి, గొడిషాల వినీష జోనల్ స్థాయిలో 3 వస్థానాన్ని అంతర్జాతీయ స్థాయిలో 5 వ స్థానాన్ని కైవసం చేసుకొని వెయ్యి రూపాయల నగదు పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సంధర్భంగా అంతర్జాతీయ స్థానాన్ని కైవసం చేసుకున్న విధ్యార్థులను పారమిత పాఠశాల అధినేత డాఇ. ప్రసాదరావు ప్రత్యేకంగా అభినదించారు. డైరెక్టర్లు ప్రసూన, అనుకర్ రావు, వినోదరావు, హనుమంత రావు అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యా యులు బాలాజీ, ప్రశాంత్, సమన్వయకర్తలు, ఎస్ఒడి తిరుపతి రావు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ బోధనతో ప్రతిభావంతులుగా విద్యార్థులు

• అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్

గార్ల జులై 05(మనం న్యూస్): ఉత్తమ బోధనతో విద్యార్థులను ప్రతిభావంతులుగా తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులతో ఆదనపు కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. బుధవారం గార్లలోని బంజారా సేవాసమితి రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించి పరిశీలించారు ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ విద్యార్థుల బోధనా తరగతుల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో మాట్లాడి వారికి అందుతున్న సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. వారి ప్రతి ప్రతిభా పాటవాలను పరీక్షించి వారు చేసిన స్కిట్ లను చూసి మెచ్చుకున్నారు. మానసికంగా దృఢంగా ఉండేందుకు చదువుతోపాటు ఆటలు ఆడాలని, విద్యార్థులు ఏమేమి ఆటలు ఆడుతున్నారో అడిగి తెలుసుకుని ఇండోర్ గేమ్స్ కు సంబంధించిన ఆట వస్తువులను విద్యార్థులకు అందుబాటులో ఉంచాలని సిబ్బందితో అన్నారు. బాగా చదువుకుని ప్రయోజకులు అయి మంచి ఉద్యోగం సంపాదించెందుకు కష్టపడి చదవాలని అన్నారు.

### భోజనశాల తనిఖీ

అనంతరం భోజనశాలను తనిఖీ చేసి , మెనూ ప్రకారం అందిస్తున్న బ్రేక్ ఫాస్ట్, లంచ్ లను పరిశీలించారు. డార్మిమిటరీ లను పరిశీలించి టాయిలెట్ లను శుభ్రంగా ఉంచాలని, వర్షాకాలం దృష్ట్యా దోమతెరలను పెట్టించాలని, అవసమైన వెలుతురు ఉండేలా చూడాలని, స్టోర్ రూమ్ ను తనిఖీ చేసి వంట సామాను పెట్టేందుకు ర్యాకులను ఏర్పాటు చేయాలని 130 మంది విద్యార్థులు ఉన్న ఈ పాఠశాలలో ఎంతమంది సిబ్బంది ఉన్నారో హాజరు రిజిష్టరును పరిశీలించారు. డిజిటల్ తరగతులను పరిశీలించి ఆన్లైన్ సిలబస్ అందుబాటులో ఉందా లేదా అని అడిగి తెలుసుకున్నారు. కమ్యూనిటీ హాలును, విద్యార్థులు ఆడే ఆట స్థలాన్ని పరిశీలించారు.

### సీతంపేటలో నర్సరీ సందర్శన





అనంతరం సీతంపేట గ్రామపంచాయతీ లోని నర్సరీని సందర్శించి నిర్వహణను పరిశీలించారు. అవసరం మేరకు మొక్కలు నాటేందుకు పూల, పండ్ల మొక్కలు అందుబాటులో ఉన్నాయా లేదా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. అవెన్యూ ప్లానిటేషన్ కు మొక్కలను సిద్ధం చేయాలని అన్నారు. నర్సరీలో ఎన్ని మొక్కలు అందుబాటులో ఉన్నాయో రిజిస్టర్ తనిఖీ చేసి చూశారు. నర్సరీ యొక్క నిర్వాహణ పని తీరు బాగుందని ఈ సందర్భంగా అధికారులను అభినందించారు. ఈ సందర్శనలో ఎం.పి.డి..ఓ రవీందర్ రావు, ఎం.పి.ఓ. రజినీ, ఎ. పి.ఓ సజన్,ఇంచార్జి తహసీల్దార్ వీరన్న, బంజారా సేవాసమితి పాఠశాల ప్రిన్సిపాల్ సేనా, అకడమిక్ ఇంచార్జి రమేష్,ఉపాధ్యాయులు, వనసేవకుడు జనార్దన్,తదితరులు పాల్గొన్నారు.

## వీఆర్ఏలకిచ్చిన హామీలు నెరవేర్చాలి

• వీఆర్ఏ జేఏసీ జిల్లా జనరల్ సెక్రెటరీ దూగుంట్ల శ్రీనివాసరావు



తొర్రూరు, జూలై 05 (మనం న్యూస్): దశాబ్ది ఉత్సవాల అనంతరం వీఆర్ఏలకు ఇచ్చిన హామీలు నెరవేరుస్తానని హామీ ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వ మాటలు నిలబెట్టుకొని వీఆర్ఏ కుటుంబాలలో వెలుగులు నింపాలని వీఆర్ఏ జేఏసీ జిల్లా జనరల్ సెక్రెటరీ దూగుంట్ల శ్రీనివాసరావు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం మహబూబాబాద్ జిల్లా తొర్రూరు డివిజన్ కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో వీఆర్ఏ జేఏసీ తొర్రూరు మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో దూగుంట్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ అడగందే అమ్మయినా అన్నం పెట్టదని అంటారు కానీ మేము అడగకుండానే మాకు పేస్కేలు, వీఆర్ఏ వారసులకు ఉద్యోగాలు అర్హత కలిగిన వీఆర్ఏలకు ప్రమోషన్లు ఇస్తామని ప్రకటించిన ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు మా పాలిట దేవుడని అన్నారు. దశాబ్ది ఉత్సవాల అనంతరం మీ హామీలు అమలు చేస్తానని మాట ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మా హామీలను అమలు చేసి వీఆర్ఏ కుటుంబాలలో పండగ వాతావరణాన్ని కలగజేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో వీఆర్ఏ జేఏసీ మహబూబాబాద్ జిల్లా కన్వీనర్ కంభంపాటి సతీష్, వీఆర్ఏ జేఏసీ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు గార రత్తయ్య, వీఆర్ఏ జేఏసీ మహిళా తొర్రూరు డివిజన్ అధ్యక్షురాలు శిరీష, వీఆర్ఏలు మహబూబ్ పాషా, కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.

## సాయి మందిరానికి రూ.3,21,116 విరాళం



భద్రాచలం,జూలై 5( మనం న్యూస్): జూనియర్ కళాశాల సెంటర్లో ఉన్న శ్రీ షిరిడి సాయిబాబా వారి ఆలయానికి భారీ విరాళం అందింది. సాయిబాబా వారి ఆలయంలో శాశ్వత అన్నదానానికి కీర్తిశేషులు అబ్బినేని రామచంద్రారావు, అనసూయ జ్ఞాపకార్థం, పొట్లూరి వెంకటేశ్వర ప్రసాద్ జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులైనవడ్లమూడి సింధు, వినయ్ కుమార్ దంపతులు ఉద్యోగరీత్యా అమెరికాలో ఉంటున్న వీరు మూడు లక్షల ఇరవై ఒక్క వెయ్యి రూపాయలను ఆలయ అధ్యక్షులు తుమ్మలపల్లి సత్యనారాయణమూర్తికి అందించారు. వీరితో పాటు ఉపాధ్యక్షులు కొమ్మనాపల్లి ఆదినారాయణ ఆలయ సభ్యులు అబ్బినేని శ్రీనివాసరావు, గొర్ల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. గతంలో వీరు అందించిన 7,80,000కి గాను ఇప్పుడు ఇచ్చిన విరాళం కూడా కలిపి ప్రతి సంవత్సరం కార్తీక మాసంలో మూడవ గురువారం జరుగు అన్నదాన కార్యక్రమానికి దీనిపై వచ్చు బ్యాంకు వడ్డీని వినియోగించాలని దాతలు కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## వేల్పుల ప్రమీలా మరణం సిపిఎంకి తీరని లోటు

• సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్



మహబూబాబాద్, జూలై 05 (మనం న్యూస్) : వేల్పుల ప్రమీలా మరణం సిపిఎం పార్టీకి తీరని లోటు అని సిపిఎం జిల్లా కార్యదర్శి సాధన శ్రీనివాస్ అన్నారు. బుధవారం మహబూబాబాద్ పట్టణంలోని హనుమంతరావు నగర్ సిపిఎం పార్టీ శాఖ సభ్యురాలు వేల్పుల రమీల గుండెపోటుతో మంగళవారం రాత్రి మరణించడం జరిగింది. మరణ వార్త తెలుసుకున్న సిపిఎం పార్టీ నాయకత్వం వెళ్లి ఆమె పార్థివ దేహాన్ని సందర్శించి ముందుగా పూలమాలలు వేసి భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ సుత్తి కొడవలి నక్షత్రం జెండాను కప్పి ఘనమైన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా సాధుల శ్రీనివాస్ మాట్లాడుతూ వేల్పుల రమీల కార్మికుల కోసం కూలీల కోసం మహిళల కోసం కష్టజీవుల సమస్యల కోసం పోరాడిందని అన్నారు. అదేవిధంగా సిపిఎం పార్టీలో అంచలంచలుగా ఎదుగుతూ సిపిఎం పార్టీ పట్టణ కమిటీ సభ్యురాలుగా మహిళా సంఘం పట్టణ కార్యదర్శిగా పనిచేస్తూ ఒక మిలిటెంట్ నాయకురాలుగా ఎదిగిందని కొనియాడారు. ఆమె ఆశయాన్ని మన మందరం ముందుకు తీసుకుపోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్య క్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సూర్ణపు సోమ య్యా. ఆకుల రాజు. జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి. కుర్ర మహేష్. పట్టణ కార్యదర్శి భానోత్ సీతారాం. మహిళా సంఘం జిల్లా కార్యదర్శి గాడి పెల్లి ప్రమీల. పట్టణ నాయకత్వం అల్లి శ్రీనివాస్ రెడ్డి. చీపిరి యాకయ్య. రావుల రాజు. పాల బిందెల మల్లయ్య. కుమ్మరి కుంట్ల నాగన్న. బానోతు వెంకన్న. మహిళా సంఘం పట్టణ అధ్యక్ష కార్య దర్శులు సుర్ణపు సావిత్ర. చాగంటి భాగ్యమ్మ. శాఖ కార్యదర్శి బేతమల్ల విజయ., వీరనేని సుధాకర్., తేలూరి వీరభద్రం, పార్టీ నాయకత్వం అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నిర్దిష్టమైన కార్యాచరణతో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాలి



• అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్

మహబూబాబాద్, జూలై 05(మనం ప్రతినిధి): వర్షాభావ పరిస్థితులపై, పారిశుద్ధ్యంపై పట్టణ ప్రాంతాల్లో సురక్షిత పనులను ముందస్తు చర్యలు చేపట్టి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా నిర్దిష్టమైన కార్యాచరణతో అభివృద్ధి పనులను చేపట్టాలని అదనపు కలెక్టర్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని చాంబర్ లో మహబూబాబాద్, తొర్రూరు, మరిపెడ, డోర్నకల్ మునిసిపల్ కమిషనర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మునిసిపాలిటీ లలో పారిశుద్ధ్యం పై ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారని అధికారులను అడిగి తెలుసుకున్నారు. వర్షాభావ పరిస్థితులు నెల కొన్నాయని, మునిసిపాలిటీ లలో శిథిలావస్థలో ఉన్న ఇళ్లకు నోటీసులు ఇచ్చి సురక్షిత ప్రాంతాలకు మారే విధంగా చూడాలని, వాటర్ ట్యాంకుల ద్వారా సరఫరా అవుతున్న త్రాగునీరు కలుషితం కాకుండా క్లోరినేషన్ వంటి పనులను ముందు జాగ్రత్తగా చేపట్టాలన్నారు. నీరు నిల్వ ప్రాంతాలను గుర్తించి శుభ్రతకు తగు చర్యలు తీసుకోవాలని, మెయిన్ రోడ్ల నుండి వార్డు రోడ్లలో నీరు చేరకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సానిటేషన్ పనులను ముమ్మరంగా చేపట్టాలని, పారిశుద్ధ్య కార్మికులకు రెయిన్ కోట్, క్యాపులను పంపిణీ చేయాలని, దోమలు ప్రబలకుండా ఫాగింగ్ చేయాలని, నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్నప్రాంతాలలో డ్రెయిన్స్ ద్వారా లోతట్టు ప్రాంతాలకు మళ్లించాలని, హాస్టళ్లలో చెత్తసేకర ణకు డస్ట్ బిన్ లను ఏర్పాటు చేయాలని స్వచ్ఛ భారత్ మిషన్ లో చేపట్టి పూర్తి చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ఒకే చోట తెలిపే విధంగా ఒక బుక్లెట్ తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. మునిసి పాలి టీలలో హరిత హారం లో భాగంగా మొక్కలు నాటేందుకు అనువైన స్థలా లను గుర్తించి గుంతలను తీసి మొక్కలు నాటేందుకు సిద్ధం చేయాలని అందుబాటులో ఉన్న నర్సరీలలో మొక్కలను తయారు చేసి పెట్టు కోవాలని అన్నారు. పట్టణ ప్రకృతి వనాలలో నర్సరీలు తయా రు చేసేం దుకు మొక్కలు సిద్ధం చేయాలని అన్నారు. ప్రభుత్వ స్థలాల్లో తెలంగాణ క్రీడా ప్రాంగణాలకు స్థలాన్ని గుర్తించి వాటి చుట్టూ ప్లానిటేషన్ చూపిం చాలని, ధోబీ ఘాట్ల స్థలాలను ఎంపిక చేయాలని, లైబ్రెరీ రీడింగ్ రూంలను, వారాంతపు సంతకు స్థలాలను గుర్తించాలన్నారు. పట్ట ణాల లో షాపింగ్ కాంప్లెక్స్, అపార్టుమెంట్లలో, సూపర్ మార్కెట్ లలో, సినిమా హాళ్లలో భద్రతా చర్యలు చేపట్టే విధంగా తనిఖీలు నిర్వహిం చాలని, పట్టణాలలో బిఆర్ఎస్కు ధరఖాస్తు చేసుకున్నవారు, అక్రమంగా నిర్మిం చిన కట్టడాలను తనిఖీ చేసి నివేదికలను అందజేయాలన్నారు.ఈ సమావేశంలో మునిసిపల్ కమిషనర్లు కె.ప్రసన్నారాణి, కుమార్,రాజు, డి.ఈ ఉపేందర్, ఏ ఈ లు టౌన్ ప్లానింగ్ అధికారి నవీన్, సివిల్ ఇంజనీరింగ్ అధికారులు,సానిటేషన్ ఇన్స్పెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

## అనాధ పిల్లలు, విద్యార్థులతో రావుల రవిచందర్ రెడ్డి జన్మదిన వేడుకలు



కేసముద్రం, జూలై 5 (మనం న్యూస్): బుధవారం తాళ్లపూసపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో లయన్స్ క్లబ్, రెడ్ క్రాస్ సంస్థ ఏర్పాటుచేసిన జన్మదిన వేడుకలలో రావుల రవిచందర్ రెడ్డి, ఆయన సతీమణి సర్పంచ్ రావుల విజిత రెడ్డి పర్యవేక్షనలో,విద్యార్థుల, ఉపాధ్యాయుల,సమక్షంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. 60వ జన్మదిన సందర్భంగా ఆయన విద్యార్థులకు పదివేల సొంత ఖర్చుతో నోట్ బుక్స్, పెన్నులు, కంపాక్స్ బాక్స్,పలక,బలపాలను, బహుమతిగా అందించినాడు. ఇంటి వద్ద కేక్ కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు మైదాం రవి, కండె, బిక్షపతి, కందుకూరి ఉప్పలయ్య తెలిపారు. రంగాపురం,అన్నారం, కల్వల ఉమ్మడి గ్రామలవారు మండల నాయకులు శుభాకాంక్షలు తెలియజేసినారు .అనంతరం ఆశాభవన్ చిల్డ్రెన్ హోమ్ లో అనాథ పిల్లలకు అన్నదానం కార్యక్రమంలో పాల్గొని అన్నదానం చేసినారు.రావుల రవిచందర్ రెడ్డి మాట్లాడుతూ 60 వ పుట్టిన రోజును అనాధ పిల్లల మరియు విద్యార్థుల సమక్షంలో జరుపుకోవడం నాకు చాలా సంతోషాన్ని కలిగిందని పుట్టినరోజు కార్యక్రమాల పేరుతో వృధా ఖర్చులు చేయకుండా పేదలకు మరియు అనాధలకు సాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఎం వెంకటరెడ్డి కోశాధికారి కాలినాథ్ ,అడ్మినేటర్ ఏ వెంకటేశ్వర్లు, పాఠశాల విద్యా కమిటీ అధ్యక్షులు కాలేరు వెంకన్న, ప్రధానోపాధ్యాయులు విజయ్ కుమార్, భారస నాయకులు దామరకొండ ప్రవీణ్,హరినాయక్, చిలువేరు సమ్మయ్య గౌడ్, రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులకు గొర్రె వెంకన్న,గ్రామస్తులు ఆకుల సోమయ్య, మొగులగాని సుధాకర్, బోయిని రమేష్ ఉపాధ్యాయులు విద్యార్థులుపాల్గొన్నారు.

## సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



మహబూబాద్ రూరల్, జూలై 5(మనం న్యూస్): మొట్లతండ గ్రామపంచాయతీలో పోడు భూముల పట్టాల పంపిణీ బుధవారం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పంచాయతీ కార్యదర్శి గ్రామ సర్పంచ్ సుమన్ నాయక్ పాల్గొన్నారు. అనంతరం సీఎం కెసిఆర్ , గిరిజన శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్ నాయక్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు మాట్లాడుతూ కేసీఆర్ కు రుణపడి ఉంటామని తెలిపారు. చాలాకాలం నుంచి ఫారెస్ట్ అధికారులు భూమిని సాగు చేయకుండా అడ్డుకునేవారని, అలాంటిది సీఎం కేసీఆర్ పట్టాలు ఇవ్వడం ద్వారా ఎవరి భయం లేకుండా వ్యవసాయం చేసుకుంటామని తెలిపారు. ఈ మేరకు టిఆర్ఎస్ పార్టీకి రుణపడి ఉంటామని మొట్లతండ గ్రామస్తులు తెలిపారు.

## పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి

• పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు గాదె అశోక్ రెడ్డి



మరిపెడ, జూలై 05 (మనం న్యూస్): ఆల్ పెన్షనర్ల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు గాదె అశోక్ రెడ్డి అన్నారు. బుధవారం మరిపెడ ఉప కోశాధికారి కార్యాలయం ఎదుట ధర్నా చేసి ఎస్ టి ఓ కు సమస్యల వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అశోక్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పెన్షనర్ల అపరిష్కృత సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఎస్ టి ఓ కార్యాలయం ముందు జూలై 4 5 తేదీలలో రాష్ట్రవ్యాప్తంగా ధర్నా నిర్వహించినట్లు ఆయన తెలిపారు. న్యూ పెన్షన్ స్కీమ్ని రద్దు చేసి పాత పెన్షన్ స్కీమును పునరుద్ధరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటికే దేశంలో రాజస్థాన్, చతిస్గడ్, ఝార్ఖండ్, పశ్చిమబెంగాల్, తదితర రాష్ట్రాలలో సిపిఎస్ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తున్నాయని ఆయన గుర్తు చేశారు. గత హామీ మేరకు తెలంగాణ ఫ్రెండ్లీగవర్నమెంట్ కూడా సిపిఎస్ను రద్దు చేసే విధంగా తెలంగాణ అసెంబ్లీలో ప్రత్యేక తీర్మానం చేయాలని ఆయన కోరారు. పెన్షనర్లు పొందే జీవన బృతి పెన్షనర్లకు ఆదాయపన్ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి3 నెలలోఒకసారి పెన్షనర్ల సంఘాలతో ముఖ్యమంత్రి పెన్షనర్ల సమస్యలపై ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ మరిపెడ మండల కమిటీ గౌరవఅధ్యక్షులు రామ్మూర్తి, ఉపాధ్యక్షులు నరసింహ రెడ్డి ,మదర్, వాల్యా నాయక్, ప్రధాన కార్యదర్శి గొడిశాల వీరయ్య, కోశాధికారి సిహెచ్ కొమరయ్య, జిల్లా కార్యదర్శి జి వెంకన్న జిల్లా మహిళా అధ్యక్షురాలు, బి హేమలత, తదితరులు పాల్గొన్నారు.

## నాగయ్య కుటుంబానికి ఆర్థిక చేయూత



మరిపెడ, జూలై 05 (మనం న్యూస్): ఇటీవల మరణించిన విశ్రాంత ఉపాధ్యాయుడు కొమ్ము నాగయ్య కుటుంబానికి పిఆర్టీయూటిఎస్ మరిపెడ మండల శాఖ ఆధ్వర్యంలో కొంత విరాళాలను సేకరించి బుధవారం విరాళాలను నాగయ్య కుటుంబ సభ్యులకు అందజేసినట్లు పిఆర్టీయూ మరిపెడ మండల అధ్యక్షులు కీసర రమేష్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో కొమ్ము నాగయ్య జెడ్ పి ఎస్ ఎస్ మరిపెడ పాఠశాలలో పనిచేస్తూ పదవి విరమణ పొందడం జరిగిందని అతను తీవ్ర అనారోగ్యంతో ఇటీవల కాలంలో మరణించడంతో అతని కుటుంబానికి గతంలో పనిచేసిన ఉపాధ్యాయులు, ప్రస్తుతం మరిపెడ మండలంలో పనిచేస్తున్న పిఆర్టీయూ సభ్యుల నుంచి కొంత మేరకు విరాళాలు సేకరించి అందజేయడం జరిగిందని అన్నారు. కార్యక్రమంలో పిఆర్టీయూ నాయకులు నగేష్, వెంకన్న, ప్రేమ్ సాగర్, సురేష్, వీరన్న, సునీత,సురేష్, సోదర సంఘ భాద్యులు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా రఘువీరా రెడ్డి

• పట్టణ అధ్యక్షుడిగా తాజుద్దీన్





మరిపెడ, జూలై5(మనం న్యూస్): కాంగ్రెస్ మరిపెడ మండల అధ్యక్షుడిగా పెండ్లి రఘువీరా రెడ్డి, మునిసిపాలిటీ అధ్యక్షుడిగా షేక్ తాజుద్దీన్ లను నియమిస్తూ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బీ. మహేష్ కుమార్ గౌడ్ బుధవారం ఉత్తర్వులను జారీ చేశారు. ఈ సందర్భంగా పెండ్లి రఘువీరా రెడ్డి, తాజుద్దీన్ మాట్లాడుతూ వచ్చె ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపునకు నిర్విరామంగా కృషి చేస్తామని, పార్టీ శ్రేణులను కలుపుకుంటు ముందుకు సాగుతామన్నారు. తమరిని ప్రపోస్ చేసిన నియోజకవర్గ ఇన్చార్జి రాం చంద్రునాయక్, బలపరిచిన జిల్లా ప్రెసిడెంట్ భరత్ చందర్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. అనునిత్యం తమ వెంట ఉండి చేదోడు వాదోడుగా నిలుస్తున్న కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు.

## నేడు ప్రజల వద్దకు జిల్లా ఎస్పీ

గార్ల, జూలై 5(మనం న్యూస్): గార్ల పోలీస్ స్టేషనులో ప్రజల సమస్యలను తెలుసుకోని స్వీకరించడానికి జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ గురువారం రానున్నట్లు గార్ల ఎస్ఐ బానోత్ వెంకన్న బుధవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. గురువారం ఉదయం 10 గం.ల నుండి ఎస్పీ శరత్ చంద్ర పవార్ గార్ల మండల ప్రజలతో మమేకమై వారి ఫిర్యాదులను స్వీకరించి సమస్యలను తక్షణమే పరిష్కరిస్తారని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఐ బానోత్ వెంకన్న కోరారు.

# వ్యాధుల నివారణకు ముందస్తు చర్యలు

- డెంగ్యూపై అవగాహన కల్పించాలి
- జూలై మాసంలో 10 వేల పరీక్షలు చేపట్టాలి
- వైద్యాధికారులకు కలెక్టర్ విపి గౌతమ్ ఆదేశం





ఖమ్మం, జూలై 5(మనం బ్యూరో): వ్యాధుల నివారణకు ముందస్తు చర్యలు ప్రధానమని, తదనుగుణంగా జిల్లాలో డెంగ్యూ నియంత్రణకు తీసుకోవలసిన జాగ్రత్తలను ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించి ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. బుధవారం టిటిడిసి సమావేశ మందిరంలో వైద్య ఆరోగ్య, శాఖ, అనుబంధ శాఖల అధికారులతో డెంగ్యూ నియంత్రణ ముందస్తు చర్యల సన్నాహక సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. గతంలో నమోదైన కేసులపై సమీక్షించి తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో గత రెండు మూడు సంవత్సరాలుగా కేసులు అధికంగా నమోదైన ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టి నియంత్రణ చర్యలు చేపట్టాలని అన్నారు. గత సంవత్సరం 3919 నమూనాలు డెంగ్యూ పరీక్షలు చేపట్టగా, 18 పాజిటివ్ కేసులు వచ్చినట్లు ఆయన తెలిపారు. పల్లె, బస్తీ దవాఖానాల వైద్యులు, హెల్త్ సూపర్వైజర్లు, వైద్య సిబ్బందికి శిక్షణా కార్యక్రమం చేపట్టి, డెంగ్యూ కేసులకు వైద్యం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని, దీంతో ప్రధాన ఆస్పత్రిపై వత్తిడి తగ్గుతుందని అన్నారు. పంచాయతీ రాజ్ శాఖ నుండి, ఎంపిడిఓ లు మండల స్థాయిలో వర్క్ షాప్ లు నిర్వహించి, ఎంపిపి, జెడ్పిటిసిలు, సర్పంచులు, ఎంపిటిసిలు ప్రజాప్రతినిధులు అందరిని భాగస్వామ్యం చేయాలన్నారు. గత అనుభవాలు దృష్టిలో పెట్టుకొని హై రిస్క్ ప్రాంతా లను గుర్తించి, వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. పరీక్షలు ఎక్కువగా చేపట్టాలని, గుర్తించిన పాజిటివ్ కేసులకు మెరుగైన వైద్యం అందించి, వ్యాప్తి చెందకుండా అన్ని ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని ఆయన అన్నారు. జూలై మాసంలో 10 వేల పరీక్షలు చేపట్టేలా కార్యాచరణ చేయాలన్నారు. పాఠశాలల్లో పిల్లలకు పరిశుభ్రతపై అవగాహన కల్పించి, డెంగ్యూ పట్ల చైతన్యం తేవాలన్నారు. ప్రధానంగా నీటి నిల్వలు లేకుండా చూడడం ద్వారా డెంగ్యూ ను పూర్తిగా అరికట్టవచ్చని ఆయన తెలిపారు. జిల్లాలో డ్రైడే కార్యక్రమాలు ముమ్మరంగా చేపట్టాలని, మున్సిపాలిటీ పరిధిలో కార్పొరేటర్లు, పంచాయతీ పరిధిలో సర్పంచులు, వార్డ్ మెంబర్ లను భాగస్వాములు చేసి ఇంటితోపాటు ఇంటి పరిసరాలలో నీటి నిల్వలు లేకుండా ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించి చైతన్య పరచాలని కలెక్టర్ అన్నారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయాల్లో గురువారం డ్రైడే తప్పనిసరిగా చేపట్టాలని ఆయన అన్నారు. మంగళ, శుక్రవారాల్లో అర్బన్, రూరల్ ప్రాంతాల్లో డ్రై డే కార్యక్రమాలు చేపట్టాలని, ఆదివారం ఇండ్ల వద్ద డ్రై డే చేపట్టేలా విస్తృత ఏర్పాట్లు చేయాలన్నారు. గ్రామాలలో ఆశావర్కర్లు, మున్సిపాలిటీలలో మెప్మా ఆర్పి లు ప్రతి ఇంటికి వెళ్లి ఇళ్లలో నీటి నిల్వలు లేకుండా పరిశుభ్రత పాటించే విధంగా ప్రజలకు అవగాహన కల్పించే విధంగా సంబంధిత జిల్లా స్థాయి అధికారులు సత్వర చర్యలు చేపట్టాలన్నారు. అర్బన్ ప్రాంతాలతో పాటు గ్రామాలలోని టైర్ల పంచర్ షాపులు, స్క్రాప్ దుకాణాల జాబితాను సిద్ధం చేసి, పరిశుభ్రత పాటించుటకు, నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని నోటీసులు ఇవ్వాలని, నిబంధనలు పాటించని షాపుల బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రధానంగా గ్రామాలలో నీటి నిల్వలను తొలగించాలని, నీటి నిల్వలలో ఆయిల్ బాల్స్, గంబూషియ చేప పిల్లలను వదలాలని, యాంటీ లార్వా స్ప్రేయింగ్, ఫాగింగ్ పనులు ముమ్మరంగా జరగాలని, పారిశుధ్య పనులు, మురుగు కాలువల పూడికతీత పనులు నిరంతరాయంగా కొనసాగాలని ఆయన తెలిపారు. నీటి ట్యాంకులను ప్రతి 15 రోజులకు క్లోరినేషన్ చేయాలని, దీనికి లాగ్ బుక్ నిర్వహించాలని ఆయన అన్నారు. పాఠశాలల్లో మధ్యాహ్న భోజన తయారు వర్కర్లు, హాస్టల్ కుక్ లకు టైఫాయిడ్ పరీక్షలు చేపట్టాలన్నారు. గ్రామపంచాయతీ కార్యదర్శి, ఏ.ఎన్.ఎంలు సమన్వయంతో సబ్ సెంటర్ల ద్వారా పారిశుధ్య ఆరోగ్య పరిరక్షణ చర్యలు పటిష్టంగా జరగాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మాస్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ పకడ్బందీగా చేపట్టాలని, పాఠశాలలు, కార్యాలయాల్లో ప్రతిఒక్కరికి అందేలా పటిష్ట కార్యాచరణ చేయాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల కోఆర్డినేటర్ డా. రాజేంద్ర కుమార్ సింగ్ మాస్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్, బోధకాలు నివారణ గురించి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ చే డ్రై డే, డెంగ్యూ నివారణ విషయమై రూపొందించిన కరపత్రాన్ని కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్నేహాలత మొగిలి, ఖమ్మం మునిసిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణ సహాయ కలెక్టర్ రాధిక గుప్తా, జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా. బి. మాలతి, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. రాజేశ్వర రావు, జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. వెంకటేశ్వర్లు, డీఆర్డీఓ విద్యాచందన, జెడ్పి సిఇఓ అప్పారావు, జిల్లా సాంఘీక సంక్షేమ అధికారి కె. సత్యనారాయణ, జిల్లా బిసి సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, ఖమ్మం మునిసిపల్ సహాయ కమీషనర్ మల్లీశ్వరి, జిల్లా సర్వేలేన్స్ అధికారి డా. సైదులు, జిల్లా మత్స్య శాఖ అధికారి ఆంజనేయులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కష్టాలను ఎదుర్కొన్నపుడే విజయాలు

- అమెరికాలో ఎంఎస్ అడ్మిషన్ పొందిన విద్యార్థికి కలెక్టర్ అభినందన



ఖమ్మం, జూలై 5(మనం బ్యూరో) : జీవితంలో ఎదురయ్యే కష్టాలను ధైర్యంగా ఎదుర్కొని ఉన్నతంగా ఎదగాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. అమెరికా లోని ఓహియో యూనివర్సిటీ లో ఎంఎస్ అడ్మిషన్ పొందిన కల్లూరు మండలం యజ్ఞ నారాయణ పురానికి చెందిన నాగళ్ల శివను టిటిడిసి సమావేశ మందిరంలో కలెక్టర్ సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చిన్న తనం లోనే అమ్మను కోల్పోయిన శివ, మరో పెళ్లితో నాన్న దూరం కావడంతో శివ, అతని చెల్లి ఉమ బాధ్యతను వృద్ధాప్యంలో ఉన్న తాతా, అమ్మమ్మలు తీసుకోగా, వారు 2019లో కరోనాతో కాలం చేశారన్నారు. సామినేని ఫౌండేషన్, తానా ఫౌండేషన్ సహకారంతో రవి సామినేని చేయూత ఇచ్చి, ధైర్యం చెప్పగా, శివ అమెరికా లో ఎంఎస్ స్థాయికి ఎదిగారన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ శివను అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్నేహాలత మొగిలి, ఖమ్మం నగర పాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణా సహాయ కలెక్టర్ రాధిక గుప్తా, ఖమ్మం నగర పాలక సంస్థ కార్పొరేటర్ కర్నాటి కృష్ణ, ఎన్నారై ఫౌండేషన్ బాధ్యులు బోనాల రామకృష్ణ, బండి నాగేశ్వరరావు, వాసిరెడ్డి అర్జున్ రావు, బత్తుల సుధాకర్ తదితరులు ఉన్నారు.

## అభివృద్ధి అనేది టిఆర్ఎస్‌తోనే సాధ్యం

- ఓర్వలేకే విపక్షాల ఆరోపణలు
- ప్రభుత్వ విప్, ఎంఎల్ఏ రేగా కాంతారావు



మణుగూరు, జూలై 5 (మనం న్యూస్) : కోటి 20 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న బీటి రోడ్డు నిర్మాణ పనులకు ప్రభుత్వ విప్ రేగా కాంతారావు బుధవారం శంకుస్థాపన చేశారు. సమితి సింగారం గ్రామపంచాయతీ పరిధిలోని ఆర్ అండ్ బి రోడ్డు నుండి మణికంఠ నగర్ వరకు బీటీ రోడ్డు నిర్మాణం కోసం ఎస్డిఎఫ్ నిధులతో సుమారు కోటి 20 లక్షల రూపాయలు అంచనా వ్యయంతో పనులు చేపట్టారు. శంకుస్థాపన అనంతరం రేగా కాంతారావు మాట్లాడుతూ బిఆర్ఎస్ పాలనలోనే ఎక్కడా లేనివిధంగా తెలంగాణలోనే సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి బిఆర్ఎస్ అధినేత సీఎం కేసీఆర్‌తోనే సాధ్య మన్నారు. గ్రామాలలో ఒకప్పుడు మట్టి రోడ్లు ఉండేవి ఇప్పుడు ప్రతి గల్లీకి బీటీ రోడ్లు, సీసీ రోడ్లు నిర్మాణం వేయిస్తున్నట్లు ఆయన తెలి పారు. పల్లెలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతూ ప్రజలు సంతో షంగా జీవనం సాగించాలనే దే తన ప్రధాన లక్ష్యమని అన్నారు. అభివృద్ధిని చూసి ఓర్వలేకనే విపక్షాలు విమర్శలు చేస్తున్నాయని తెలిపారు.

## మండలంలో ముమ్మరంగా కాంగ్రెస్ ప్రజా చైతన్య యాత్ర

- కాంగ్రెస్ పార్టీ డిక్లరేషన్‌ను ప్రజల్లోకి తీసుకువెళ్తున్న శ్రీవాణి



కరకగూడెం జులై 5 (మనం న్యూస్):కరకగూడెం మండలంలో కాంగ్రెస్ ప్రజా చైతన్య యాత్ర కొనసాగుతోంది. ఇంటింటి ప్రచారంలో భాగంగా వరంగల్ రైతు డిక్లరేషన్ హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ ప్రకార్డులను పంచుతూ కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు పోలెబోయిన శ్రీవాణి అవగాహన కల్పిస్తున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన వెంటనే, గిరిజనులకు పోడు భూముల పట్టాలు ,ప్రతినెలా వృధులకు, వికలాంగులకు పించన్ 4000/-రూ సొంత స్థలంలో ఇందిరమ్మ ఇళ్లు కట్టుకోవడానికి 5 లక్షల సాయం,రైతులకు 2 లక్షల రుణ మాఫీమహిళలకు ఉచిత బస్సు సౌకర్యం యువతి, యువకుల కోసం 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని అన్నారు. విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్, రైతులకు గిట్టబాటు ధర,ఆడపడుచులకు 500/-కే గ్యాస్ సిలిండర్, ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయడం, భూమి ఉన్న రైతు తో పాటు కౌలు రైతుకు సంవత్సరానికి 15000 రూపాయలు,ప్రతి ఎకరాకు సాగునీరు,ధరణి పోర్టల్ రద్దుచేసి, సరికొత్త రెవెన్యూ వ్యవస్థను ఏర్పాటు చేస్తాం అని ఆమె ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పువ్వాడ అధ్వర్యంలో ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ మేళా

- జూలై 7 నుండి సెప్టెంబర్ 23 వరకు ధరకాస్తు
- మంత్రి క్యాంపు కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు
- లైసెన్స్ ఫీజ్ ను భరించనున్న పువ్వాడ ఫౌండేషన్
- విలేకరుల సమావేశంలో మేయర్ నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్



ఖమ్మం, జూలై 5(మనం బ్యూరో): ఖమ్మం నియోజకవర్గం ప్రజలకు రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఉచితంగా డ్రైవింగ్ లైసెన్స్ ను అందించనున్నట్లు మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, ఆర్‌టిఓ కిషన్‌రావు తెలిపారు. ఈ మేరకు పువ్వాడ ఫౌండేషన్ అధ్వర్యంలో వీడియోస్ కాలనీ లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ప్రత్యేక మీ సేవా కేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 18 సంవత్సరాల నిండిన వారు టూ, త్రీ, ఫోర్ వీలర్ కోసం స్లాట్ బుక్ చేసుకుని ఉచిత డ్రైవింగ్ లైసెన్స్‌ను అందుకోవాలని కోరారు. బుధవారం మంత్రి క్యాంపు కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. ఖమ్మం నియోజకవర్గ యువతను దృష్టిలో ఉంచుకుని మంత్రి పువ్వాడ వారికి ఉచితంగా లైసెన్సును అందించేందుకు పూనుకోవడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. జూలై 7 నుండి సెప్టెంబర్ 23 వరకు(21వ తేదీ నుండి 23 వరకు రఘునాథపాలెం మండలం) ఈ లైసెన్స్ మేళాలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఈ మేళా ద్వారా క్యాంపు కార్యాలయంలో ధరఖాస్తు చేసుకునే అవకాశాన్ని సద్వినియగం చేసుకోవాలని కోరారు. ముఖ్యంగా విద్యార్థులు, చిరు వర్తక, వ్యాపారులు, నిరుద్యోగులు డ్రైవింగ్ లైసెన్స్ లు తప్పక తీసుకోవాలన్నారు.వాటికి అయ్యే లైసెన్స్ ఫీజ్ పువ్వాడ ఫౌండేషన్ భరిస్తుందని డివిజన్ లోని దరఖస్తుదారుకు ఆయా డివిజన్ కార్పొరేటర్ ల అధ్వర్యంలో కేటాయించబడిన తేదీల్లో వచ్చి లైసెన్స్ కు ధరకాస్తు చేసుకోవాలన్నారు. క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక మీ సేవా కేంద్రం ద్వారా దరఖాస్తు చేసుకుని మరుసటి రోజుకి స్లాట్ బుక్ చేసుకుని, స్లాట్ తేదీన జిల్లా ఆర్‌టిఏ కార్యాలయంలో ఉదయం ఫోటో దిగి, డిజిటల్ సంతకం చేసి సాయంత్రం ఆయా లేర్నర్ లైసెన్స్(ఎల్ఆర్) ధృవ పత్రన్ని క్యాంపు కార్యాలయంలో తీసుకోవాలని తెలిపారు. పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ చేయు వాహనదారుల వారికి ఆటో, కార్,టూవీలర్ నడిపే వారు డ్రైవింగ్ లైసెన్సులు కానీ ఇన్సూరెన్స్ లేకపోవడం వలన ప్రమాదాలు జరిగినప్పుడు ప్రయాణికులకు ప్రమా దాలు జరిగిన కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని, కనీసం వైద్యం చేయించుకునే పరిస్థితుల్లో కూడా లేని పేదలు అనేక మంది మృత్యువాత పడుతున్నారని పేర్కొన్నారు. అలాంటి వారికి మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ముందు చూపుతూ పువ్వాడ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ ద్వారా ప్రతి ఒక్కరు లైసెన్స్ తీసుకునే విధంగా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఎలాంటి చదువు సర్టిఫికెట్స్ లేకపోయినా కేవలం ఆధార్ కార్డు అడ్రస్ ప్రూఫ్ ద్వారానే వారికి లైసెన్స్‌ను ఇవ్వడం జరుగుతుందన్నారు. చిరునామా కోసం ఆధార్/ ఓటర్ కార్డ్/ బ్యాంక్ పాస్ బుక్/పాస్ పోర్ట్ (ఏదైనా ఒకటి), పుట్టిన తేదీ ధృవీకరణ కోసం పదవ తరగతి ధృవ పత్రం/పాన్ కార్డు/పాస్ పోర్ట్ (ఏదైన ఒకటి) ద్వారా ఈ అవకాశాన్ని లైసెన్స్ లేని వాహనదారులు సద్వినియోగం చేసుకో వాలని కోరారు. సమావేశంలో ఆర్‌టిఏ మెంబర్ వల్లభనేని రామారావు, ఆర్‌జెసి కష్ణ, బిఆర్ఎస్ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, ఏఎంవిఐ వరప్రసాద్, వీరు నాయక్‌లు పాల్గొన్నారు.

## స్టడీ టూర్‌కు ఖమ్మం ప్రజా ప్రతినిధులు

- నామ నిర్దేశకత్వంలో ఈ నెల 8 వరకు విజ్ఞాన విహార యాత్ర
- పలు చారిత్రక ప్రదేశాల సందర్శన
- ప్రజా ప్రతినిధులకు ఎంపీ నామ నాగేశ్వరరావు ఆతిధ్యం



ఖమ్మం, జూలై 05(మనం బ్యూరో) : బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు ఆహ్వానం మేరకు ఖమ్మం, పాలేరు,మధిర నియోజక వర్గాలకు చెందిన బీఆర్ఎస్ పార్టీ జెడ్పీటీసీలు, మండల పార్టీ అధ్యక్షులు , ఎంపీపీ లు స్టడీ టూర్ లో భాగంగా మంగళవారం న్యూఢిల్లీ చేరుకున్నారు. ఈ సందర్భంగా వారంతా నామ నాగేశ్వరరావు గౌరవ ఆతిథ్యాన్ని స్వీకరించారు. వీరంతా నామ నాగేశ్వరరావు నిర్దేశకత్వంలో ఈ నెల 8వ తేదీ వరకు జరిగే విజ్ఞాన విహార యాత్రలో పాల్గొననున్నారు. ఇందులో భాగంగా న్యూఢిల్లీలో పలు చారిత్రక ప్రదేశాలను సందర్శించి, విజ్ఞానాన్ని సము పార్జించకోనున్నారు. అక్షరధామం, ఇండియా గేట్, పార్లమెంట్ భవనం, ఆగ్రా లోని తాజ్ మహల్, తదితర చారిత్రక ప్రదేశాలను సందర్శించి ,విజ్ఞానాన్ని గడిస్తారు. ఈ విజ్ఞాన విహార యాత్రలో కూసుమంచి జెడ్పీటీసీ ఇంటూరి బేబి, ఇంటూరి శేఖర్, ఖమ్మం రూరల్ మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, ఎంపీపీ బెల్లం ఉమా , ఖమ్మం రూరల్ జెడ్పీటీసీ యండపల్లి వరప్రసాద్, యండపల్లి సింధు, నేలకొండపల్లి జెడ్పీటీసీ మరికంటి ధనలక్ష్మి , మరికంటి రేణుబాబు, రఘునాధపాలెం జెడ్పీటీసీ మాలోత్ ప్రియాంక , మాలోత్ రాజా , చింతకాని మండల పార్టీ అధ్యక్షులు పెంట్యాల పుల్లయ్య , చింతకాని జెడ్పీటీసీ పరసగాని తిరుపతి కిషోర్ , మధిర మండల పార్టీ అధ్యక్షులు రావూరి శ్రీనివాసరావు, పార్టీ మధిర పట్టణ అధ్యక్షులు పల్లపోతు వెంకటేశ్వరరావు, ముదిగొండ జెడ్పీటీసీ పసుపులేటి దుర్గ, పసుపులేటి వెంకటేశ్వర్లు, బోనకల్ మండల పార్టీ అధ్యక్షులు చేబ్రోలు మల్లిఖార్జునరావు, ఎర్రుపాలెం మండల పార్టీ అధ్యక్షులు పంబి సాంబశివరావు, ముదిగొండ మండల పార్టీ అధ్యక్షులు వాచేపల్లి లక్ష్మారెడ్డి, కూసుమంచి మండల పార్టీ అధ్యక్షులు వేముల వీరయ్య, తిరుమలాయపాలెం మండల పార్టీ అధ్యక్షులు బాశబోయిన వీరన్న, ఖమ్మం రూరల్ మండలం నుంచి గూడ సంజీవ్ రెడ్డి ఉన్నారు.

### ఎంపీ నామ ఔదార్యం

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పార్లమెంట్ సభ్యుడిగా నామ నాగేశ్వరరావు ఉన్న నాటి నుంచి జిల్లాకు చెందిన వివిధ హోదాల్లో ఉన్న ప్రజా ప్రతినిధులను, ప్రముఖులను తదితరులను పెద్ద ఎత్తున న్యూఢిల్లీ తీసికెళ్ళి, వారికి పలు చారిత్రక ప్రదేశాలను సొంత ఖర్చుతో చూపించి, విజ్ఞానం కలిగిస్తున్నారు. ఏ నాయకుడికి రాని వినూత్న ఆలోచన ఇది. ఇప్పటి వరకు వేలాది మందిని న్యూఢిల్లీ తీసికెళ్లిన చరిత్ర నామాది. ఎంపి నామ సొంత ఖర్చుతో విజ్ఞాన విహార యాత్ర ఏర్పాటు చేయడం పట్ల ప్రజా ప్రతినిధులు హర్షం వ్యక్తం చేసి, ధన్యవాదాలు తెలిపారు.

## ఆంగ్ల అధ్యాపకురాలు నీలం పద్మావతికి డాక్టరేట్



ఖమ్మం, జూలై 5(మనం న్యూస్): ఖమ్మం గాంధీ చౌక్ లోని మహిళా డిగ్రీ కళాశాలలో ఇంగ్లీష్ అధ్యాపకురాలిగా విధులు నిర్వహిస్తున్న నీలం పద్మావతికి ఇంగ్లీష్ ప్రావీణ్యంలో డాక్టరేట్ లభించింది. జార్ఖండ్ రాష్ట్రానికి చెందిన రాధా గోవింద్ విశ్వవిద్యాల యం ఈ డాక్టరేట్‌ను ప్రధానం చేసింది. నీలం పద్మావతి పర్ట్రాయల్ ఆఫ్ హ్యూమన్ కల్చర్ ఇన్ మెమరీస్ ఆఫ్ ఓరోహన్ పామ్ క్స్ సెలెక్టెడ్ రైటింగ్స్ అనే అంశంపై డాక్టర్ అన్ష్ టియోటియ పర్యవేక్షణలో పరిశోధనలు పూర్తి చేశారు. ఇందు కు గాను ఆమెకు డాక్టరేట్ లభించింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ జి.పద్మావతి, అధ్యాపక బృందం అభినందనలు తెలిపారు.

## పోడు రైతుల కళ్ళల్లో ఆనందమే ప్రభుత్వ లక్ష్యం



అన్నపురెడ్డిపల్లి, జూలై 05 (మనం న్యూస్): పోడు రైతుల కళ్ళల్లో ఆనందం నింపడమే ప్రభుత్వ లక్ష్యమని అశ్వరావుపేట శాసనసభ్యుడు మెచ్చా నాగేశ్వరరావు అన్నారు. బుధవారం మండల పరిధిలోని తాటిబుచ్చన్నగూడెం గ్రామంలో 72, తొట్టి పంపు గ్రామంలో 113, పెంట్లం గ్రామంలో 170 పోడు పట్టాలు, వెంకటాపురం గ్రామంలో 37 గిరిజనులకు పోడుపట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... పోడు పట్టాలు ఇచ్చి గిరిజనుల జీవితాలలో వెలుగులు నింపిన ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ప్రజలు గుండెల్లో పెట్టుకుంటా రన్నారు. పోడు హక్కుపత్రాలతో పాటు, రైతుబంధు, రైతు బీమా వర్తింపు, పోడు హక్కుపత్రాలకు బ్యాంకులలో కూడా పంట రుణాలు తీసుకోవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ సున్నం లలిత, జడ్పీటిసి భారతి లావణ్య.వైస్ ఎంపీపీ మావిళ్ళపల్లి రామారావు, గుంపిన సొసైటీ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బోయినపల్లి సుధాకర్ రావు, హాలో ఉపాధ్యక్షుడు కొత్తూరు వెంకటేశ్వరరావు తహసిల్దార్ భద్రకాళి, ఎంపీడీవో అన్నపూర్ణ పంచాయతీ కార్యదర్శి బాలజీ సర్పంచ్ సడియం తిరుపతయ్య వీరబోయిన వెంకటేశ్వర్లు వీరబోయిన ప్పారావు తాటి సూర్యంతాటి ఎర్రమనాయుడు ,ంజంద్రశేర రావుతదితరులు పాలొన్నారు

## సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



బూర్గంపహాడ్ జులై 5 (మనం న్యూస్): మండల పరిధిలోని ఓ నిరుపేద కుటుంబానికి సహాయనిధి చెక్కును సీనియర్ నాయకులు మారం వెంకటేశ్వర రెడ్డి అందించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు బట్టా విజయ్ గాంధీ ప్రోత్సాహకంతో భద్రాచలం శాసనసభ్యులు పొదెం వీరయ్య సహకారంతో బుధవారం సదురు భాధితులకు సహాయనిధి చెక్కును కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఐఎన్టీయూసీ రాష్ట్ర విభాగ నాయకులు మారం వెంకటేశ్వర రెడ్డి అందించారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# రాజీనామా వార్తలు సరికాదు



న్యూఢిల్లీ, జూలై 5 : అనారోగ్యం వల్లే కేబినెట్ భేటీకి దూరంగా ఉన్నానని, కేంద్రమంత్రి పదవికి తాను రాజీనామా చేయలేదని కిషన్‌రెడ్డి స్పష్టత ఇచ్చారు. అధిష్టానం ఏ ఆదేశాలిచ్చినా పాటిస్తానని, తనకు అధ్యక్ష పదవి ఇస్తారని అనుకోలేదని అన్నారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తన పదవికి రాజీనామా చేయనున్నారని ప్రచారంపై ఆయన స్పందించారు. కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేయడం లేదని స్పష్టం చేశారు. ఢిల్లీలో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. జాతీయ నాయకత్వం , రాష్ట్ర నాయకత్వంలో సమన్వయం చేసుకుంటూ వెళ్తామని, అధికారిక ప్రకటనలు నమ్మాలని వదంతులను నమ్మకూడదని సూచించారు. కేంద్రమంత్రిగా ఉన్న ఆయన కేబినెట్ మీటింగ్ కు హాజరుకాకపోవడంతో పదవికి రాజీనామా చేయడం వల్లే గైర్హాజరు అయ్యారని ప్రచారం జరిగింది. అయితే కేంద్ర మంత్రివర్గ పునర్ వ్యవస్థీకరణ వరకు తాను కేంద్ర మంత్రిగా కొనసాగుతానని క్లారిటీ ఇచ్చారు. నేటి సాయంత్రం ఢిల్లీ నుంచి హైదరాబాద్ కు వస్తానని తెలిపారు. నగరానికి వచ్చాక రాష్ట ముఖ్య నేతలతో భేటీ అయి పలు విషయాలపై చర్చించనున్నట్లు చెప్పారు. ఈరోజు వరకు తాను పార్టీని ఏదీ కావాలని కోరలేదని కిషన్ రెడ్డి తెలిపారు. అయితే తెలంగాణ ఏర్పాటయ్యాక రాష్ట్ర బీజేపీ తొలి అధ్యక్షుడిగా చేసినట్లు గుర్తుచేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో సైతం 2 పర్యాయాలు రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వర్తించానన్నారు. పార్టీ ఆదేశిస్తే, ఏ పని చేయడాని కైనా తాను సిద్ధమేనని పేర్కొన్నారు. వరంగల్ లో ప్రధాని నరేంద్ర మోదీ సభ విజయవంతం చేసేందుకు పార్టీ నేతలం ఫోకస్ చేశామన్నారు. బీజేపీ తెలంగాణ అధ్యక్షుడిగా పార్టీ అధిష్టానం తనను నియమించాక తొలిసారి కిషన్ రెడ్డి స్పందించారు. ప్రస్తుతానికి కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేయలేదన్న ఆయన, అధిష్టానం ఏ నిర్ణయంతీసుకున్నా స్వాగతిస్తా అన్నారు. జులై 8న వరంగల్‌లో ప్రధాని నరేంద్ర మోదీ సభ ఉంటుందని, ఆ తర్వాత బీజేపీ తెలంగాణ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రధాని మోదీ నేపథ్యంలో నేడు ఢిల్లీ నుంచి హైదరాబాద్ రానున్నారు. రాత్రికి రాష్ట్ర పార్టీ నేతలతో కీలకంగా భేటీ కానున్నారు. జులై 6న ఉదయం వరంగల్ కు వెళ్లనున్నట్లు తెలిపారు. ఎనిమిదో తేదీ వరకు వరంగల్ లోనే ఉండి సభ ఏర్పాట్లు, ప్రజా సమీకరణ, నేతలతో ప్రస్తుత పరిస్థితులపై చర్చించి కేంద్రానికి వివరించ నున్నారని తెలుస్తోంది. వాస్తవానికి బీజేపీ తెలంగాణ అధ్యక్షుడి పదవిపై కిషన్ రెడ్డి ఆసక్తి చూపలేదు. తనకు ఆ పదవి కావాలని పార్టీ అధిష్టానాన్ని సైతం అడగలేదు. కానీ త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ బలోపేతం రావడం, వీలైతే అధికారంలోకి రావాలని బీజేపీ అధిష్టానం యోచిస్తోంది. అదే సమయంలో కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ నాయకత్వంపై పార్టీలోనూ అసమ్మతి రాజుకుంది. కొన్ని సందర్భాలలో నిజామాబాద్ ఎంపీ అరవింద్ సైతం తన సొంత అభిప్రాయాలను చెప్పేవారు. ఈటల రాజేందర్ వర్గీయులు ఆయనకు పార్టీ రాష్ట్ర అధ్యక్ష పదవి ఇవ్వాలని, ఎందుకంటే సీఎం కేసీఆర్ లోపాలు చాలా తెలుసున్నారు. కేసీఆర్ ఆలోచనల్ని అర్థం చేసుకుని ఎత్తుకు పై ఎత్తులు వేయాలంటే ఈటల సరైనవాడని అనుకున్నారు. బీజేపీ హైకమాండ్ అందరికీ ఆమోదయోగ్యంగా ఉంటుందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి తెలంగాణ బీజేపీ చీఫ్ గా బాధ్యతలు అప్పగించింది. ఎంపీగా గెలిచాక హోం శాఖ సహాయ మంత్రిగా, ఆ తర్వాత రెండేళ్లు కేబినెట్ మంత్రిగా పని చేశానని కిషన్ రెడ్డి గుర్తుచేసుకున్నారు. తాను ఏనాడూ పార్టీని ఏదీ అడగలేదని, కోరలేదని, పార్టీ ఆదేశాలను పాటిస్తూ వస్తున్నానన్నారు. 1980 నుంచి ఒక సైనికుడిలా పనిచేస్తూ వస్తున్నానన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి రావాలి అనే లక్ష్యంతో కృషి చేస్తానని, సమిష్టి ప్రణాళిక తయారుచేసుకుని ముందుకు వెళ్తానని స్పష్టం చేశారు. మరికాసేపట్లో హైదరాబాద్‌కు బయలుదేరి వెళ్తున్నానని, ఈరోజు రాత్రి పార్టీ ముఖ్య నేతలను కలిసి మాట్లాడతానని చెప్పారు. ప్రధాని మోదీ వరంగల్ పర్యటనకు ఇంకా రెండు రోజుల సమయం ఉంది కాబట్టి ఏర్పాట్లపై పనిచేయాలని కిషన్ రెడ్డి అన్నారు. పార్టీ నాయకత్వం మొత్తాన్ని ఈ ఏర్పాట్లలో సహకరించాలని కోరుతున్నానన్నారు. రైల్ వ్యాగన్ తయారీ కేంద్రంకు ప్రధాని భూమిపూజ చేస్తారని, 150 ఎకరాల స్థలంలో ఈ పరిశ్రమ రానుందన్నారు. రైల్వే ఓవర్ హాలింగ్ యూనిట్ అని తొలుత అనుకున్నామని, కానీ ప్రధాని వ్యాగన్ యూనిట్ పెట్టడానికి ఓకే చెప్పారన్నారు. వరంగల్‌ను రైల్వే తయారీ హబ్‌గా తయారు చేయబోతున్నామన్నారు. తెలంగాణకు ఇంత పెద్ద వర్క్ షాప్, తయారీ యూనిట్ రావడం ఇదే మొదటిసారని అన్నారు. అలాగే మోదీ నూతన జాతీయ రహదారులకు భూమిపూజ చేస్తారని, వరంగల్ ఎయిర్ స్ట్రిప్ ద్వారా నేరుగా హెలికాప్టర్‌లో అక్కడికి వచ్చి, భద్రకాళి దర్శనం చేసుకుంటారన్నారు. రైల్వే యూనిట్‌ను వర్చువల్ విధానం ద్వారా ప్రారంభిస్తారన్నారు. ఆర్ట్స్ కాలేజి గ్రౌండ్‌లో బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నామని, ఈ కార్యక్రమాలు విజయవంతం చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. అలాగే జూలై 9న దక్షిణ భారత రాష్ట్రాల బీజేపీ ముఖ్య నేతల సమావేశం హైదరాబాద్‌లో జరుగుతుందని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

# కరీంనగర్-వరంగల్ రహదారికి మోక్షం..



కరీంనగర్ బ్యూరో, జులై 5 (మనం న్యూస్): కరీంనగర్ - వరంగల్ మధ్య నిత్యం రాకపోకలు సాగించే ప్రయాణీకులకు శుభవార్త. బిజెపి రాష్ట మాజీ అధ్యక్షులు, ఎంపీ బండి సంజయ్ కుమార్ చేసిన కృషితో కరీంనగర్ - వరంగల్ జాతీయ రహదారి(ఎన్ హెచ్-563) పనుల విస్తరణకు మోక్షం కలిగింది. ప్రస్తుతం రెండు వరుసలుగా ఉన్న ఈ రహదారిని నాలుగు వరుసలుగా విస్తరించే పనులకు శ్రీకారం చుట్టబోతున్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈనెల 8న వరంగల్ జిల్లా పర్యటనకు రానున్న నేపథ్యంలో ఆయన చేతుల మీదుగా ఈ పనులకు శంకుస్థాపన చేయనున్నారు. నిత్యం ప్రమాదాలకు కేరాఫ్ అడ్రస్ గా మారిన ఈ రహదారిని నాలుగు వరుసలుగా విస్తరించడంవల్ల ప్రజల ప్రాణాలకు భద్రత ఏర్పడటంతోపాటు వేగంగా గమ్యస్థానానికి చేరుకునే అవకాశం ఉండటంతో ప్రయాణీకులకు సమయం కూడా ఆదా అయ్యే అవకాశం ఉంది.

### 68 కిలో మీటర్లు.. రూ.2,146 కోట్ల వ్యయం..

కరీంనగర్ - వరంగల్ వరకు మొత్తం 68.015 కిలోమీటర్ల వరకు నాలుగు వరుసల రహదారి విస్తరణ పనులు కొనసాగనున్నాయి. భారతమాల పరియోజన పథకం కింద కేంద్ర ప్రభుత్వం మొత్తం 2 వేల 146 కోట్ల అంచనా వ్యయంతో ఈ రోడ్డు నిర్మాణ పనులను చేపడుతోంది. దీనికి సంబంధించి భూ సేకరణ కూడా పూర్తయ్యింది. మొత్తం 325.125 హెక్టార్ల భూమిని సేకరించిన అధికారులు, బాధితులకు పరిహారం అందించే ప్రక్రియ కూడా దాదాపుగా పూర్తి కావొచ్చింది. కరీంనగర్ - వరంగల్ మధ్య మొత్తం 30 గ్రామాల కవర్ అయ్యేలా ఈ రహదారి విస్తరణ పనులు కొనసాగనున్నాయి. ఈ విస్తరణ పనుల్లో భాగంగా ఐదు బైపాస్ రోడ్లను నిర్మించనున్నారు.

### బండి సంజయ్ కృషితో మంజూరు

ఎన్నో ఏళ్ల తరబడి పెండింగ్ లో ఉన్న కరీంనగర్ - వరంగల్ జాతీయ రహదారి విస్తరణ పనుల కోసం బండి సంజయ్ చేసిన కృషి మరువలేనిది. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నుండి సంబంధిత శాఖ మంత్రి, ఉన్నతాధికారులను పలుమార్లు కలిసి పనుల మంజూరు కోసం ఆయన ప్రతిపాదనలు సమర్పించారు. ఈ విషయంలో ఎదురైన సాంకేతిక ఇబ్బందులను అధిగమించడంతోపాటు రాష్ట్ర ప్రభుత్వ అధికారులను కలిసి భూసేకరణ వేగవంతమయ్యేలా చేశారు.



కేంద్రంతో మాట్లాడి నిధులు మంజూరు చేయించారు. నిధులు సహా అన్ని అడ్డంకులు అధిగమించడంతో ఈ రహదారి విస్తరణ పనులకు మార్గం సుగమమైంది. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈనెల 8న వివిధ అభివృద్ధి పనుల నిమిత్తం వరంగల్ పర్యటనకు వస్తున్న నేపథ్యంలో ఆయన చేతుల మీదుగా ఈ జాతీయ రహదారి పనులకు శంకుస్థాపన చేయాలని బండి సంజయ్ చేసిన వినతికి మోదీ అంగీకరించారు. ఈ నేపథ్యంలో కరీంనగర్ - వరంగల్ ప్రజల చిరకాల వాంఛ నెరవేరనుంది.

### ప్రధానికి ధన్యవాదాలు

ప్రధానమంత్రి చేతుల మీదుగా కరీంనగర్ -వరంగల్ నాలుగు వరుసల రహదారి విస్తరణ పనులు చేపట్టడం సంతోషంగా ఉందని బండి సంజయ్ వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీకి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. రహదారి విస్తరణ పనులకు సహకరించిన సంబంధిత శాఖ మంత్రి, ఉన్నతాధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

# 3 కొత్త ఓపెన్ కాస్ట్ గనులలో డిసెంబర్ నుంచి ఉత్పత్తి ప్రారంభం

- వీకే కోల్ మైన్, రొంపేడు, గోలేటి ఓపెన్ కాస్టుల ప్రారంభానికి సన్నాహాలు
- నైనీ (ఒడిశా) నుంచి ఈ సెప్టెంబరు నుంచి బొగ్గు ఉత్పత్తి
- సింగరేణి సి అండ్ ఎండీ ఎన్ శ్రీధర్
- కొత్త గనులపై ఉన్నత స్థాయి సమీక్ష



భద్రాద్రి కొత్తగూడెం, జూలై 5 (మనంప్రతినిధి) : ఈ ఆర్థిక సంవత్సరంలో సింగరేణి సంస్థ చేపట్టిన 3 కొత్త ఓపెన్ కాస్ట్ గనులలో డిసెంబర్ నుండి బొగ్గు ఉత్పత్తి ప్రారంభించాలని, ఈ గనుల నుండి కనీసం 10 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించాలని సంస్థ ఛైర్మన్, ఎండీ ఎన్ శ్రీధర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ సింగరేణి భవన్ లో బుధవారం ఆయన సింగరేణి చేపట్టే కొత్త గనులపై ఒక ఉన్నత స్థాయి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఈ ఏడాది కొత్తగా ప్రారంభించదలచిన వీకే కోల్ మైన్ (కొత్తగూడెం), రొంపేడు ఓపెన్ కాస్ట్ గని(ఇల్లందు), గోలేటి ఓపెన్ కాస్ట్ గని(బెల్లంపల్లి) గనులకు సంబంధించి ఇంకా మిగిలి ఉన్న అటవీశాఖ అనుమతులను తక్షణమే పొందేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆయన సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ అనుమతులను సాధించిన వెంటనే డిసెంబర్ నెల నుంచి ఈ గనుల నుండి బొగ్గు ఉత్పత్తి ప్రారంభించాలన్నారు. వీకే కోల్ మైన్‌కు సంబంధించి నిర్దేశిత వార్షిక ఉత్పత్తి లక్ష్యం 43 లక్షలు అయినప్పటికీ ఈ ఏడాది కనీసం 7 లక్షల టన్నుల ఉత్పత్తి సాధించాలన్నారు. జీకే ఓపెన్ కాస్ట్ గని (రొంపేడు ఓసి) వార్షిక బొగ్గు ఉత్పత్తి లక్ష్యం 20 లక్షలు అయినప్పటికీ ఈ ఏడాది కనీసం 3 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి జరగాలని, గోలేటి ఓపెన్ కాస్ట్ వార్షిక ఉత్పత్తి లక్ష్యం 35 లక్షలు అయినప్పటికీ ఈ ఏడాది కనీసం 5 లక్షల టన్నుల సాధించాలని లక్ష్యాలను నిర్దేశించారు. ఒడిశా రాష్ట్రంలోని నైనీ బొగ్గు బ్లాక్ కు సంబంధించి అన్ని అనుమతులు లభించిన నేపథ్యంలో ఈ ఏడాది బొగ్గు తవ్వే ప్రాంతంలో గల వృక్ష గణన మరియు వాటి తొలగింపు కార్యక్రమాన్ని మరింత వేగంగా పూర్తి చేయాలని, సెప్టెంబర్ నాటి కల్లా అక్కడ ఉత్పత్తి ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ ఏడాదికి సింగరేణి సంస్థ నిర్దేశించుకున్న 750 లక్షల టన్నుల ఉత్పత్తి సాధించాలంటే కొత్త గనుల నుండి ఉత్పత్తి సాధించడం తప్పనిసరి అని ఆయన స్పష్టం చేశారు. అలాగే వచ్చే ఆర్థిక సంవత్సరం 2024-25 లో రామగుండం కోల్ మైన్ ను, ఎంవీకే ఓపెన్ కాస్ట్ గని, మరో రెండు ప్రతిపాదిత ఓపెన్ కాస్టు గనులకు సంబంధించిన అనుమతులను సాధించేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు పోవాలన్నారు. ఈ సమావేశంలో డైరెక్టర్ (ఫైనాన్స్ అండ్ పర్సనల్) ఎన్ బలరామ్, డైరెక్టర్ ఆపరేషన్స్ ఎన్ వీ కే శ్రీనివాస్, డైరెక్టర్ ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్ జి.వెంకటేశ్వర రెడ్డి, అడ్వైజర్ మైనింగ్ డి ఎన్ ప్రసాద్, అడ్వైజర్ ఫారెస్ట్రీ సురేంద్ర పాండే, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ జె ఆల్విన్, జనరల్ మేనేజర్ కోఆర్డినేషన్ ఎం.సురేష్, జనరల్ మేనేజర్ మార్కెటింగ్ కె సూర్యనారాయణ, జనరల్ మేనేజర్ సి పి పి జక్కం రమేష్, జనరల్ మేనేజర్ మెటీరియల్ ప్రొక్యూర్మెంట్ మల్లెల సుబ్బారావు, జనరల్ మేనేజర్ ఎస్టేట్స్ రవి ప్రసాద్, జనరల్ మేనేజర్ ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్ సాయి బాబు తదితరులు పాల్గొన్నారు.



# మల్లన్న ఆలయానికి మహర్ధశ

- కేసీఆర్, మంత్రి హరీష్‌రావు, ఎమ్మెల్యే ముత్తిరెడ్డి చొరవతో ఆలయ అభివృద్ధి

కొమురవెల్లి, జూలై 5, (మనం న్యూస్): బుధవారం రోజున మంత్రి హరీష్‌రావు ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి జిల్లా పాలన అధికారి కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి ముఖ మండపంలో ఒగ్గు పూజారులచే పట్నాలు వేసి స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం మల్లన్న ఆలయం రాజగోపురం ముందు క్యూ లైన్ కాంప్లెక్స్ భూమిపూజ నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం తెలంగాణలో ఉన్న దేవాలయాలకు భక్తులు భారీ సంఖ్యలో దర్శించుకుంటున్నారు. అదేవిధంగా కొమురవెల్లి మల్లికార్జున స్వామిని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటున్నారు. ప్రతి సంవత్సరం భక్తుల తాకిడితో భక్తులు సమర్పించిన కానుకలు హుండీ ఆదాయంతోపాటు తదితర సేవలతో సుమారు 30 నుండి 35కోట్ల వరకు మల్లన్నకు ఆదాయం సమకూరుస్తుందని ఆలయ వర్గాలు ఛైర్మన్ తెలుపుతున్నారు. అదేవిధంగా ప్రతి సంవత్సరం భక్తులు మల్లన్నను దర్శించుకునేందుకు స్వామి వారి కళ్యాణంతో మొదలుకొని ఉగాది వరకు మూడు నెలల పాటు జరిగే బ్రహ్మోత్సవాల్లో అధిక సంఖ్యలో పాల్గొంటారు. భక్తులు అధిక సంఖ్యలో రావడంతో క్యూ లైన్లు ఇబ్బందిగా మారేవి. సుమారు క్యూ లైన్లలో 6 గంటల నుండి 8 గంటల పాటు వేచి ఉండాల్సిన పరిస్థితులు ఏర్పాడడంతో భక్తులకు ఇబ్బందులు కలగకుండా భక్తుల ఇబ్బందులను గుర్తించి ఆలయ అధికారి, ఛైర్మన్ రాష్ట ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లాలని సంకల్పంతో ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి చొరవతో ఈరోజు రూ.12 కోట్ల వ్యయంతో మంత్రి హరీష్‌రావుతో క్యూ లైన్ కాంప్లెక్స్ పనులకు భూమిపూజ చేశారు. అనంతరం రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్టం ఏర్పాటు తర్వాతనే తెలంగాణలో ఉన్న ప్రతి దేవాలయానికి మహర్ధశ వచ్చిందన్నారు. గతంలో ఆంధ్ర పాలకులు తెలంగాణలో ఉన్న ఏ దేవాలయాన్నీ కూడా పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పుడు కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవస్థానానికి ఐదు నుండి ఆరు కోట్ల ఆదాయం వచ్చిందని తెలంగాణ రాష్టం ఏర్పడ్డ అనంతరం భక్తుల తాకిడి పెరిగింది. హుండీ ఆదాయంతోపాటు తదితర సేవలతో ఆదాయం కూడా పెరిగిందన్నారు. భక్తులకు దేవాలయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని వసతులు ఏర్పాటు చేశాము కనుకనే భకుతలు అధిక సంఖ్యలో పాల్గొంటున్నారన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి చేపట్టిన అతిపెద్ద ప్రాజెక్టు కాళేశ్వరం నుండి నీరు తీసుకువచ్చి మల్లన్న సాగర్‌లో కలిపి ఆ గోదావరి నీళ్లతో మల్లన్న కాళ్లు కడిగి మల్లన్న పేరు పెట్టడం మల్లన్న సాగర్‌కు మన ప్రాంత ప్రజలందరికీ ఎంతో గౌరవం, రైతులందరికీ సస్యశ్యామలంగా నీరు అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారి బాలాజీ, ఛైర్మన్ గీస బిక్షపతి, ఏఈఓ వైరాగ్యం అంజయ్య, పర్యవేక్షకులు నీల శేఖర్, సిబ్బంది శ్రీనివాస్, కనకయ్య, విజయ్ కుమార్, ఎంపిపి తలారి కీర్తన కిషన్, జెడ్పిటిసి సిలువేరి సిద్ధప్ప, గ్రామ సర్పంచ్ సార్ల లత కిష్టయ్య, ఆలయ ధర్మకర్తలు రఘువీరారెడ్డి, మరుపల్లి శ్రీనివాస్ గౌడ్, గిరి బుచ్చిరెడ్డి, సిద్ధిరాములు, సిద్ధిలింగం, సౌజన్య, ఆలయ ప్రధాన అర్చకులు మహదేవుని మల్లికార్జున్, అర్చకులు, ఆలయ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# నగరాల సుందరీకరణకు పెద్దపీట

(మొదటిపేజీ తరువాయి)

తీసుకున్నా గతంలో కంటే అనేక రెట్లు ఎక్కువ ఖర్చు చేశామని తెలిపారు. పురపాలక శాఖ దశాబ్ది నివేదికను మంత్రి కెటిఆర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి కెటిఆర్ మాట్లాడుతూ.. రాష్ట్రం ఏర్పడిన పదేళ్లలో గణనీయమైన గుణాత్మకమైన తేడా కనిపిస్తుంది. ప్రతిఏటా జూన్‌లో వార్షిక ప్రగతి నివేదికను విడుదల చేస్తున్నాం. పౌరులు కేంద్రంగా సంస్కరణలు తెస్తున్నాం. ఈసారి పురపాలక శాఖ దశాబ్ది నివేదికను విడుదల చేశాం. ఇది చాలా సమగ్రమైన నివేదిక. కేంద్ర ప్రభుత్వం కూడా 26 అవార్డులు ఇచ్చి గుర్తించింది. కొత్త పురపాలక చట్టం తెచ్చిన ఘనత కూడా సీఎం కేసీఆర్ దేనని అన్నారు. పారదర్శకత, జవాబు దారితనం లక్ష్యంగా దశాబ్ది నివేదిక ఉందన్నారు. పురపాలిక శాఖ దశాబ్ది నివేదికను మంత్రి కేటీఆర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. 2014 నుంచి పట్టణాల అభివృద్ధిపై ప్రతి ఏటా జూన్‌లో వార్షిక ప్రగతి నివేదికను విడుదల చేస్తున్నామని కేటీఆర్ గుర్తు చేశారు. ఈ దశాబ్ది నివేదికలో 2014 నుంచి సాధించిన ప్రగతిని పొందుపరిచామన్నారు. 26 మున్సిపాలిటీలకు కేంద్రం అవార్డులు ఇచ్చింది. కొత్త పురపాలక చట్టం తెచ్చిన సీఎం కేసీఆర్‌దే ఈ ఘనత అని తెలిపారు. తొమ్మిదేండ్లలో పురపాలక శాఖ ద్వారా రూ.1.21 లక్షల కోట్లు ఖర్చు చేశామన్నారు. ఈ పదేండ్లలో 462 శాతం ఎక్కువ ఖర్చు చేశామని తెలిపారు. ఈ పదేండ్లలో చట్టబద్దంగా రావాల్సింది తప్ప కేంద్రం రూపాయి కూడా అదనంగా ఇవ్వలేదు అని పేర్కొన్నారు. ఏ రంగం తీసుకున్నా గతంలో కంటే అనేక రెట్లు ఎక్కువ ఖర్చు చేశామని స్పష్టం చేశారు. మౌలిక వసతుల కల్పనలో గణనీయమైన వృద్ధి సాధించాం. ఈ పదేండ్లలో గణనీయమైన, గుణాత్మకమైన తేడా కనిపిస్తుందన్నారు. అభివృద్ధి కోసం అనేక ఎస్‌పీవీలు ఏర్పాటు చేశామని కేటీఆర్ తెలిపారు. ఎస్ఆర్‌డీపీ ద్వారా 35 వరకు ఫ్లై ఓవర్లు నిర్మించామని గుర్తు చేశారు. ఉప్పల్, అంబర్‌పేట ఫ్లై ఓవర్లను జాతీయ హైవే సంస్థ పూర్తి చేయలేకపోతుందన్నారు. తాము 35 ఫ్లై ఓవర్లు పూర్తి చేస్తే, వాళ్లు 2 కూడా చేయలేకపోతున్నారు. హైదరాబాద్‌లో ప్రధాన రహదారుల నాణ్యత పెరిగిందని కేటీఆర్ తెలిపారు. వరద ఇబ్బందులను తగ్గించేందుకు చర్యలు తీసుకుంటున్నాం అని కేటీఆర్ పేర్కొన్నారు. చెరువుల సుందరీకరణను పెద్ద ఎత్తున చేపట్టాం. ఎస్ఎన్‌డీపీ కింద నాలాలను అభివృద్ధి చేస్తున్నాం. 150 కాలనీలు గతంలో ముంపు వల్ల ఇబ్బంది పడేవి. ఎస్ఎన్డీపీ వల్ల ఈ ముంపు బాధ తప్పింది. హైదరాబాద్ చుట్టూ ఉన్న మున్సిపాలిటీల్లో రూ.238 కోట్లతో 19 పనులు చేపట్టాం. ఏడు పనులు పూర్తయ్యాయి. మిగతావి కూడా పూర్తి చేశాం. హైదరాబాద్ నగరంలో 2050 నాటికి తాగునీటి సమస్య లేకుండా ఏర్పాట్లు చేస్తున్నాం. ఓఆర్ఆర్ పరిధిలో కూడా నీళ్లు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నాం అని కేటీఆర్ తెలిపారు. సెప్టెంబర్ నాటికి ఎస్‌టీపీలు పూర్తి చేస్తామన్నారు కేటీఆర్. తడి చెత్త నుంచి ఎరువులు తయారు చేస్తున్నాం. అన్ని పట్టణాల్లో సెంట్రల్ లైటింగ్ సిస్టమ్‌ను ఏర్పాటు చేస్తున్నాం. అన్ని పట్టణాల్లో ఇంటిగ్రేటెడ్ వెజ్, నాన్ వెజ్ మార్కెట్లు నిర్మిస్తున్నాం. ఇప్పటికే పలు చోట్ల ఈ మార్కెట్లు అందుబాటులోకి వచ్చాయని కేటీఆర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జయేశ్ రంజన్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

### భారీ వర్ష సూచన..

ప్రస్తుతం వర్షాకాలం నేపథ్యంలో అన్ని రకాలుగా సిద్ధంగా ఉండాలని జీహెచ్ఎంసీ అధికార యంత్రాంగాన్ని రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ ఆదేశించారు. ఈ వారాంతం నుంచి భారీ వర్ష సూచన ఉన్న నేపథ్యంలో జీహెచ్ఎంసీ అంతర్గత విభాగాలతో పాటు ఇతర శాఖలతో కలిసి వర్షాల వల్ల ఎదురయ్యే పరిస్థితులను ఎదురొనేందుకు సమన్వయంతో పని చేయాలని కేటీఆర్ సూచించారు. జీహెచ్ఎంసీ పరిధిలో ఇటీవల ప్రారంభించిన వార్డు కార్యాలయాల వ్యవస్థపై మంత్రి కేటీఆర్ బుధవారం సాయంత్రం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి వస్తున్న స్పందనను అధికారుల ద్వారా మంత్రి తెలుసుకున్నారు. ఈ సమావేశంలోనే వర్షాలపై కూడా కేటీఆర్ సమీక్షించారు. పారిశుధ్య నిర్వహణకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని కేటీఆర్ అధికారులను ఆదేశించారు. ఈ ప్రక్రియలో అత్యంత కీలకమైన పారిశుద్ధ్య కార్మికులతో సమావేశం ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. ఎక్కడికక్కడ అధికారులు పారిశుద్ధ్య కార్మికులతో భోజన సమావేశాలు ఏర్పాటు చేసుకొని, వారి సేవలకు అభినందనలు తెలుపుతూనే, నగర పారిశుద్ధ్యన్ని మరింతగా మెరుగుపరిచేందుకు తీసుకోవాల్సిన చర్యలపైన దిశా నిర్దేశం చేయాలని అధికారులకు మంత్రి కేటీఆర్ ఆదేశాలు జారీ చేశారు.

# శ్రీ చైతన్య టెక్నో, గ్రీన్‌వుడ్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

- బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు సుందరయ్య

హుజూర్‌నగర్,జూలై5,మనంన్యూస్: హుజూర్‌నగర్ పట్టణంలోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్, గ్రీన్‌వుడ్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు వీరమల్ల సుందరయ్య బుధవారం జిల్లా విద్యాశాఖ, మండల విద్యాశాఖ అధికారులకు, కలెక్టర్‌కు, మోటర్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్, ఎంపీపీకి వినతిపత్రం అందజేశారు. శ్రీ చైతన్య టెక్నో, గ్రీన్‌వుడ్ పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా విద్యార్థుల తల్లిదండ్రుల నుండి అధిక ఫీజు వసూలు చేయడమే కాకుండా నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలలనే పాఠ్యపుస్తకాలు, నోట్‌పుస్తకాలు, యూనిఫాంలు అమ్ముతున్నారని, స్కూల్ బస్సులలో పరిధికి మించి విద్యార్థులను ఎక్కిస్తున్నారని, క్లాస్‌రూంలలో కనీస సౌకర్యాలు కల్పించకుండా అధిక ఫీజులు వసూలు చేస్తున్న ఈ రెండు పాఠశాలలపై సంబంధిత శాఖ అధికారులు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలన్నారు.

## ఫోక్స్ నేరస్తునికి 20ఏళ్ల జైలు శిక్ష

• జిల్లా ఎస్పీ రక్షిత కృష్ణ మూర్తి



వనపర్తి ప్రతినిధి, జులై 5 (మనం న్యూస్) : అత్యాచారం, ఫోక్సో కేసులో నేరస్తునికి 20 సంవత్సరాల 6 నెలలు కఠిన కారాగార జైలు శిక్షతోపాటు రూ. 2వేల జరిమానా విధించినట్లు జిల్లా ఎస్పీ రక్షిత కృష్ణ మూర్తి తెలిపారు.పశ్చిమబెంగాల్‌రాష్ట్రం,హల్సంపర గ్రామం, ముర్షిదాబాద్ జిల్లాకు చెందిన మచ్చున్ షేక్ తండ్రి తచన్ షేక్(48). కేసు వివరాలను జిల్లా ఎస్పీ బుధవారం వివరించారు. గతేడాడి ఏప్రిల్ 20న ఫిర్యాదురాలు కూతురుపై నేరస్తుడు చుట్టు పక్కల ఎవరూ లేనిది గమనించి పాపను తన ఇంట్లోకి తీసుకెళ్లి శారీరకంగా హింసించి పాపతో అసభ్యంగా ప్రవర్తించి నానా ఇబ్బందులకు గురి చేశాడని దరఖాస్తు ఇచ్చిందన్నారు. అప్పటి ఎస్.ఐ మంజునాథ్‌రెడ్డి కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారని, అప్పటి, ప్రస్తుతం ఉన్న వనపర్తి డిఎస్పీ ఆనంద్ రెడ్డి కేసు తదుపరి పరిశోధన పూర్తి చేసి పై నేరస్తుని అరెస్టు చేసి జ్యుడీషియల్ డిమాండ్‌కు పంపించడం జరిగిందన్నారు. తదుపరి పరిశోధన పూర్తి చేసి కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేశారని, ఆ రోజు నుండి ఈ రోజు వరకు కేసు విచారణ జరిగింద ని ప్రిన్సిపల్ డిసిటక్ అండ్ సెషన్స్ జడ్జి వనపర్తి సునీత ఇరువురి వానదలు విన్న తర్వాత ఈ రోజు నేరస్తునిపై నేరం రుజువైనందున 20 సంవత్సరాల 6 నెలల కఠిన కారాగార జైలు శిక్ష, రూ. 2వేల జరిమానా విధించారని తెలిపారు. ఈ కేసులో వనపర్తి డిఎస్పీ ఆనంద్ రెడ్డి, సాక్షులు మోటివేట్ చేయడం జరిగిందన్నారు. నేరస్తునికి జైలు శిక్ష పడడానికి పబ్లిక్ ప్రాసిక్యూటర్ బి. చంద్రశేఖర్ రావు తన వాదనలు వినిపించారు. కానిస్టేబుళ్లు మణ్యం కొండ, కోర్టు లైసెన్ ఆఫీసర్, హెడ్ కానిస్టేబుల్ సత్యం సహకరించారు. ఈ సందర్భంగా కేసు ఇన్వెస్టిగేషన్ చేసిన పోలీసు అధికారులను, ప్రాసిక్యూషన్ సమయంలో సపోర్ట్ చేసిన పబ్లిక్ ప్రాసిక్యూటర్‌ను, కోర్టు విధులు నిర్వహించే పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ రక్షిత కృష్ణ మూర్తి అభినందించారు.

## నాగర్ కర్నూల్ డిపోకు అవార్డు పంట



నాగర్ కర్నూల్ ప్రతినిధి, జులై 05 (మనం న్యూస్) : నాగర్ కర్నూల్ ఆర్టీసీ డిపోను అవార్డుల పంట వరించింది. ఆర్టీసీ డిపోకు అధిక ఆదాయం సాధించేందుకు ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులను ఆర్టీసీ యాజమాన్యం హైదరాబాద్‌లోని ఆర్టీసీ కళ్యాణ మండపంలో బుధవారం ఘనంగా సత్కరించారు. కార్యక్రమానికి ఆర్టీసీ ఎం.డి సజ్జనార్, ఉన్నతాధికారులు హాజరై ఉద్యోగులకు అవార్డులు అందజేశారు. ఉత్తమ ప్రగతి చక్ర రాష్ట్ర స్థాయి అవార్డులో నాగర్ కర్నూల్ డిపో నుండి కె సత్తయ్య డ్రైవర్ సేఫ్టీ వార్డెన్‌కు ఎంపికయ్యారు. సంక్రాంతి ఛాలెంజ్ విభాగంలో కండక్టర్ వి. జగన్మోహన్, డ్రైవర్ ఆంజనేయులు అవార్డులు అందుకుతున్నారు. దసరా ఛాలెంజ్ అవార్డుల విభాగంలో ఎం.ఎస్ రెడ్డి డ్రైవర్, పి. గోవర్ధన్ రెడ్డి డ్రైవర్ ఎంపికయ్యారు. దసరా ప్రత్యేక సర్వీసుల ఆపరేషన్ విభాగంలో అధికారుల రాష్ట్ర స్థాయి అవార్డును డిపో మేనేజర్ బి. దమర్ సింగ్ అందుకున్నారు. దరమ్ సింగ్ ఆధ్వర్యంలో డిపోలోనే అధికారుల, ఉద్యోగుల సమిష్టి కృషితో ఈ అవార్డులు సాధించడం పట్ల నాగర్ కర్నూల్ డిపోలోని ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు. డిపో ఉద్యోగుల సమిష్టి కృషితో భవిష్యత్తులో మరిన్ని అవార్డులు పొంది ప్రగతి పథకంలో నిలవాలని ఆకాంక్షించారు.

## పోడు భూముల పట్టాలను పంపిణీ చేసిన జడ్పీ చైర్ పర్సన్



కొమురంభీమ్ ఆసిఫాబాద్, జులై 5 (మనం న్యూస్):కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా జైనూరు మండలం మార్లవాయి గ్రామంలో జడ్పీ చైర్ పర్సన్ కోవ లక్ష్మి చేతుల మీదుగా బుధవారం 83 మంది రైతులకు పోడు భూముల పట్టాలను అందించారు. ఈ కార్యక్రమంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత కనకరాజు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కనక యాదవరావు, పార్టీ ప్రెసిడెంట్ ఇంతియాజు లాల, ఎంపిపి కుమ్రం తిరుమల, సర్పంచ్ కనక ప్రతిభ వెంకటేశ్వర్ రావు, బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## హరితహార లక్ష్యం పూర్తి చేయాలి

• ఎంపీపీ పార్వతికొండానాయక్



మఠంపల్లి, జూలై 05, మనంన్యూస్: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న హరితహర కార్యక్రమంలో భాగంగా మండలంలో 100శాతం లక్ష్యంగా మొక్కలు నాటాలని ఎంపీపీ పార్వతికొండానాయక్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో స్థానిక ప్రజాప్రతినిధులు వివిధ శాఖల అధికారులతో హరితహారం కార్యక్రమంపై సమీక్ష జరిపారు. ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలని, నాటిన ప్రతిమొక్కను సంరక్షించుకోవాలని, ప్లాస్టిక్ వ్యర్థాల నియంత్రణలో ప్రజలందరూ భాగస్వాములై పర్యావరణ పరిరక్షణకు సహకరించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జానకిరాములు, ప్రత్యేక అధికారి సందీప్, ఎంపీవో ఆంజనేయులు, ఏపీవో ఉమ, ఏపీఎం సౌజన్య, ఫీల్డ్ అసిస్టెంట్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల ఉత్పత్తిపై కఠిన చర్యలు

• జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



వనపర్తి ప్రతినిధి, జులై 5 (మనం న్యూస్) : జిల్లాలో మాదక ద్రవ్యాల ఉత్పత్తి, వాటి వాడకంపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ పేర్కొన్నారు. నశాముక్త్ భారత్‌లో భాగంగా ఐ.డి.ఓ.సి సమావేశ మందిరంలో నార్కోటిక్స్ కమిటీ జిల్లా స్థాయి సమన్వయ సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. సమావేశానికి జిల్లా కలెక్టర్ అధ్యక్షత వహించగా, జిల్లా ఎస్పీ రక్షిత కృష్ణ మూర్తి కన్వీనర్‌గా వ్యవహరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో మాదక ద్రవ్యాల వాడకం, నియంత్రణ కోసం నార్కోటెక్ జిల్లా స్థాయి కమిటీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇందులో భాగంగా నేడు మొదటి సమావేశం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. వనపర్తి జిల్లాలో గంజాయి ఉత్పత్తి లేదా ఇతర మత్తు పదార్థాలు తయారు చేయడం, ఇతర ప్రాంతాల నుండి రవాణా కావడం, వాటిని స్వీకరిస్తున్న వారి వివరాలు రాబట్టేందుకు టాస్క్ ఫోర్స్ టీం పని చేస్తుందన్నారు. సమాచారం తెలుసుకోవడమే గాకుండా సమాచారం అందిన వెంటనే దాడి చేసి పట్టుకునేందుకు సిద్ధంగా ఉంటారని తెలిపారు. ముఖ్యంగా విద్యాలయాలపై దృష్టి పెట్టాలని, విద్యార్థులకు మాదక ద్రవ్యాల వాడకం వల్ల జరిగే అనర్థాలు, చట్ట ప్రకారం తీసుకునే చర్యలపై అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం జిల్లా ఎస్పీ రక్షిత కృష్ణమూర్తి మాట్లాడుతూ.. మాదక ద్రవ్యాల వినియోగం, ఉత్పత్తిపై ఉక్కపాదం మోపేందుకు ప్రత్యేక బృందం సిద్ధంగా ఉందన్నారు. ప్రతి నెలా కమిటీ సమావేశం ఏర్పాటు చేసుకొని తమకు అందిన సమాచారాన్ని పంచుకోవడం, ఎప్పటికప్పుడు కొత్త ఆలోచనతో ముందుకెళ్లడం జరగాలన్నారు. జిల్లాలో ఎవరైనా మాదక ద్రవ్యాలు వాడుతున్నట్లు తెలిసిన లేదా ఉత్పత్తి చేస్తున్నట్లు తెలిసిన వెంటనే 100కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని తెలిపారు. సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని అన్నారు. సమావేశంలో ఆర్డీఓ పద్మావతి, డ్రగ్ ఇన్‌స్పెక్టర్ ర ష్మీ, సెంట్రల్ ఇంటలిజెన్స్ బ్యూరో డిఎస్‌పి అవినాష్, ఎస్.ఐ, ఎఫ్ ఆర్ ఓ మహేందర్, ఇంటర్మీడియట్ నోడల్ అధికారి జాకీర్ హుస్సేన్, విద్యా శాఖ, వ్యవసాయ శాఖకు సంబంధించిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యశ్రీ కన్నా ఆయుష్మాన్ భారత్ బేష్

• బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి. కృష్ణ



వనపర్తి ప్రతినిధి, జులై 05 (మనం న్యూస్) : ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అమలు చేస్తున్న ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య శ్రీ పథకం కన్నా ఎంతో ఉపయోగకరమైందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి. కృష్ణ అన్నారు. బిజెపి 9ఏళ్ల పాలనపై మహాజన్ సంపర్క్ అభియాన్ పేరిట నిర్వహిస్తున్న ఇంటింటికి బిజెపిలో భాగంగా చందాపూర్ గ్రామంలోని 163, 164, 165, 166 పోలింగ్ బూత్ పరిధిలో బుధవారం ఇంటింటి ప్రచారం చేస్తూ కరప్రతాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ అమలు చేస్తున్న ఆయుష్మాన్ భారత్ పథకం తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి వ్యక్తికి ఏటా రూ. 5లక్షల నగదు రహిత బీమా సౌకర్యం అందుతుందన్నారు. దేశంలోని 29 రాష్ట్రాలు, 6 కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఆయుష్మాన్ భారత్ అమలు అవుతుంద తెలిపారు. తెలంగాణ రాష్ట్రం సైతం అమలు చేయాలని ప్రధాని సూచించినా సిఎం కేసిఆర్ అమలు చేయడం లేదని విమర్శించారు. ఆయుష్మాన్ భారత్ పథకం కింద అనేక రకాల జబ్బులకు ప్రజలకు వైద్య సదుపాయం లభిస్తుందని, వృత్తిరీత్యా, వ్యాపారరీత్యా బయటి రాష్ట్రాల్లో ఉన్న తెలంగాణ ప్రజలు దేశంలో ఎక్కడైనా రూ. 5లక్షల నగదు రహిత వైద్య సేవలు పొందే అవకాశాన్ని కోల్పోతున్నారని, కరోనా సమయంలో ఆయుష్మాన్ భారత్ పథకం అమలు చేసినట్లయితే వేలాది మంది కరోనా చనిపోయే వాళ్లు కాదన్నారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రామన్న, వెంకటేశ్వర రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి, మీడియా ఇన్‌ఛార్జీ పెద్ది రాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు పోలెమోని బాలరాజు, మండల ప్రధాన కార్యదర్శి చిన్న నరసింహ, బూత్ కమిటీ అధ్యక్షులు పోలేమోని డాకేష్, నారాయణ, సతీష్ అశోక్, సభ్యులు ఎల్లస్వామి, బాలకృష్ణ, హరి రెడ్డి, సంపత్ కుమార్, రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాను

• ప్రజలకు తూడి మేఘా రెడ్డి హామీ



వనపర్తి ప్రతినిధి, జులై 05 (మనం న్యూస్) : గ్రామంలోని సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని వనపర్తి నియోజవర్గ నాయకుడు తూడి మేఘా రెడ్డి ప్రజలకు హామీ ఇచ్చారు. అడ్డాకుల మండలంలోని బలిద్ పల్లి, కన్మనూర్ గ్రామాలను వనపర్తి నియోజకవర్గ నాయకులు తూడి మేఘా రెడ్డి బుధవారం ఉదయం సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మేఘా రెడ్డికి శాలువా కప్పి ఘన స్వాగతం పలికారు. తెలంగాణ సాధించుకున్నామే తప్పా గ్రామంలోని సమస్యలు పరిష్కారం కాలేదని గ్రామస్తులు మేఘా రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. మేఘా రెడ్డి స్పందిస్తూ.. గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకొస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. బలిద్ పల్లి గ్రామంలో కిడ్నీ సమస్యతో బాధపడుతున్న బోయ మణెమ్మ కుటుంబాన్ని పరామర్శించి చికిత్స నిమిత్తం రూ. 5వేల నగదులను కుటుంబ సభ్యులకు అందజేశారు. అలాగే కన్మనూర్ గ్రామంలో రాజవర్ధన్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించారు. కార్యాక్రమంలో పెద్దమందడి సింగిల్ విండో మాజీ అధ్యక్షులు సత్యారెడ్డి, సాయి చరణ్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సభ్యులు రమేష్ గౌడ్, మద్దిగట్ల మాజీ ఎంపిటిసి సభ్యులు రామచంద్రయ్య గౌడ్, యువకులు, గ్రామస్తులు ఉన్నారు.

## అపరిష్కృత సమస్యలపై కదం తొక్కిన పెన్షనర్లు

• భారీ నిరసన ప్రదర్శన, ధర్నా




నేలకొండపల్లి, జూలై 05 (మనం న్యూస్) : అనేక ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ పాలేరు డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం పెన్షనర్లు కదం తొక్కారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తాము ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ప్లకార్డులు చేతబట్టి నేలకొండపల్లి పట్టణంలో భారీ ప్రదర్శన, ర్యాలీ నిర్వ హించారు. అనంతరం స్థానిక ఎస్టిఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గోపీచంద్, నెల్లూరి వీరబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యాయని విమర్శించారు. పెరిగిన ధరలతో ప్రభుత్వాలు ఇస్తున్న పెన్షన్ ఏమాత్రం సరిపోక పెన్షనర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు స్పందించి ఈపీఎస్ పెన్షనర్లకు కనీస పెన్షన్ 9000 రూపా యలు చెల్లించాలని, ప్రతి నెల మొదటి తేదీనే పెన్షన్ చెల్లించాలని, కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, కమ్యూటేషన్ లీవ్ ఎన్ క్యాష్ మెంట్, గ్రాడ్యుటి, కరువుభత్యం ఏరియర్స్, పిఆర్సి ఏరియర్స్ గత ప్రభుత్వాలు చెల్లిం చినట్లు వాయిదాలలో కాకుండా ఏక మొత్తంలో నెలలోపే చెల్లించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన హెల్త్ స్కీమ్ క్రింద అన్ని కార్పొరేట్ వైద్యశాలలో నాణ్యమైన వైద్యం అందించాలని, రెండు లక్షల గరిష్ట పరిమితిని ఎత్తివేసి ఆయా జబ్బులకు ఎంత ఖ్చతే అంత ప్రభుత్వమే భరించాలని, ఉద్యోగులు పెన్షనర్ల నుండి కాంట్రిబ్యూషన్ వ సూలు లేకుండా చూడాలన్నారు. 2018 వేతన స్కేల్ల గడువు జూన్ 30తో ముగుస్తున్నందున 2023 వేతన సవరణ కమిషన్‌ని సవరించి 30 శాతం ఐఆర్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా నాయకులు రాజేంద్రప్రసాద్, వెంకట్ రామారావు, శివరాం ప్రసాద్, పాలేరు డివిజన్ అధ్యక్షులు ఏటుకూరి రామారావు, గౌరవాధ్యక్షులు వల్లంచెట్ల భాస్కరరావు, కార్య దర్శి సిహెచ్ భాస్కర్ రెడ్డి, డివిజన్ నాయకులు పాలడుగు పూర్ణచంద్ర ప్రసాద్, మానుకొండ దుర్గారావు, దాసరి స్వామినాథం, మంకెనపల్లి నరసింహారావు, ఏలూరి కోదండ రామారావు, పుసులూరి భాస్కర్ రావు, తోటరామయ్య, ఏలూరి సురేష్, చావా వీరశేఖరరావు, ఏలూరి హను మంతరావు, నామవరపు పిచ్చయ్య, నున్న జనార్దన్, వెంకటేశ్వర్లు తదిత రులు పాల్గొన్నారు, ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల, పెన్షనర్ల సంఘం మండల నాయకులు కళ్యాణ సుదర్శన్ రావు, రంగారావు సంఘీ భావం తెలియజేశారు.

## టీడీపీ పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేయాలి

• నల్గొండ పార్లమెంట్ టీడీపీ అధికార ప్రతినిధి నరేందర్‌గౌడ్



హుజూర్‌నగర్, జూలై 05, మనంన్యూస్: వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తెలం గాణ రాష్ట్రంలో టీడీపీ అధికారమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు సైని కులా పనిచేయాలని నల్గొండ పార్లమెంట్ టీడీపీ అధికార ప్రతినిధి నరేంద ర్‌గౌడ్ అన్నారు. నల్గొండలో జరిగే పార్లమెంట్ నియోజకవర్గ పార్టీ సమావే శానికి హుజూర్‌నగర్ టీడీపీ శ్రేణులు నరేందర్‌గౌడ్ నాయకత్వంలో తరలి వెళ్ళారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్గొండ పార్లమెంట్ పరి ధిలోని అన్ని నియోజకవర్గాల్లో టీడీపీ పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచే యాలని పిలుపునిచ్చారు. నల్గొండ తరలివెళ్ళినవారిలో టీడీపీ నాయకులు యలక వెంకటేశ్వర్లు, పొందూరు సత్యనారాయణ, ఐల వెంకన్న, దొంతగాని సోములు, వెంకటేశ్వర్లు, బత్తిని నాగరాజులు ఉన్నారు.

## 7న జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం

• జెడ్పీ చైర్మన్

నారాయణ పేట ప్రతినిధి, జులై 05 (మనం న్యూస్) : ఈ నెల 7న జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని ఉదయం 10:30గంటలకు నిర్వహించనున్నట్లు జెడ్పీ చైర్మన్ వనజమ్మ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ సింగారం చౌరస్తా, డిఆర్‌డిఏ కార్యాలయం దగ్గర జరిగే సర్వసభ్య సమావేశానికి సభ్యులు, అధికారులు విధిగా హాజరు కావాలని ఆమె కోరారు.

## విత్తనాల పంపిణీ చేసిన ఎంపిపి



కొమురంభీమ్ ఆసిఫాబాద్, జులై 5 (మనం న్యూస్):మండలంలోని వావుదాం, మోతుగూడ గ్రామాలకు చెందిన రైతులకు బుధవారం ఆసిఫాబాద్ ఎంపిపి అరిగెల మల్లికార్జున్ యాదవ్, వ్యవసాయశాఖ అధికారులతో కలిసి రాయితీపై కంది విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రైతులను అభివృద్ధి పరచడానికి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెడుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రాయితీపై అందిస్తోన్న విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఖాదర్, సింగిల్విండో చైర్మన్ అలైబీన్ అహ్మద్,సర్పంచ్ సువర్ణ, నాయకులు వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వేంకటేశ్వరస్వామి కళ్యాణమహోత్సవం



వీణవంక- జూలై 05 (మనం న్యూస్): మండలంలోని మామిడాలపల్లి గ్రామంలోని శ్రీ భూ-నీలసమేత శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో బుధవారం స్వామివారి జన్మనక్షత్రమెన శ్రవణమును పురస్కరించుకొని ఆలయ అర్చకులు సంతోష్‌చార్యులు, నర్సింహచార్యులు స్వామివారికి అభిషేకం చేశారు. అనంతరం అమ్మవార్లకు స్వామి వారికి పట్టువస్త్రాలు,పూలమాలలతో విశేషఅలంకరణ చేసి వేదమంత్రాల మధ్య కళ్యాణం జరిపారు. ఈ కళ్యాణమహోత్సవానికి రామో జు సత్యనారాయణ -శైలజ, పాకాల లక్ష్మారెడ్డి -రమాదేవి లు దాతలుగా వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ వైస్ చైర్మన్ గాదె రమణారెడ్డితో పాటు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## గృహలక్ష్మి పథకంలో ఇంటి నిర్మాణానికి రూ.5లక్షలు ఇవ్వాలి

• సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు




హుజూర్‌నగర్, జూలై 05, మనం న్యూస్: తెలంగాణ ప్రభుత్వం గృహలక్ష్మి పథకం ద్వారా ఇంటి నిర్మాణానికి రూ. 3లక్షలు కాకుండా రూ. 5లక్షలు కేటాయించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. పట్టణంలోని సీపీఐ కార్యాల యంలో బుధవారం జరిగిన సమావేశంలో ఆయన హజరై మాట్లాడుతూ గృహలక్ష్మి పథకం క్రింద రూ. 3లక్షలు కేటాయిస్తే ఆ డబ్బులు దేనికి సరిపోవని ప్రభుత్వం పునరాలోచన చేసి రూ. 5లక్షలు పెంచాలన్నారు. రేషన్‌కార్డులు కొత్తవి మంజూరు చేయాలని, దళితబంధు, బీసీ రుణాలలో రాజకీయా నాయకుల ప్రమేయం లేకుండా అర్హులైన వారిని గుర్తించి ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మికసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ధనుంజయనాయుడు, పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, యల్లావుల రమేష్, చిలకరాజు శ్రీను, జక్కుల శ్రీనులు పాల్గొన్నారు.

## ఆధార్ నమోదు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

• పోస్టల్ సబ్‌డివిజన్ ఇన్‌స్పెక్టర్ సందీప్

హుజూర్‌నగర్, జూలై 5, మనం న్యూస్: పట్టణంలోని ఉప తపాలా కార్యాలయంలో పునఃప్రారంభించిన ఆధార్ నమోదు కేంద్రాన్ని పరిసర ప్రాంతప్రజలు సద్వినియోగం చేసుకోవాలని హుజూర్‌నగర్ పోస్టల్ సబ్‌డివిజన్ ఇన్‌స్పెక్టర్ జి.సందీప్ అన్నారు. బుధవారం స్థానిక ఉప తపాలా కార్యాలయంలో కేంద్రప్రభుత్వం కొత్తగా ప్రకటించిన ఆధార్ సవరణలో భాగం గా 10సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరూ ఆధార్‌కార్డును నవీకరించుకోవాలని తెలిపారు. ఈ నమోదు కేంద్రంలో పేరు, పుట్టినతేది, చిరునామా, మొబైల్ నెంబర్, వేలిముద్రలు, ఫోటో మార్పులు చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో హుజూర్‌నగర్ సబ్ పోస్టుమాస్టర్ షేక్. ఖాజామీయా, తపాలా సిబ్బంది దేవదాస్, మహేష్, పోస్టుమెన్‌లు కల్పన, నరేష్, గణేష్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.



# అండర్సన్ అవుట్..!

## యాషెస్ సిరీస్ మూడో టెస్టుకు జట్టును ప్రకటించిన ఇంగ్లండ్..

యాషెస్ సిరీస్‌లో మూడో టెస్టు కోసం ఇంగ్లండ్ జట్టును ప్రకటించింది. ఆస్ట్రేలియాతో మూడో టెస్టు నేడు (గురువారం) నుంచి హెడింగ్లీ (లీడ్స్)లో మొదలుకానున్నది. ప్రస్తుతం ఈ సిరీస్‌లో ఇంగ్లండ్ 0-2తో వెనుకంజలో ఉంది. మూడో టెస్టులో ఓడినా.. లేదంటే మ్యాచ్ డ్రాగా ముగిసినా యాషెస్ కప్ ఆస్ట్రేలియాకే దక్కుతుంది. ఈ పరిస్థితుల్లో యాషెసును కాపాడుకునేందుకు తప్పనిసరిగా మూడో టెస్టులో తప్పక గెలవాల్సిన పరిస్థితి.

ఈ క్రమంలో మూడోటెస్టు కోసం జట్టును ప్రకటించిన బోర్డు.. సీనియర్ బౌలర్ జేమ్స్ అండర్సన్‌తో పాటు యువ ఫాస్ట్ బౌలర్ జోష్ టమ్‌పై వేటు వేసింది. అదే సమయంలో వైస్ కెప్టెన్ ఒలీపోప్ గాయం కారణంగా మొత్తం సిరీసుకు దూరమయ్యాడు. ముగ్గురి ప్లేస్‌లో క్రిస్ వోక్స్, మార్క్వుడ్, మొయిన్ అలీని తిరిగి జట్టులోకి తీసుకున్నది. అండర్సన్ చివరి రెండు టెస్టుల్లో మూడు వికెట్లను మాత్రమే తీయగలిగాడు. ఇదిలా ఉండగా మార్క్వుడ్ ఇప్పటి వరకు ఇంగ్లండ్ తరఫున 28 టెస్టులు ఆడాడు. మొత్తం 90 వికెట్లు తీశాడు. చివరిసారిగా ఇంగ్లండ్ తరఫున డిసెంబర్ 2022లో పాక్తో టెస్ట్ మ్యాచ్ ఆడాడు.

ఇక క్రిస్ వోక్స్ ఏడాది తర్వాత మ్యాచ్ ఆడబోడుతున్నాడు. చివరిసారిగా మార్చి 2022లో వెస్టిండిస్తో జరిగిన మ్యాచ్‌లో కనిపించాడు. వోక్స్ 45 టెస్టుల్లో 130 వికెట్లు పడగొట్టాడు. సెంచరీ సహాయంతో 1,675 పరుగులు కూడా చేశాడు. మరో వైపు ఒలీపోప్ భుజం గాయం కారణంగా సిరీసుకు దురయ్యాడు. అతని పేస్‌లో మూడో స్థానంలో ఎవరు బ్యాటింగుకు దిగుతారనే ప్రశ్నార్థకంగా మారింది. ఇంగ్లండ్ స్పెషలిస్ట్ బ్యాట్స్‌మెన్‌ను జట్టులోకి తీసుకోకపోవడంతో హ్యారీ బ్రూక్‌ను మూడో స్థానంలో బ్యాటింగుకు పంపే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది.

మూడో టెస్టుకు ఆస్ట్రేలియా జట్టు..
జాక్ క్రాలీ, బెన్ డకెట్, హ్యారీ బ్రూక్, జో రూట్, జానీ బెయిర్‌స్టో, బెన్ స్టోక్స్ (సీ), మొయిన్ అలీ, క్రిస్ వోక్స్, మార్క్ వుడ్, ఒలీ రాబిన్సన్, స్టువర్ట్ బ్రాడ్.

# చీఫ్ సెలెక్టర్‌గా అజిత్ అగార్కర్ ఎంపిక..

## రూల్స్‌ను బీసీసీఐ బ్రేక్ చేసిందా..?



భారత జట్టు మెన్స్ క్రికెట్ టీం సెలక్షన్ కమిటీ చీఫ్ సెలెక్టర్గా భారత మాజీ ఫాస్ట్ బౌలర్ అజిత్ అగార్కర్ని బీసీసీఐ నియమించిన విషయం తెలిసిందే. నాలుగు నెలల నుంచి ఖాళీగా ఉన్న పోస్టులను ఎట్టకేలకు బీసీసీఐ మంగళవారం భర్తీ చేసింది. ఇంతకు మందు చీఫ్ సెలెక్టర్గా కొనసాగిన చేతన్ శర్మ ఓ టీవీ న్యూస్ ఛానెల్ స్టింగ్ ఆపరేషన్ చేయడంతో తప్పుకోవాల్సి వచ్చింది. అప్పటి నుంచి శివసుందర్ దాస్ను తాత్కాలిక చీఫ్ సెలెక్టర్గా వ్యవహరిస్తున్నారు. అయితే, అజిత్ అగార్కర్ను చీఫ్ సెలెక్టర్గా ఎంపిక చేసేందుకు బీసీసీఐ రూల్స్ బ్రేక్ చేసిందనే విమర్శలు వచ్చాయి.

అగార్కర్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ కమిటీలో ఇప్పటికే సుబ్రొతో బెనర్జీ (ఈస్ట్ జోన్), ఎస్ శరత్ (సౌత్ జోన్), శివసుందర్ దాస్ (ఈస్ట్ జోన్), సలీల్ అంకోలా (వెస్ట్ జోన్) ఉన్నారు. అగార్కర్ స్వస్థలం వెస్ట్ వెస్ట్ జోన్ పరిధిలోకి వస్తుంది. ఒకే జోన్ నుంచి ఇద్దరు సెలెక్టర్లు కొనసాగుతున్నారు. వెస్ట్ జోన్ నుంచి సలీల్ అంకోలా తర్వాత అగార్కర్ ఎంపికయ్యాడు. నార్త్ జోన్, సెంట్రల్ జోన్ నుంచి ఎవరూ లేరు. వాస్తవానికి అన్ని ప్రాంతాల నుంచి సెలెక్టర్లు ఉండాలి. కానీ, నార్త్, సెంట్రల్ జోన్ నుంచి ఎవరూ సెలెక్టర్ పదవి కోసం దరఖాస్తు చేసుకోలేదు.

ఈ పరిస్థితుల్లో ఐదు జోన్ల నుంచి ఐదుగురు సెలెక్టర్లను నియమించే పాత పద్ధతిని పక్కన పెట్టడం తప్ప బీసీసీఐకి మరోమార్గం లేకపోయింది. లోధా కమిటీ సిఫారసుల మేరకు ఈశాన్య జోన్ను ఏర్పాటు చేశారు. ఒక ప్రాంతం నుంచి ఇద్దరు సెలక్టర్లను ఎంపిక చేయడంలో భారత క్రికెట్ బోర్డు ఎలాంటి నిబంధనలు ఉల్లంఘించలేదని సంబంధిత వర్గాలు తెలిపాయి. ఆర్‌ఎం లోధా కమిటీ సిఫారసుల ప్రకారం.. తయారైన బీసీసీఐ రాజ్యాంగంలో ప్రాంతీయ ప్రాతిపదికన సెలెక్టర్ల నియమానికి సంబంధించి అలాంటి నియమం లేదని, ఈ పరిస్థితుల్లో బీసీసీఐ ఎలాంటి నిబంధనలు ఉల్లంఘించలేదని పేర్కొన్నాయి.

వాస్తవానికి లోధా కమిటీ ముగ్గురు సెలెక్టర్లను మాత్రమే ఉండాలని సిఫారసు చేసింది. అయితే, దీన్ని బీసీసీఐ అంగీకరించ లేదు. ఐదుగురు సెలెక్టర్ల సంప్రదాయాన్ని కొనసాగిస్తూ వస్తున్నది. జూన్ 22న సెలక్షన్ కమిటీ చైర్మన్ పదవికి దరఖాస్తులను ఆహ్వానిస్తూ బీసీసీఐ ప్రకటన జారీ చేసింది. ఇందులో ఏ జోన్ నుంచి దరఖాస్తు చేసుకోవాలో మాత్రం పేర్కొనలేదు. చీఫ్ సెలెక్టర్ పదవి కోసం దరఖాస్తు చేసుకునే వ్యక్తి కనీసం ఏడు టెస్టులు, లేదంటే 30 ఫస్ట్క్లాస్ మ్యాచ్లు, లేదా 10 వన్డేలు, 20 ఫస్ట్క్లాస్ మ్యాచులు ఆడిన అనుభవం ఉండాలని ప్రకటనలో పేర్కొంది.

అలాగే, ఆ ఆటగాడు ఐదేళ్ల క్రితమే రిటైర్ అయ్యి ఉండాలనే నిబంధన విధించింది. బీసీసీఐ చాలా సంవత్సరాలుగా వివిధ జోన్లకు సమ ప్రాధాన్యం కల్పించింది. ఇదిలా ఉండగా.. అగార్కర్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ వెస్టిండీస్తో జరిగే టీ20 సిరీస్కు భారత జట్టు ఎంపిక చేయనున్నది. సెలక్షన్ కమిటీ సమావేశం ఈ వారం చివరలో జరుగనున్నది. వెస్టిండీస్లో భారత్ రెండు టెస్టులు, మూడు వన్డేలు, ఐదు టీ20 మ్యాచ్లు ఆడనుంది.

# డైరెక్టర్ కమ్ హీరోగా ధనుష్..

## 50 షూటింగ్ అప్డేట్ లుక్ అదిరిందంతే

డి 50 వరుస సినిమాలతో ఫుల్ బిజీగా ఉన్నాడు కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ . ఈ స్టార్ హీరో ఇప్పటికే అరుణ్ మథేశ్వరన్ డైరెక్షన్లో కెప్టెన్ మిల్లర్ చేస్తున్నాడని తెలిసిందే. యాక్షన్ థ్రిల్లర్ జోనర్లో వస్తోన్న ఈ మూవీ చిత్రీకరణ దశలో ఉంది. ఇదిలా ఉంటే ఇప్పటివరకు హీరోగా, సింగర్గా అభిమానులను ఎంటర్టైన్ చేసిన ధనుష్ ఈ సారి తనలోని దర్శకుడిని కూడా పరిచయం చేసేందుకు రెడీ అయ్యాడు. స్వీయ దర్శకత్వంలో డీ50వ (డి 50) సినిమా చేస్తున్నట్టు గతంలోనే ప్రకటించగా.. తాజాగా ఈ మూవీ షూటింగ్ అప్డేట్ అందించాడు.

డి 50 షూటింగ్ షురూ అయింది. షూటింగ్ అప్డేట్ ఇస్తూ లాంఛ్ చేసిన లుక్లో ధనుష్ గుండుతో మెడలో రుద్రాక్షమాల వేసుకొని కనిపిస్తున్నాడు. ధనుష్ ఇందులో గ్యాంగ్స్టర్గా కనిపించబోతున్నట్టు ఇన్సైడ్ టాక్. ఈ చిత్రంలో టాలీవుడ్ యువ హీరో సందీప్ కిషన్ కీలక పాత్రలో నటిస్తున్నట్టు ఇప్పటికే ఓ వార్త నెట్టింట హల్‌చల్ చేస్తోంది. సందీప్ కిషన్ ఈ మూవీలో ధనుష్కు సోదరుడిగా కనిపించబోతున్నాడని టాక్ నడుస్తోండగా.. దీనిపై మేకర్స్ నుంచి క్లారిటీ రావాల్సి ఉంది. ఈ చిత్రంలో కాళిదాస్, దుషారా విజయన్ కీ రోల్స్ లో నటి స్తున్నారు. సన్ పిక్చర్స్ బ్యాన్ప భారీ బడ్జెట్తో తెరకెక్కిస్తున్నారు.ధనుష్ హిందీలో నటిస్తున్నాడు. దీంతోపాటు ఆనంద్ ఎల్ రాయ్ దర్శకత్వంలో మరో సినిమా కూడా చేయనున్నాడు. ఆనంద్ ఎల్ రాయ్, ధనుష్ కాంబోలో రాబోతున్న మూడో సినిమా ఇది.ఇదిలా ఉంటే కెప్టెన్ మిల్లర్లో కన్నడ స్టార్ హీరో శివరాజ్ కుమార్, కోలీవుడ్ భామ ప్రియాంక అరుళ్ మోహన్, సందీప్ కిషన్, నివేదితా సతీశ్, ఆర్‌ఆర్‌ఆర్ ఫేం ఎడ్వర్డ్ సొన్నెన్బ్లిక్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. జీవీ ప్రకాశ్ కుమార్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నాడు. తెలుగు, తమిళం, హిందీ భాషల్లో పాన్ ఇండియా కథాంశంతో తెరకెక్కుతున్న కెప్టెన్ మిల్లర్ ఈ ఏడాది చివరలో విడుదలవనున్నట్టు సమాచారం.




# సమంత ఏడాది బ్రేక్

పాన్ ఇండియా స్టార్ హీరోయిన్ సమంత రీసెంట్ గానే శాకుంతలం చిత్రంతో అయితే పలకరించగా ఈ చిత్రం భారీ ఫ్లాప్ అయ్యింది. మరి ఈ చిత్రం అనంతరం ఇప్పుడు సామ్ ఖుషి అలాగే ప్రైమ్ వీడియో సెన్సేషనల్ సిరీస్ సిటాడెల్ లతో అయితే ఇపుడు బిజీగా ఉంది. మరి తన ప్రొఫెషినల్ లైఫ్ లో బిజీగా ఉన్న సమంత లేటెస్ట్‌గా అయితే తన పర్సనల్ లైఫ్‌లో ఏడాది వరకు బ్రేక్ తీసుకోవాలని డిసైడ్ అయ్యిందట. అయితే సమంత ఇప్పుడు ఈ ఏడాది బ్రేక్‌ని ఖుషి, అలాగే సిటాడెల్ సిరీస్ కంప్లీట్ అయ్యాక తీసుకోనుండగా ఈ గ్యాప్ లో తన హెల్త్ పై కేర్ తీసుకోనుంది అని తెలుస్తుంది. సమంత గత కొన్నాళ్లుగా మాయో సైటిస్ అనే వ్యాధితో బాధపడు తున్న సంగతి తెలిసిందే. దానికి ఆమె చికిత్స కూడా తీసు కుంటుంది. అయితే ఈ ట్రీట్మెంట్ కోసమే ఇపుడు సమంత ఏడాది బ్రేక్ తీసుకోవాలని డిసైడ్ అయ్యిందట. ఆ ట్రీట్మెంట్ అయ్యాకే మిగతా ప్రాజెక్ట్‌లు ఓకే చేస్తుంది అని లేటెస్ట్ సమాచారం.



మనం సినిమా manamcinema

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No: 98/1, CIE Phase II, Gandhinagar, Quthabullapur Mandal, Medchal-Malkajgiri, Hyderabad-500 037.Telangana state and Published From H.No:6-3-864/4/B, SBN Arcade, 2nd Floor, Green lands, Opp: Green Park Hotel, Hyderabad - 500016 Telangana State, CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.